www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

శనివారం

# వెలుతురు

రంగారెడ్డి। 10, ఫిబ్రవరి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 262, పేజీలు: 12, వెల: రూ.5/-



తెలంగాణ ప్రభుత్వం

## శ్రీ సమ్మక్క - సారలమ్మ మహా జాతర- 2024





గౌ॥ శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు
ఉప ముఖ్యమంత్రివర్యులు



గౌ॥ శ్రీపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు
రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు



గౌ॥ శ్రీమతి కొండా సురేఖ గారు
అటవీ, పర్యావరణం మరియు ఎండోమెంట్ శాఖామాత్యులు



గౌ॥ శ్రీ ధనసరి సీతక్క గారు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖామాత్యులు



గౌ॥ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు





### జాతర కార్యక్రమాలు

తేదీ : 21-02-2024 (బుధవారం) సా . 4 గం .లకు .శ్రీ సారలమ్మ దేవత గద్దెకు వచ్చుట
తేదీ : 22-02-2024 (గురువారం) సా . 5 గం .లకు .శ్రీ సమ్మక్క దేవత గద్దెకు వచ్చుట
తేదీ : 23-02-2024 (శుక్రవారం) అమ్మవార్లకు మొక్కుల చెల్లింపులు
తేదీ : 24-02-2024 (శనివారం) శ్రీ సమ్మక్క, సారలమ్మ దేవతలు తిరిగి వన ప్రవేశం







- జాతరలో మెరుగైన సదుపాయాలకు రూ.105 కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు
- భక్తులకు త్రాగు నీరు, పారిశుధ్య సదుపాయాల కల్పన
- మెరుగైన రవాణాకు 6000కు పైగా ప్రత్యేక RTC బస్సులు

## గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

# వెలుతురు

రంగారెడ్డి। 10, ఫిబ్రవరి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 262, పేజీలు: 12, వెల: రూ.5/-

# భారతరత్నం మన పివి

- పివి,చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు భారతరత్న
- ఇప్పటికే కర్పూరీ ఠాకూర్, అద్వానీలకు ప్రకటన
- ఈ యేడాది ఏకంగా ఐదుగురికి భారతరత్న
- పివి దార్శనికతను కొనియాడిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9 (వెలుతురు): దేశాన్ని ఆర్థిక అస్థిరత నుంచి సుస్థిరతకు మళ్లించి..ప్రపంచం ముందు గర్వంగా తలెత్తుకుని నిలిచేలా చేసిన భారత మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించింది. మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు సైతం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇటీవలే.. ఎల్ కే అద్వాణీ, కర్పూరీ ఠాకూర్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రికార్డు స్థాయిలో ఈ ఏడాది మొత్తం ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించినట్టయ్యింది. సాధారణంగా ఏడాదికి 3 భారతరత్న అవార్డులు ఇస్తారు. కానీ ఈ ఏడాది ప్రభుత్వం ఐదుగురికి ప్రకటించడం విశేషం. ఈరంతా ఉద్దండులే కావడం విశేషం. చౌదరి చరణ్ సింగ్ జూలై 28, 1979 నుంచి జనవరి 14, 1980 మధ్యకాలంలో, పీవీ నరసింహారావు జూన్ 21, 1991 నుంచి మే 16, 1996 వరకు దేశ ప్రధానమంత్రులుగా సేవలు అందించారు. ఇక హరితవిప్లవ పితామహుడైన ఎంఎస్ స్వామినాథన్ దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'ఎక్స్ ( ట్విటర్)' వేదికగా వెల్లడించారు. దేశానికి వీరు అందించిన సేవలను కొనియాడారు. తాజా ప్రకటనతో ఈ ఏడాది మొత్తం ఐదుగురిని ఈ పురస్కారం వరించింది. అంతకుముందు భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వాణీ, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్‌కు 'భారతరత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు ఈ దేశానికి అందించిన సేవలు అపారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో ఆయన నాయకత్వం బలమైన పునాది వేసింది. పీవీ హయాంలో ప్రపంచ మార్కెట్‌ను భారత్ ఆకర్షించింది. ఆయన పాలనలో ఆర్థిక వృద్ధికి కొత్త శకం మొదలైంది. విదేశాంగ విధానం, విద్యారంగంలో ఆయన అందించిన సహకారం.. దేశాన్ని సాంస్కృతికంగా, మేధోపరంగా సుసంపన్నం చేసిందని ప్రధాని మోదీ కొనియాడారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్, శాస్త్రవేత్త స్వామినాథన్ కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. రాజకీయవేత్త అయిన నరసింహారావు వివిధ హోదాలలో విస్తృత సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంటు, అసెంబ్లీ సభ్యునిగా ఎన్నో ఏళ్లుగా ఆయన విశేష కృషి చేశారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో, దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేయడంలో దూరదృష్టి గల నాయకత్వం కీలక పాత్ర పోషించింది.

నరసింహారావు ప్రధానిగా పనిచేసిన కాలం ఆర్థికాభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. హరిత విప్లవ




భారతదేశ ఐదో ప్రధానిగా పనిచేసిన దివంగత చౌదరి చరణ్ సింగ్ రైతుల సంక్షేమం కోసం చేసిన అచంచలమైన అంకితభావానికి మరణానంతరం భారతరత్నతో సత్కరించుకున్నామన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత హోం మంత్రిగా పని చేసిన చరణ్ సింగ్ రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా చేసిన ప్రతిఘటన, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత దేశానికి స్ఫూర్తినిచ్చేవిగా నిలిచాయి. దేశానికి ఆయన చేసిన సాటిలేని సేవలను గౌరవించడం ప్రభుత్వానికి దక్కిన అదృష్టం అని ప్రధాని మోదీ కొనియాడారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్నతో సత్కరించడం ఆనందంగా ఉంది. ప్రముఖ పండితుడు, పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇస్తున్నట్లు ప్రకటించారు. దేశానికి చేసిన విశేష కృషికి గానూ భారతరత్న ఇవ్వడం సంతోషకరమైన విషయమని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సంక్షేమానికి వ్యవసాయం, రైతులు మూలస్తంభాలు. దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు వ్యవసాయంలో తీసుకువచ్చిన మార్పులు పెనుమార్పులు తీసుకువచ్చాయి. భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించే దిశగా చాలా ప్రయత్నాలు చేశారు. ఒక ఆవిష్కర్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించారు. ఆయన ముందుచూపు వ్యవసాయ రూపరేఖలు మార్చడమే కాకుండా ఆహార భద్రతకు హామీ ఇచ్చిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలకు గుర్తింపు

- పివికి భారతరత్న రావడం గర్వకారణం
- స్వాగతించిన సీఎం రేవంత్, డిప్యూటి భట్టి

హైదరాబాద్,ఫిబ్రవరి9 (వెలుతురు): తెలుగుజాతి కీర్తి ప్రతిష్ఠలను ఆకాశమంత ఎత్తున ఎగరేసిన మన తెలంగాణబిడ్డ, మాజీప్రధాని ఆర్థిక మేధావి, బహు భాషా కోవిదుదు పీవీ నర్సింహారావు కు భారతరత్న దక్కడం గర్వించదగిన విషయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



తెలంగాణ బిడ్డలుగా మనందరి గుండెల్లో ఆనందం ఉప్పొంగే క్షణమిది అని అన్నారు. పీవీతో పాటు మాజీ ప్రధాని చరణ్ సింగ్, ఎల్ కేఅద్వానీ, కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించడం సంతోషకరమన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు కేంద్రం భారతరత్న ప్రకటించడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పీవీకి భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలు తెచ్చి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని

మిగతా.. 3లో



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

- ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతూ.. మహిళల పట్ల అవమానం
- బిఆర్ఎస్ తీరుపై అసెంబ్లీలో మండిపడ్డ మంత్రులు
- బెంజ్ కార్లలో తిరుగుతూ.. ఆటోలో వచ్చి డ్రామాలు
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ తీరుపై పొన్నం, సీతక్కల ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి9, (వెలుతురు): బిఆర్ఎస్ నాయకులను అసెంబ్లీలో మంత్రులు ఏకి పారేశారు. ఆర్టీసీపై వారు చేసిన నిర్వాకాన్ని ఎండగట్టారు. తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర చర్చ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ ఇవ్వటం వల్ల..

మిగతా.. 3లో

## గ్రూప్-1 వయోపరిమితి 46

- రెండేళ్లు పెంచుతామన్న సీఎం రేవంత్' త్వరలోనే పరీక్ష నిర్వహిస్తాం
- బంధువులను పెట్టుకొని ఉద్యోగాలను అమ్ముకునేవాళ్లం కాదు
- కృష్ణా జలాలపై.. సంతకం పెట్టిందే కేసీఆర్
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ ఢిల్లీలో దీక్ష చేయాలి
- సాధించైనా రండి.. అమరులైనా కండి
- సాగర్‌పై ఏపీ ఖాకీల్ని అడ్డుకోలేని సన్నాసులు
- కొడుక్కి దక్కే పదవిలో నేనుండటం నచ్చట్లేదు
- విపక్షనేత కుర్చీ ఖాళీ ఉండటం దురదృష్టకరం
- 12న కృష్ణా జలాలపై చర్చ.. 13న మేడిగడ్డకు
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (వెలుతురు): గ్రూప్-1 అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి శుభవార్త



చెప్పారు. వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచుతామని ప్రకటించారు. కొన్ని నిబంధనల వల్ల టీఎసపీఎస్సీ ప్రక్షాళన ఆలస్యమైందని, త్వరలోనే పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. విపక్ష నేతలు రెండు లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారని, కానీ.. తాము జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నపత్రాలు విక్రయించేవాళ్లం కాదని, ప్రభుత్వ శాఖల్లో బంధువులను పెట్టుకొని ఉద్యోగాలు అమ్ముకునే వాళ్లం కాదని అన్నారు. త్వరలో పోలీసుశాఖలో 15 వేల ఉద్యోగాల నియామకాలు చేపడతామని, యూనివర్సిటీల్లో వీసీల ఖాళీలను భర్తీ

మిగతా.. 3లో

## ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు

- కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న కెసిఆర్
- కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం
- జగన్‌తో లాలూచీ రాజకీయాలు
- రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన
- మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు
- ప్రజాస్వామ్యంలో రాచరికానికి తావులేదు
- వాహనాల రిజిస్ట్రేషన్ పేరు టిజిగా మార్పు
- తెలంగాణ తల్లి విగ్రహంలోనూ మార్పులు
- గ్రూప్ పరీక్షలు నిర్వహించి తీరుతాం
- అసెంబ్లీ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి9 (వెలుతురు): కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న ఘనత కెసిఆర్ దని, ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం రాశారని, ఇప్పుడేమో డ్రామాలు ఆడుతున్నారని



సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జగన్‌తో లాలూచీ రాజకీయాలు నడిపింది వరని ప్రశ్నించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన చేసింది నిజం కాదా అని అన్నారు. మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు వారు కాదా అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షింగా కృష్ణా జలాపై చేసిన అన్యాయాలు మొదలు అందెశ్రీ, గూడ అంజయ్య, గద్దర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, అమర వీరులకు జరిగిన అవమానాలపై సిఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్‌ను ఏకి పారేశారు.

మిగతా.. 3లో



## పివికి భారతరత్న రావడంపై కటుంబ సభ్యుల ఆనందం

### ఆలస్యంగా అయినా గుర్తింపు దక్కిందన్న వాణీదేవి

హైదరాబాద్,ఫిబ్రవరి9,(వెలుతురు): మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన కుటుబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇది ప్రశంసనీయమని ఆయన కుమార్తె వాణీదేవి స్వాగతించారు. పీవీకి భారతరత్న ఆలస్యంగా ప్రకటించినా సంతోషంగా ఉందని అన్నారు.

పీవీకి భారతరత్న తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలతో పీవీ నరసింహారావు దేశాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు. గొప్ప వ్యక్తులకు

మిగతా.. 3లో

## మండలి సభ్యులకు అవమానం

- మండలిలో సిఎం వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నిరసన
- సభను పదినిముషాలు వాయిదా వేసిన మండలి ఛైర్మన్

హైదరాబాద్,ఫిబ్రవరి9 (వెలుతురు): శాసన మండలి సభ్యులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేస్తూ.. కౌన్సిల్ పోడియం దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలి సభ్యులను అవమాన

మిగతా.. 3లో



## శివబాలకృష్ణ అక్రమాల్లో సంచలన విషయాలు

- ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ హస్తం
- నార్సింగ్ భూమికి సంబంధించి రూ.10కోట్ల లంచం వసూలు

హైదరాబాద్,ఫిబ్రవరి 9 (వెలుతురు): అక్రమాస్తుల కేసులో అరెస్టయిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ కన్ఫెషన్ రిపోర్ట్‌లో సంచలన అంశాలు బయటపడ్డాయి. కన్ఫెషన్ రిపోర్ట్‌లో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ పేరును శివ బాలకృష్ణ ప్రస్తావించారు. కన్ఫెషన్ రిపోర్ట్‌లో బయటపడ్డ వివరాల ప్రకారం.. శివ బాలకృష్ణ ద్వారా తమకు కావాల్సిన బిల్డింగ్‌లకు అరవింద్ కుమార్ అనుమతులు జారీ చేయించు కున్నారు. నార్సింగిలోని ఒక కంపెనీకి చెందిన వివాదాస్పద భూమికి సంబంధించి శివ బాలకృష్ణ క్లియరెన్స్ ఇచ్చారు. అరవింద్ కుమార్ ఆదేశాలతోనే 12



ఎకరాల భూమికి ఆయన క్లియరెన్స్ ఇచ్చారు. నార్సింగ్‌లోని ఎస్ఎస్‌వీ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వడానికి ఐఏఎస్ అరవింద్ కుమార్ రూ.10 కోట్లు డిమాండ్ చేశారు. అరవింద్ కుమార్ డిమాండ్ చేసిన రూ.10 కోట్లలో షేక్ సైదా కోటి రూపాయలు చెల్లించారు.

మిగతా.. 3లో



## పివికి భారతరత్న తెలంగాణకు గర్వకారణం

- ప్రధాని మోడీకి కృతజ్ఞత తెలిపిన కెసిఆర్
- భారతరత్న రావడంతో ప్రముఖుల ప్రశంసలు

హైదరాబాద్,ఫిబ్రవరి9 (వెలుతురు): తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కింది. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించింది. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం

మిగతా.. 3లో



## ఆన్‌లైన్ ద్వారా మేడారం దేవతలకు బంగారం

### లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి9,(వెలుతురు): అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క-సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క, సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం తన మనవడు రియాన్ష్ నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. అలాగే తన మనవరాలి నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు. మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. మేడారానికి వెళ్లలేని భక్తులు సమ్మక్క సారక్కలకు బంగారంగా భావించే బెల్లం సమర్పించే అవకాశంతో పాటు ప్రసాదం తెప్పించుకునే సదుపాయాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించింది. మీసేవ, పోస్టాఫీసులతో పాటు 'టీ-యాప్ ఫోలియో' యాప్ ద్వారా సేవలు పొందేలా ఏర్పాటు చేశారు.

GeneralNEWS



## మండలి సభ్యులకు అవమానం

మొదటిపేజీ తరువాయి..

పరిచారని, వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలన్నారు. సభ గౌరవ మర్యాదలను కాపాడాల్సిన సీఎం ఇలాంటివి మాట్లాడకూడదన్నారు. సభ్యులు పోడియంను చుట్టిముట్టి అందోళన చేయడంతో మండలి ఛైర్మన్ సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు. సీఎంపై వచ్చిన ఫిర్యాదును అసెంబ్లీ సెక్రటరీకి పంపినట్లు కౌన్సిల్ ఛైర్మన్ చెప్పారు. కాగా శాసనసభ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుపై శాసనమండలిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాయిదా తీర్మానం ఇచ్చారు. విగ్రహం ఏర్పాటు ఆవశ్యకతపై సభలో చర్చించాలని ఆమె కోరారు.కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నల్ల కండువాలను వేసుకొని శాసన మండలికి వచ్చారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నల్ల కండువాలు వేసుకొని రావద్దని పోలీసులు సూచించారు. నిరసన తెలపడం తమ హక్కని, కావాలంటే సస్పెండ్ చేసుకోవాలంటూ ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, శోభన్ రెడ్డి, తాతా మధు, మహమూద్ అలీ తదితరులు సభలోకి వెళ్లిపోయారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

మొదటిపేజీ తరువాయి..

ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడు తున్నారంటూ ప్రస్తావించారు.. ఈ వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు తీవ్రంగా స్పందించారు. ఇంకా అధికారంలో ఉన్నామన్న భావనలో చేస్తున్న వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని.. తాము ఏం చెబితే అది వినాలనే భ్రమలో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగంపై దన్యవాద తీర్మానంలో భాగంగా బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత ఇప్పటి వరకు 15 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. 535 కోట్ల విలువ గల బస్ ఫెయిర్స్‌ని ప్రభుత్వం చెల్లించింద న్నారు. ఆటో డ్రైవర్లకు నెలకి 15000 ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారని.. మరి మీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని పొన్నం ప్రశ్నించారు. సభని తప్పుదోవ పట్టించే విధంగా 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారని.. అసలు ఆటో డ్రైవర్లను ఆత్మహత్య చేసుకునేలా మీరే ప్రేరేపిస్తున్నారని పొన్నం దుయ్యబట్టారు. బస్సులు ప్రయాణికుల దగ్గరకు వెళ్లడం లేదని.. ప్రయాణికులే బస్సుల దగ్గరకు ఆటోల ద్వారా వస్తున్నారన్నారు. అక్క చెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే మీకు ఎందుకు ఈర్ష్య అని ప్రశ్నించారు. 'వాళ్ళకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించవద్దా? మీరు వ్యతిరేకిస్తున్నారా? గతంలో మీరు ఎపుడైనా ఆటోల్లో ప్రయాణం చేశారా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఆటో డ్రైవర్లను పట్టించు కోవడం లేదన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లలో ఆర్టీసీ కార్మికులను, సిబ్బందిని ఆగం చేశారని ధ్వజమెత్తారు.. ఆటో డ్రైవర్లను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఆటో కార్మికులు తెలంగాణ బిడ్డలని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ అన్యాయం చేయదన్నారు. ధైర్యం ఉంటే మహిళలకు ఫ్రీ జర్నీ వద్దా..లేదా అన్నది బీఆర్ఎస్ నేతలు చెప్పాలని మంత్రి పొన్నం సవాల్ విసిరారు. 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని.. బీఆర్ఎస్ నేతలు సభను తప్పుదోవపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బెంజ్ కార్ల తిరిగినోళ్లు..ఇవాళ ఆటోలో వస్తూ అవమానిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎప్పుడైనా ఆటోడ్రైవర్లను ఆదుకుందా అని ప్రశ్నించారు. పేద మహిళలు ప్రయాణించేది ఆర్టీసీ బస్సుల్లోనే అని.. అలాంటి పేద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం ప్రయాణం కల్పిస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకు ఏడుస్తున్నారని ప్రశ్నించారామె. మహిళలకు ఫ్రీ బస్సు ఉండాలా.. వద్దా అనే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు క్లారిటీ ఇవ్వాలని.. పేద మహిళలకు ఎందుకు ఫ్రీ బస్సు జర్నీ వద్దని ఎందుకు అంటున్నారో చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచి.. ప్రయాణికులపై భారం వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రైతు బంధు పేరుతో ధనవంతులకు డబ్బులు వేసిన చరిత్ర మీదని.. పేద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు. పేదలకు ఉచిత ప్రయాణం వద్దని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో డిమాండ్ చేయటం ఏంటని మంత్రి సీతక్క నిలదీశారు. ఇకపోతే ఎమ్మెల్సీ కవిత,మాజీ మంత్రి జగదీష్ రెడ్డి యాదాద్రిని అడ్డాగా మార్చుకుని..దోచుకున్నారని ధ్వజమెత్తారు ప్రభుత్వ విప్ బీర్ల ఐర్లయ్య. అభివృద్ధి పేరుతో 50 శాతం నిధులు మళ్లించుకున్నారని ఆరోపించారు. యాదాద్రి అభివృద్ధి పేరుతో 500 మందిని రోడ్డున పడేశారు.. అందులో 15 కుటుంబాలు చనిపోయాయని చెప్పారు. వేల కోట్లతో యాదాద్రిని నిర్మించి.. కనీస సౌలతులు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్ల గురించి బీఆర్ఎస్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలంటున్న బీఆర్ఎస్ నేతలు వాళ్ల హయాంలో యాదాద్రిపైకి ఆటోలను అనుమతివ్వ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతిచ్చామని చెప్పారు. కనీస వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.

## తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలకు గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

కొనియాడారు. పీవీ నరసింహారావు కుటుంబానికి తెలంగాణ ప్రజల తరపున రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పీవీకి భారత రత్న దక్కడం పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కుప్పకూలబోతున్న భారత్ ఆర్థిక వ్యవస్థను తన ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ ద్వారా ప్రపంచంలోనే ఆర్థికంగా బలమైన దేశంగా భారత్ ను రూపొందించడంలో స్వర్గీయ పీవీ నరసింహారావు తన చివరి శ్వాస వరకు శ్రమించారని కొనియాడారు. ఆయన చేసిన ఆర్థిక సంస్కరల పునాదుల ఫలితంగానే ఇవాళ భారత్ దేశం ప్రపంచంలోనే ఆర్థికంగా నాలుగవ బలమైన దేశంగా రూపుదిద్దుకుందన్నారు.గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు తెలంగాణ రాష్టానికి చెందిన పీవీకి భారత రత్న దక్కడం .. కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. మా పోరాటాన్ని సుదీర్ఘక కాలం తర్వాత గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు అని భట్టి అన్నారు.

## పివికి భారతరత్న రావడంపై కటుంబ సభ్యుల ఆనందం

మొదటిపేజీ తరువాయి..

సన్మానం మన సంస్కారమని అన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించినందుకు ఆమె కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన కుమారుడు పీవీ ప్రభాకరరావు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా ఈ సమయం కోసం వేచిచూశామని అన్నారు. సంస్కరణలతో పీవీ దేశాన్ని వృద్ధి పథంలో నిలిపారని అన్నారు.

## శివబాలకృష్ణ అక్రమాల్లో సంచలన విషయాలు

మొదటిపేజీ తరువాయి..

గత డిసెంబర్‌లో బాలకృష్ణ ద్వారా అరవింద్ కుమార్‌కు ఆ కోటి రూపాయలు చేరాయి. జూబ్లీహిల్స్‌లోని అరవింద్ కుమార్ నివాసానికి వెళ్లి మరి బాలకృష్ణ కోటి రూపాయలు ఇచ్చారు. అలాగే మహేశ్వరంలోని మరో బిల్డింగ్ అనుమతి కోసం కూడా అరవింద్ కుమార్ కోటి రూపాయలు డిమాండ్ చేశారు. మహేశ్వరం మండలంలోని మంకల్ వద్ద వర్టేక్స్ భూములకు సంబంధించిన వ్యవహారంలో యజమానులకు అరవింద్ కుమార్, బాలకృష్ణ ఫేవర్ చేశారు. ఫలితంగా వర్టేక్స్ హోమ్స్‌లో బహుమానంగా అరవింద్ కుమార్ పేరిట ఒక ఎలాట్‌ను రిజిస్ట్రర్ చేశారు. కాగా అక్రమాస్తుల కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. శివబాలకృష్ణ అక్రమార్జనతో ఇరు రాష్ట్రాల్లో 214 ఎకరాల వ్యవసాయ భూములు, 29 ఓపెన్ ప్లాట్లు, ఏడు ఎలాట్లు, ఓ ఖరీదైన విల్లాను సంపాదించినట్లు తెలిపాయి. వీటి విలువ రూ.500 కోట్లుగా ఉంటుందని నిగ్గుతేల్చాయి. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ.వెయ్యి కోట్లకు పైనే ఉంటుందని అంచనా. శివబాలకృష్ణ ఈ ఆస్తులను తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల పేరిట కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబి అధికారులు అరెస్ట్ చేయగా....కళ్లు చెదిరే రీతిలో ఆస్తులు భయపడ్డాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆయన ఆస్తుల విలువ రూ.13 కోట్లు కాగా...బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ సుమారు రూ.250 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. అతనిపై నమోదైన ఎఫ్ఐఆర్‌తో పాటు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాలు ఇవ్వాలని ఏసీబీని కోరారు. ఏసీబీ 8 రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించగా.. అతడి దందాలు మరిన్ని బహిర్గతమయ్యాయి. ఈ క్రమంలోనే ఈడీ రంగంలోకి దిగింది. ఈడీతోపాటు ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నారు. పెద్దమొత్తంలో నగదు చేతులుమారడంతో మనీలాండరింగ్ కోణంలో శివబాలకృష్ణను విచారించే అవకాశం ఉంది. అటు బినామీ ఆస్తులపై ఐటీ అధికారులు విచారణ చేపట్టారు. శివబాలకృష్ణ బంధువుల పేరిట 214 ఎకరరాల వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు. జనగామ జిల్లాలో 102, యాదాద్రి భువనగిరి జిల్లాలో 66, నాగర్‌కర్నూల్ జిల్లాలో 38, సిద్దిపేటలో 7 ఎకరాలు అధికారులు గుర్తించారు. శివబాలకృష్ణ తెలంగాణ తోపాటు ఏపీలోనూ ఆస్తులు కొనుగోలు చేశారు. తెలంగాణలో 29, విశాఖ, విజయనగరంలో ఓపెన్ ఎలాట్లతో పాటు కోట్ల విలువైన విల్లాలు శివబాలకృష్ణ కొన్నారు. శివబాలకృష్ణతోపాటు ఆయనకు సహకరించిన ఇతర శాఖల్లోని అధికారుల పాత్రపైనా సమగ్ర దర్యాప్తు చేయనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ చంచల్‌గూడ జైలులోఉన్న శివబాలకృష్ణను మరింత లోతుగా విచారించేందుకు ఏసీబీ అధికారులు మరోసారి కస్టడీకి కోరే అవకాశం ఉంది. ఇంతలోనే ఈడీ రంగంలోకి దిగడంతో....శివబాలకృష్ణ చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకుంటున్నట్లు ఉంది.

# గ్రూప్-1 వయోపరిమితి 46

మొదటిపేజీ తరువాయి..

చేస్తామని చెప్పారు. శుక్రవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్‌పై గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కృష్ణా జలాలను ఏపీకి రాసిస్తూ సంతకం పెట్టిందే గత కేసీఆర్ అని రేవంత్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి దక్కకుండా చేసి.. రైతుల పాలిట మరణశాసనం రాశారన్నారు. "కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పామంటున్నారు. కాంగ్రెసోళ్లు వస్తే కాకి ఎత్తుకుపోయిందని, కేంద్రానికి రాసిచ్చేశామని మమ్మల్ని బద్నాం చేస్తున్నారు. అసలు కృష్ణా జలాలు తెలంగాణ రైతులకు పొక్కబెట్టి ఏపీకి రాసిచ్చిందే కేసీఆర్. దీనికి సంబంధించి 2015లోనే ఇరు రాష్ట్రాలు అంగీకారం తెలుపాయని కేంద్రమే పేర్కొంది. అంతేకాదు.. నిన్న పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి మంత్రి సమాధానం ఇచ్చారు. 2015-16లో రెండు రాష్ట్రాల అంగీకారంతోనే కృష్ణా జలాల వాటా తేల్చామని స్పష్టం చేశారు. ఆ తర్వాత 2016, 2017లోనూ సంతకాలు పెట్టారు. హరీశ్‌రావును అడుగుతున్నా. దీనికి ఏం సమాధానం చెప్తవు?" అని రేవంత్‌రెడ్డి నిలదీశారు. కనీసం ప్రతిపక్షంలోనూ బాధ్యతగా లేకపోతే, నిజాలు చెప్పకుంటే.. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీలోనూ ఉండరని, నాంపల్లి దర్గా వద్దకో, బిర్లా మందిర్ వద్దకో వెళ్లాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కృష్ణా జలాలపై, రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లి జంతర్ మంతర్ వద్ద మోదీకి వ్యతిరేకంగా ఆమరణ దీక్ష చేపట్టాలన్నారు. అక్కడ పోలీసులు వారిని అరెస్టు చేయకుండా తమ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని చెప్పారు. "దీక్ష చేస్తూ అమరులైనా కండి.. లేదా సాధించైనా రండి" అని అన్నారు.

### పునర్విభజన చట్టాన్ని తానే రాశానన్నారు..!

కృష్ణా ప్రాజెక్టుల నీటి వాటాలపై కేసీఆర్ ప్రభుత్వం సంతకాలు పెట్టడమే కాకుండా.. ఇంకో అడుగు ముందుకు కూడా వేసిందని సీఎం రేవంత్ తెలిపారు. కేంద్రానికి కృష్ణా ప్రాజెక్టులు, గోదావరి ప్రాజెక్టుల్ని అప్పగించాక వాటి నిర్వహణ డబ్బులను కూడా కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వడానికి ఒప్పుకొందన్నారు. ఒక్కో దానికి రూ.200 కోట్ల చొప్పున నిధులను కూడా కేటాయిందని తెలిపారు. ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖల్లో జరిగిన పాపాలన్నింటికీ ఆ పాపాల భైరవుడే కారణమని హరీశ్‌రావునుద్దేశించి వ్యాఖ్యానించారు. "పునర్విభజన చట్టంలో ప్రతీ పదాన్ని తానే రాశానని గొప్పగా చెప్పుకొనే కేసీఆర్.. కృష్ణా జలాల విషయంలో ఎందుకు మౌనం వహించారు. పునర్విభజన చట్టంలో కృష్ణా జలాలపై సభలో బిల్లు ప్రవేశపెట్టే సమయంలో లోక్‌సభలో కేసీఆర్, రాజ్యసభలో కేశవరావు పల్లెత్తు మాట అనలేదు. 2015లో కృష్ణా జలాలకు సంబంధించి 811 టీఎంసీల్లో 512 టీఎంసీలు ఏపీకి కేటాయించిందే కేసీఆర్ ప్రభుత్వం. రాష్ట్రానికి కేవలం 299 టీఎంసీలకు ఒప్పుకొని సంతకాలు పెట్టారు.మోదీపై కొట్లాడుతున్న మా కాళ్లలో కట్టెలు పెట్టి బోర్ల పడేసే ప్రయత్నం చేస్తున్నారు.

### 80వేల పుస్తకాలు చదివిన మేధావి ఎక్కడ.?

నల్లగొండలో ఫ్లోరైడ్ బాధితులను ఆదుకునేందుకు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోరాడి సాధించారు. అటవీ అనుమతులు రాకుంటే 42 కి.మి. సొరంగమార్గం ద్వారా ప్రాజెక్టు ప్రారంభించాం. 2014 నాటికి 32 కి.మీ. టన్నెల్‌ను పూర్తిచేసి కేసీఆర్ ప్రభుత్వానికి అప్పజెప్తే.. మిగిలిన 10 కి.మీ.ను ఏడాదిలోపు పూర్తిచేయాల్సి ఉండగా.. గత పదేళ్లలో 1.5 కి.మీ. మాత్రమే పూర్తి చేశారు. ఇంతకంటే చేతగానితనం, ఉంటుందా.? కల్వకుర్తి ఎత్తిపోతల నేటికీ పూర్తిచేయలేదు. పాలమూరు-రంగారెడ్డికి రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తే గుంట భూమికి కూడా నీరు ఇవ్వలేదు. ఏపీలో రోజుకు 12.5 టీఎంసీలు కృష్ణా జలాలు తరలించుకుపోయే సామర్థ్యంతో ప్రాజెక్టులు కట్టగా.. ఇక్కడ కృష్ణానదిపై కట్టిన ప్రాజెక్టుల సామర్థ్యం 2 టీఎంసీలు కూడా లేదు. పదేళ్లు అవకాశమిచ్చినా పాలమూరు-రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం వెనుక కారణం ఎవరు.? సొంత రాష్ట్రంలో పదేళ్లలో జరిగినంత అన్యాయం ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రజలకు జరగలేదు. సెంటిమెంటును రెచ్చగొట్టి దానికి ఆయింట్‌మెంట్ పూసి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసుకోవడం తప్ప.. ప్రాజెక్టుల పూర్తిపై ఆలోచనే లేకుండా పోయింది. ఇంత కీలకమైన అంశం నేడు సభలో చర్చ జరుగుతుంటే 80వేల పుస్తకాలు చదివిన (కేసీఆర్) ఆయన రారు. ఇక్కడున్నవారు నిజాలు మాట్లాడరు.

### 12న మేడిగడ్డకు..

12వ తేదీన కృష్ణా నది జలాల మీద పూర్తిస్థాయి చర్చకు రావాలి. కాళేశ్వరం అవినీతికి సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు 13వ తేదీన వెళ్తాం. అక్కడ ఆ మేడిగడ్డ అందం.. చందం.. మేడిపండు.. లోపల ఎన్ని పురుగులు ఉన్నాయో మొత్తం చూపిస్తాం. రాష్ట్ర సాధన కోసం చావునోట్లో తలపెట్టిన కేసీఆర్ కూడా 12న చర్చకు, 13న కాళేశ్వరం పర్యటనకు రావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలు రూ.1.47 లక్షల కోట్లకు పెంచారు. రూ.97,500 కోట్లు చెల్లింపులు కూడా జరిగాయి. ఇంకో రూ.10 వేల కోట్ల బిల్లులు పెండింగులో ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణ పోరాటయోధులను, త్యాగాలు చేసినవారిని గుర్తించిందే మా ప్రభుత్వం.

### అసలు త్యాగం కోమటిరెడ్డిది

తెలంగాణ ఉద్యమంలో ఖర్చులకు ఏమైనా డబ్బులు కావాలంటే రాజీనామా చేసి వసూళ్లు చేసుకునేవారు. మళ్లీ మూడు నెలలకు వచ్చి కుర్చీలో కూర్చునేవారు. అసలైన త్యాగం చేసింది కోమటిరెడ్డి వెంకటరెడ్డి. తెలంగాణ వచ్చేవరకు మంత్రిపదవి తీసుకోనన్నారు. వచ్చాకనే మంత్రి అయ్యారు. దొర ఏందిరో.. దొర పీకుడేందురో అని ప్రజల్లో చైతన్యం తెచ్చిన కవి గూడ అంజన్న క్యాన్సర్‌తో ఆస్పత్రిలో చివరిసారి కేసీఆర్‌ను చూడాలని కోరితే.. రాజసౌధం వదిలి కనీసం ఆస్పత్రికి వెళ్లే తీరికి ఆయనకు లేకుండా పోయింది. గద్దర్ వినతిపత్రం ఇద్దామని ప్రగతిభవన్‌కు వెళ్తే 3 గంటలు ఎండలో నిరీక్షింపజేశారు. ఆయన చనిపోతే కనీసం పరామర్శించేందుకు నాటి సీఎం కేసీఆర్‌కు పది నిమిషాలు సమయం లేకుండె. గద్దర్‌ను చరిత్రలో ఉండకూడదని భావిస్తే.. మేము ఏకంగా నంది పురస్కారాలు ఆయన పేరుతో ప్రకటించాం. వీళ్లు వద్దనుకున్న అందెశ్రీ గీతం జయజయహే తెలంగాణ వాళ్ల చెవుల్లో మోగాలనే రాష్ట్రగీతంగా ప్రకటించాం.

### ఒకటో తేదీన జీతాలిచ్చాం..

ప్రజాస్వామ్యంలో రాచరిక పోకడలకు అవకాశం ఉండవద్దనే రాష్ట్ర చిహ్నంలో చార్మినార్, కాకతీయ తోరణాన్ని తొలగించాం. రాజకీయ పార్టీకి నకలుగా పార్టీ పేరు కలిసి వస్తుందని టీజీ స్థానంలో టీఎస్ అని పెట్టుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు 25వ తేదీ వరకు ఇచ్చే దుస్థితి బీఆర్ఎస్ హయాంలో ఉండేది. మొదటినెల 4న, రెండోనెల 1న జీతాలు ఇచ్చాం. 80శాతం పెన్షనర్లకు ఇచ్చాం. మరో 20శాతం త్వరలో ఇస్తాం.ఉచిత బస్సు ప్రయాణంతో ఇప్పటివరకు 15.21 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందారు. వీరిపై ప్రభుత్వం రూ.535 కోట్లు ఖర్చు చేసింది. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు కుటుంబసభ్యులతో కలిసి దేవాలయాలకు వెళ్తుండటంతో దేవాదాయ శాఖకు ఆదాయం పెరుగుతోంది. నవంబరులో రూ.49.28 కోట్లుగా ఉన్న ఆదాయం డిసెంబరులో 93.24 కోట్లకు, జనవరిలో రూ. 68.69 కోట్లకు పెరిగింది. మరోవైపు ఆటో కార్మికుల సమస్యలపై ఆటోను తగలబెట్టడం.. సినిమాలో జూనియర్ ఆర్టిస్టు నటనలా అనిపిస్తోంది. ఒకే ఇంట్లో నలుగురికి ఉద్యోగాలు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ.. సింగరేణిలో కారుణ్య నియామకాలు మరిచింది. మైనార్టీలకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తున్నాం. సలహాదారుగా షబ్బీర్ అలీని నియమించాం. తొలిసారి అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా మైనారిటీని నియమించాం. సీఎంవోలో, టీఎస్‌పీఎస్సీలోనూ మైనారిటీలను నియమించాం. వర్సిటీల్లో వీసీల పదవులకూ వారి పేర్లను పరిశీలిస్తాం. ప్రజావాణి దరఖాస్తులను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు స్వీకరిస్తున్నారని బద్నాం చేస్తున్నారు. వీటిని మంత్రులు స్వీకరిస్తున్నారు. ఐఏఎస్ అధికారి దివ్యను పూర్తిస్థాయి ఇన్‌చార్జిగా నియమించాం. 12 శాఖలకు చెందిన 21 మంది అధికారులకు బాధ్యతలు అప్పగించాం. గత ప్రభుత్వ తప్పిదాలతోనే ధరణి, గృహ నిర్మాణంపైనే ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయి. గత ప్రభుత్వం ఆనవాళ్లు ఒక్కటీ మా హయాంలో కనిపించవు. ఆ జిమ్మేదారి నాది. 9నెలల్లో ప్రగతిభవన్ కడతారు. వాస్తు బాగాలేదని సచివాలయం కడతారు. కానీ, వరంగల్‌లో కాళోజీ పేరుతో కళాక్షేత్రం తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారు.

### ఉర్దూలో రేవంత్ ప్రసంగం.. పాతబస్తీ అభివృద్ధికి 100కోట్లు

పాతబస్తీలో కూలిపోయే దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన బడ్జెట్ జీహెచ్ఎంసీ వద్ద లేకపోవడంతో హెచ్ఎండీఏ నుంచి రూ.100 కోట్లను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అడిగిన పలు ప్రశ్నలకు సీఎం ఉర్దూలో సమాధానమిచ్చారు. పనులను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. పాతబస్తీలో కృష్ణా నదీ జలాలను ఇచ్చేందుకు కూడా పనులు మొదలయ్యాయని, చాంద్రాయణ గుట్ట ప్రాంతంలోని సివరేజీ పనుల కోసం రూ.301 కోట్లను కేటాయించామని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి విషయంలోనూ తమ ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. రంజాన్ వేడుకల కోసం రూ.500 కోట్లను కేటాయించినట్టు పేర్కొన్నారు. పాతబస్తీని అభివృద్ధి చేస్తామని, మెట్రో విస్తరణ కూడా చేపట్టామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదున్నర కిలోమీటర్లను కూడా పూర్తిచేస్తామన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని 'షాన్‌దార్'గా నిర్మిస్తామని చెప్పారు. 2050 మాస్టర్ ప్లాన్ దిశగా తమ ప్రభుత్వం ముందుకువెళుతోందని, దేశంలోనే హైదరాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

# పివికి భారతరత్న తెలంగాణకు గర్వకారణం

మొదటిపేజీ తరువాయి..

భారతరత్న పురస్కారాన్ని శుక్రవారం ప్రకటించింది. దీంతో పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పీవీకి భారత రత్న ప్రకటించడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ చేసిన డిమాండ్‌ను గౌరవించి పురస్కారం ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు.భారత మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహ రావుకు భారతరత్న ప్రకటించడం పట్ల కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి కేసీఆర్ ట్వీట్ చేశారు. మాజీ ప్రధాని పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఎక్స్ వేదికగా కేసీఆర్ మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పీవీ నరసింహ రావుకు భారతరత్న ఇవ్వాలనే ప్రధాని మోదీ నిర్ణయం తెలంగాణ ప్రజలకు ఎంతో షంతోషాన్ని కలిగించిందని కేసీఆర్ పేర్కొన్నారు. యావత్ తెలంగాణ గర్వించదగ్గ విషయమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన (ఎక్స్) ఖాతాలో పేర్కొన్నారు. పీవీ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, బహుభాషా కోవిదుడని, తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి అని ఆయన కొనియాడారు. స్వరాష్ట్రంలో పీవీకి బీఆర్ఎస్ ప్రభుత్వం సముచిత గౌరవాన్నిచ్చిందని, ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించిందని, ఏడాదిపాటు పీవీ శత జయంతి ఉత్సవాలను నిర్వహించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని మొదటిసారి డిమాండ్ చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా పీవీని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు 'తెలంగాణ ముద్దు బిడ్డ' అని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బీఆర్ఎస్ డిమాండ్‌ను గౌరవించి పీవీకి భారతరత్న ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు 'భారతరత్న' పురస్కారం ప్రకటిండం సంతోకరమైన విషయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు తన అధికారిక (ఎక్స్) ఖాతాలో ఆయన పోస్టు పెట్టారు. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో గతంలో పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలు నిర్వహించామని, అప్పటి నుంచే తాము పీవీకి భారతరత్న పురస్కారం ప్రటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ గుర్తుచేశారు. అదేవిధంగా.. పీవీకి భారతరత్న ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ గత ఏడాది జూన్‌లో పెట్టిన ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు. మాజీ ప్రధాని తెలంగాణ బిడ్డ పీవీ నరసింహ రావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను ప్రకటించడంపై బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు హర్షం వ్యక్తం చేశారు. పీవీకి భారతరత్న ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పీవీకి భారతరత్న ఇవ్వండపట్ల దేశమంతా హర్షిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహ రావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను ప్రకటించడాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్వాగతించారు. ఇది తెలంగాణా ప్రజలకు దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కిందని మాజీ ఐఎఎస్ కెవి రమణాచారి హర్షం వ్యక్తం చేశారు. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఆలస్యంగా అయినా ఆయన సేవలను కేంద్రం గుర్తించిందని, అందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడం గర్వంగా ఉందిన కేంద్రమాజీ మంత్రి ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. పివిని భారతరత్న వరించడం తెలంగాణకు ముఖ్యంగా తెలుగు ప్రజలకు గర్వకారణమని అన్నారు.

# ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రజాస్వామ్యంలో రాచరికం ఉండకూడదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు. కృష్ణా నదీ జలాలు, ఆ నదిపై ఉన్న ప్రాజెక్టులు క్రిష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందన్న వాదనను రేవంత్ రెడ్డి ఖండించారు. 2014 నుంచి 23 వరకూ కేఆర్ఎంబీ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ వెళ్లారని.. తాము ఇంత వరకూ ఏ సమావేశాలకు వెళ్లలేదని అన్నారు. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి తీసుకుంటున్న మోదీకి వ్యతిరేకంగా ఢిల్లీకి వెళ్లి ఆమరణ నిరాహార దీక్ష చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. అలా కాకుండా నల్లగొండలో ధర్నా చేస్తామనడం దారుణమని అన్నారు. అలాగే తాము చేస్తున్న పోరాటాలకు కలసి రావాలన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో చేసిందంతా చేసి ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు దావత్ ఇచ్చి డైనింగ్ టేబుల్ మీద పునాదిరాయి వేశారని అన్నారు. రోజా ఇంట్లో విందు చేసి రాయలసీమ అభివృద్ధికి పాటుపడతానని సిఎం కెసిఆర్ అనలేదా అని అన్నారు. ఈ హామీతోనే ఎపి సిఎం జగన్ కృష్ణా ప్రాజెక్టుకు పొక్క పెట్టారని అన్నారు. దీంతో ఇప్పుడు తెలంగాణ ప్రయోజనాలను కెసిఆర్ పూర్తిగా పణంగా పెట్టారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమ సమయంలో వాహనాలు, బోర్డులపై అందరూ టీజీ అని రాసుకున్నారు. కొందరు యువకులు తమ గుండెలపై టీజీ అని పచ్చబొట్టు వేయించు కున్నారు. కేంద్రం తమ నోటిఫికేషన్‌లో టీజీ అని పేర్కొంది. అందరి ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం తమ పార్టీ పేరు గుర్తొచ్చేలా టీఎస్ అని పెట్టింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మేం రాష్ట్ర అక్షరాలను టీజీగా మార్చాలని నిర్ణయించామని అన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరిక ఆనవాళ్లు ఉన్నాయి. తెలంగాణ తల్లి అంటే.. మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. మన ఆడ బిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి అంటే గడీలో ఉండే మహిళ కాదు.. శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి. అందెశ్రీ అనే కవి తెలంగాణకు గొప్ప గీతాన్ని అందించారు. జయజయహే గీతం తెలంగాణ ఉద్యమంలో అందరికీ స్ఫూర్తినిచ్చింది. రాష్ట్రం వచ్చాక జయజయహే రాష్ట్ర గీతం అవుతుందని అందరూ ఆశించారు. కానీ, ఆ పాటను నిషేధించి నంత పని చేశారు. అందుకే అందెశ్రీ గీతాన్ని రాష్ట్రగీతంగా చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాగుండని విపక్షం కోరుకుంటోంది. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదు. ప్రధాన విపక్షనేత సీటు ఖాళీగా ఉండటం సభకు శోభనీయం కాదు. ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. పరిస్థితిని చక్కదిద్దుతూ ఈ ప్రభుత్వం ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చింది. మంచి పనులను అభినందించే సద్బుద్ధి విపక్ష నేతలకు లేదని సీఎం విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు సూచనలు ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం అన్నారు. సభకు రాకపోవడం అసెంబ్లీ మర్యాదను అవమానించినట్లే అన్నారు. ప్రతి పక్ష నేతలు ఇప్పటికైనా సరైన పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రాచరిక పోకడలు పోవాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే రాష్ట్ర అధికారిక చిహ్నం మారుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని తీసుకొచ్చింది. మా సర్కార్ సంక్షేమ పథకాలు అమలు చేసి సరిగ్గా రెండు నెలలు.. ప్రతిపక్ష నేతలు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అంటే కేవలం భౌగోళిక ప్రాంతమే కాదు.. ఒక ఎమోషన్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఎంతో అమరుల త్యాగాలతో తెలంగాణ వచ్చిందన్నారు. అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు సొంత రాష్ట్రం తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 60 యేళ్ల సుదీర్ఘ పోరాటంలో కన్న కలలు నిజం చేసుకోవాలన్న ఆశతో తమ జీవితంలో వెలుగు వస్తుంది ప్రజలు ఆకాంక్షించారన్నారు. అయితే తొమ్మిదిన్నరేళ్లలో అవి నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో జూనియర్ ఆర్టిస్ట్ ఉన్నారని, ఈ మధ్య ఆయన ఆటోలు ఎక్కడి డ్రామాలు మొదలుపెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పరోక్షంగా మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు పథకం ఉండగా.. ఆటో వారిని బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫ్రీ బస్సు పథకం వల్ల నష్టపోతున్నా మని ఎవరైనా ఆటోను తగలబెట్టుకుంటారా అని రేవంత్ రెడ్డి నిలదీశారు. రైతులకు రైతు బంధు పడలేదంటూ ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2018-19 యాసంగి రైతుబంధు వేయడానికి 5 నెలల సమయం తీసుకున్నారని గుర్తుచేశారు. 2019-20లో రైతు బంధు వేయడానికి 9 నెలలు పట్టిందని పేర్కొన్నారు. 2020-21లో రైతు బంధు వేయడానికి 4 నెలలు పట్టిందని, 2021-22లో 4 నెలలు తీసుకున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చి 2 నెలలు కాకుండానే రైతుబంధు ఇవ్వలేదని రెచ్చగొడుతున్నారు సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 రోజుల్లో రైతు బంధు వేస్తామని చెప్పినం.. అయినాసరే రైతుబంధు వేయలేదని రైతులను రెచ్చగొడుతున్నారు సీఎం తెలిపారు.జయజయహే గీతం తెలంగాణ ఉద్యమ సమయంలో అందరికీ స్ఫూర్తి ఇచ్చింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక ఆ పాట రాష్ట్ర గీతం అవుతుందని అంతా భావించినా.. ఆ పాటను నిషేధించినంత పని చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించాం. తెలంగాణ తల్లి అంటే మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. తెలంగాణ ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి.' అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో గ్రూప్ 1 అభ్యర్థులకు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ గుడ్ న్యూస్ చెప్పారు. వయో పరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. కొన్ని నిబంధనల వల్ల ప్రక్షాళన ఆలస్యమైందని.. నలుగురి ఉద్యోగాలు పోయిన దుఃఖంలో విపక్ష నేతలు 2 లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నపత్రాలు విక్రయించి ఉద్యోగాలు భర్తీ చేసే వాళ్లం కాదని, ప్రభుత్వ శాఖల్లో బంధువులను పెట్టుకుని ఉద్యోగాలు అమ్ముకునే వాళ్లం కాదని అన్నారు.

# సంపాదకీయం..

## పోటాపోటీ పత్రాలతో ఎన్నికల వేడి!

ఎన్నికల ముందు ఎవరికి వారు తమ గళాన్ని వినిపిస్తున్నారు. అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ బ్లాక్ పేపర్ విడుదల చేయగా, కేంద్రం ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేసింది. ఇలా పరస్పర విమర్శలకు పెద్దపీట వేవారు. ఎన్నికల వేళ తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. అయితే ప్రజలు ఎవరేంటన్నది గుర్తిస్తారు.రాష్ట్రపతి ప్రసంగాని కి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. నెహ్రూ మొదలు రాహుల్ వరకు విమర్శలు గుప్పించారు. అలాగే కాంగ్రెస్ పాలనాతీరును ఎండగట్టారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రతిపక్షాన్ని దెబ్బతీయాలన్న తలంపుతో బిజెపి, గత పదేళ్ల బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్న సంకల్పంతో ప్రతిపక్షం గురువారం పార్లమెంటు వేదికగా రణానికి దిగాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో తాము సమర్థంగా పనిచేస్తున్నామని, గత యూపి హయాంలో జరిగిన దివాళాను సరిచేశామని నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దశాబ్దం క్రితం నాటి యుపిఎ ప్రభుత్వంపై దాడి చేయడమే లక్ష్యంగా 59 పేజీల శ్వేతపత్రాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనికి కౌంటర్‌గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 'బ్లాక్ పేపర్' పేరుతో 54 పేజీల పత్రాన్నొకదానిని రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మొత్తంగా పరస్పర విమర్శలు లక్ష్యంగా ఇరు పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయని చెప్పాలి. పార్లమెంట్ వేదికగా ఇప్పుడు ఇదే ప్రధాన అంశంగా మారింది.దేశ ఆర్థిక స్థితిగతులపై లోక్‌సభ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతూ, యుపిఎ పాలన పై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మోడీ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థ దివ్యంగా వెలిగిపోయిందని వెల్లడించారు. స్థూల ఆర్థిక కొలబద్ద ప్రకారం చూసినా యుపిఎ కన్నా ఎన్డీయే ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ తీరు చాలా మెరుగ్గా వుందని ఆమె ఆ పత్రంలో సెలవిచ్చారు. యుపిఎ అవినీతి, ధరలు, చెడ్డ అప్పులు, విధానపరమైన అనిశ్చితితో భారత వ్యాపార వాతావరణాన్ని దెబ్బ తీసిందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి ఆర్థిక వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉందని అన్నారు. పబ్లిక్ ఫైనాన్స్, ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం యుపిఏలో పెరిగిపోయిందని ఆమె ఆరోపించారు. ఎప్పటిలానే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాహుల్ గాంధీవరకు కాంగ్రెస్ నాయకుల పై మోడీ ప్రభుత్వం తన అక్కసునంతా ఈ శ్వేత పత్రులో వెళ్లగక్కింది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా బిజెపి ఇటీవల వరుస దాడులకు దిగుతోంది. దానికి కొనసాగింపుగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకొచ్చిన ఈ శ్వేత పత్రంలో గత ప్రభుత్వ అసమర్థను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. గత పదేళ్ళ కాలాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసిన్లటైతే, గత ప్రభుత్వం వదిలిపెట్టిన సవాళ్ళన్నింటినీ విజయవంతంగా అధిగమించగలిగామని సంతృప్తికరంగా చెప్పగలుగుతామంటూ ఆ పత్రంలో ప్రభుత్వం పేర్కొంది. అయితే అంతటితో అగలేదు. అమృతకాలం ఇప్పడే ప్రారంభమైందని, 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించా లన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇది కర్తవ్య కాలమని ఆమె తన పద గాంభీర్యాన్నంతటినీ ప్రదర్శించారు. అంతకుముందే కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బ్లాక్ పేపర్‌ను గురువారం రాజ్యసభలో ప్రవేశపెడుతూ పదేళ్ల నరేంద్ర మోడీ పాలన వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. బిజెపి హయాంలో అధిక ధరలు, అంతులేని నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆ పత్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ తన వైఫల్యాలను దాచిపెట్టి ఎంతసేపు ప్రతిపక్షాలను ఆడిపోసుకుంటారు.

ఈ పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవాలను తెలియజే సేందుకు ఈ బ్లాక్ పేపర్ ప్రవేశ పెట్టామని ఖర్గే అన్నారు.మోడీ పదేళ్ల పాలనలో జిడిపి వృద్ధి రేటు ఇదివరకెన్నడూ లేని విధంగా 5 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరుకుంది. దేశం చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కొం టోంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఛిన్నా భిన్నమైంది. నిపుణులు దేశం విడిచి వెళ్లిపోతున్నారు. ఆర్థికమాంద్యం వెంటాడుతోందని పేర్కొన్నారు. 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోవడం, నోట్ల రద్దు, లోపభూయిష్ట జిఎస్‌టి వంటి ఆర్థిక విపత్తులు మోడీ సర్కార్ పుణ్యమేనని బ్లాక్ పేపర్ విమర్శించింది. ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల మిలియన్ల మంది రైతులు, రోజువారీ కూలీకార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించేందుకు నిరాకరించింది. ఇప్పుడు దేశంలో 'మొదానీ రాజ్' సాగుతోంది అని ఆ పత్రం ధ్వజమెత్తింది. ఆర్థిక నేరగాళ్లకు సురక్షితమైన స్వర్గధామాలను తొలగిస్తామని చెప్పిన మోడీ దానికి భిన్నంగా క్రోనీ క్యాపిటలిజాన్ని పెంచిపోషిస్తున్నారు. సామాజిక అన్యాయం కింద, గత దశాబ్దంలో 'మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలపై క్రూరమైన వివక్ష, అణచివేత' కొనసాగుతోంది. 'ద్వేషం, మత పరమైన సమీకరణలు , దేశ సామాజిక నిర్మాణ చట్రాన్ని నాశనం చేస్తున్నాయి. 'అగ్నిపథ్' పేరుతో సైన్యాన్ని ప్రభుత్వం అణగదొక్కిందని. ఇడి, సిబిఐ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులను వేధించే సాధనాలుగా మార్చేసింది. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు, ఆర్‌బిఐ వంటి స్వతంత్రతపైనా దాడులకు దిగుతోందని బ్లాక్ పేపర్ విమర్శించింది. మొత్తంగా పోటాపోటీగా పత్రాలు విడుదల చేశారు. ఎవరికి వారు పరస్పర విమర్శలకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తంగా పార్లమెంట్ వేదికగా ఎన్నికల ప్రచారం మొదల య్యిందని చెప్పకనే చెప్పారు.



## ఈ తెలుగు రత్న శిఖరం - ఆ భారత రత్న వందనం

- శ్రీతేజ కలం

అద్వితీయ ఈ భారతం
అత్యద్భుత ఆ చరితం !!

రాజనీతి ఒదిగిన తెలుగుతేజం
రాజై చెలిమి చేసిన రైతునేస్తం !!

అలుపెరుగని అక్షర సామర్థ్యం
ఎల్లలు ఎరుగని ప్రజ్ఞా ప్రావీణ్యం !!

తెలుగుతల్లికి దక్కిన ఈ గౌరవం
సగర్వముగా సంతోషం నింపిన క్షణం !!

సప్తసముద్రములు ధాటిని భాషా చాతుర్యం
విజయం ఎదురుచూసిన అకుంఠిత పోరాటం !!!



- శశికాంత్ మెంచు
(91)789-316-9944

# బహుముఖ ప్రజ్ఞతో దేశానికి దారిచూపిన నేత



ప్రధాని పదవిని అలంకరించిన తొలి దక్షిణ భారతీయులు, ఒకేఒక తెలుగువారు పీవీ నరసింహా రావు. 1991 నుండి 1995 వరకు ఆన ప్రధానిగా ఉన్నారు. బహుభాషావేత్త, రచయిత. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు బీజంవేసిన అపర చాణక్యులు. కుంటుతున్న భారత ఆర్థిక వ్యవస్థను సరళీకరణ విధానాల ద్వారా పట్టాలెక్కించిన వారు. నాడు తగిన సంఖ్యాబలం లేకపోయినప్పటికీ మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం నడిపంచారు. మన్మోహన్ సింగ్ సహకారంతో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణల దేశం ముందుకు సాగేందుకు ఉపయోగపడ్డాయి. ప్రధాని పదవి చేపట్టినప్పుడు రోజువారీ ఖర్చులకు డబ్బుల్లేని స్థితిలో దేశం పీవీ నర్సింహా రావు భారత తొమ్మిదవ ప్రధాని. హిందీయేతర బెల్ట్ నుండి రెండో ప్రధాని. దక్షిణాది నుండి తొలి ప్రధాని. రాజీవ్ గాంధీ హత్య అనంతరం కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేకుండా పోవడంతో పీవీ నర్సింహా రావు ఆమోదయోగ్యుడిగా కనిపించారు. అప్పటికి ఆయన దాదాపు రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, నంద్యాల నుండి గంగుల ప్రతాప్ రెడ్డితో రాజీనామా చేయించి, లోకసభకు పంపించారు. తెలుగువాడు కావడంతో ఎన్టీఆర్ నాడు టీడీపీ తరఫున పోటీ పెట్టలేదు. నెహ్రూ-గాంధీయేతర కుటుంబం నుండి క్లిష్ట సమయంలో పూర్తికాలం పూర్తి చేసుకున్న మొదటి ప్రధాని పీవీ. 1990 చివరి నాటికి భారత ఆర్థికపరిస్థితులు దారుణంగా ఉన్నాయి.ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటింది. చమురు ఖరీదుగా మారింది. దిగుమతికి తగినంత విదేశీ మారకద్రవ్యం లేదు. చేతిలోని విదేశీ మారకద్రవ్యపు నిల్వలు మూడు వారాలకే సరిపోతాయి. 1991 జనవరి నాటికి ప్రభుత్వం దివాళా తీసే పరిస్థితి. రుపాయి విలువ పడిపోయింది. అప్పులు పుట్టలేదు. పీవీకి ముందు బంగారాన్ని తనఖా పెట్టి కొంత సొమ్ము తెచ్చి, అప్పులు తీర్చాల్సిన దుస్థితి. 67 టన్నుల బంగారాన్ని విమానాంలో ఇంగ్లాండ్‌కు పంపి ఐఎంఎఫ్ వద్ద కుదువపెట్టి 2.2 బిలియన్ డాలర్ల రుణం తెచ్చారు. ద్రవ్యలోటు 12.7 చారిత్రక గరిష్టానికి చేరుకుంది. ప్రభుత్వ రుణం జీడీపీలో 53 శాతానికి చేరుకుంది. అప్పటి నుంచి సంస్కరణలు అమలు చేశారు. దేశాన్ని ఆర్థిక కష్టాల నుండి గ్టటెక్కించేందుకు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోవడానికి అధికారులకు అవకాశం కల్పించారు. చెల్లింపుల సంక్షోభం నుండి గ్టటెక్కించేందుకు రూపాయి విలువ తగ్గించారు. దీనిని రెండు విడతలుగా తగ్గించారు. 1991 జూలై 1 9 పైసలు, ఆ తర్వాత రెండు రోజులకు మరో 11 పైసలు తగ్గించారు. ఆయన సంస్కరణల వల్ల దీంతో ద్రవ్యోల్బణం తగ్గి, ఎగుమతులు పెరగడానికి అవకాశం ఏర్పడింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణను ప్రతిపాదించారు. పన్ను సంస్కరణలు తెచ్చారు. ఇవి ఆదాయం పెరిగి, ఖర్చులు తగ్గేందుకు దోహదపడ్డాయి. మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ఆర్థికమంత్రిగా నియమించారు. వడ్డీ రేట్లకు సంబంధించి బ్యాంకులకు స్వేచ్ఛ ఇచ్చారు. ప్రయివేటు బ్యాంకుల ఏర్పాటుకు వీలు కల్పించి పోటీతత్వాన్ని నింపారు. సెబికి 1992లో చట్టబద్దత కల్పించారు. 1991లో నూతన పారిశ్రామిక విధానం తెచ్చారు. ఎనిమిది రంగాలు మినహా మిగతా అన్ని రంగాల్లో ప్రయివేటు అడుగు పెట్టేందుకు అవకాశం కల్పించారు. విదేశీ పెట్టుబడులకు అనుమతి, కొన్నింట 100 శాతం వరకు అనుమతించారు. పీవీ సంస్కరణలతో కరెంట్ ఖాతా లోటు తగ్గుముఖం పట్టింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. ప్రయివేటు పెట్టుబడులు, విదేశీ పెట్టుబడులు పెరిగింది. పీవీ నరసింహా రావు సంస్కరణలు, ఆ తర్వాత నరేంద్ర మోడీ వరకు వచ్చిన ప్రభుత్వాల దూరదృష్టి కారణంగా 1991లో ఈ మూడు దశాబ్దాల్లో విదేశీ మారకపు నిల్వలు 500 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. లైసెన్స్ రాజ్‌కు చెల్లుచీటీ పాడారు. పీవీ అమలు చేసిన సంస్కరణలే నేడు.. దేశానికి వెన్నుముకగా నిలిచాయి. అందుకే ఆయనకు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్ అన్ని వర్గాల నుంచి వచ్చింది. చివరికి కేంద్రం ఆ డిమాండ్ ను నెరవేర్చింది.

# నిరాడంబర జీవితం పివి సొంతం



ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా పేరు పొందిన ఖు నరసింహ రావుకు అత్యున్నత పురస్కారం భారత రత్నను వరించింది. 1990 దశాబ్దంలో భారత దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గ్టటెక్కించిన గొప్ప ఘనుడు మన తెలుగు వాడే కావడం విశేషం. నిరాడంబరమైన సాధారణ జీవన శైలి ఈయన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి వంటి గొప్ప పదవుల్లో నిలిపింది. పాములపర్తి వెంకట నరసింహా రావు 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో రుక్నా భాయి, సీతారామరావులకు జన్మించారు. 1938లో హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ లో చేరి స్వతంత్రోద్యమంలో.. నిజాం రాజుకు వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో వందేమాతరం ఉద్యమంలో పాల్గొనడంతో బహిష్కరణకు గురయ్యారు. ఆ సమయంలో ఆయన నాగ్ పూర్ యూనివర్సిటీ నుంచిలా చదివి ఉత్తీర్ణులైయారు. 17 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరు. 1968లో సహస్రఫణ్ అనే ఓ అనువాదాన్ని కూడా రాశారు. పీవీ రాజకీయ జీవితాన్ని జర్నలిస్ట్‌గా ప్రారంభి.. తర్వాత ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రిగా ఎదిగారు. పలు శాఖలకు మంత్రిగా చేశారు. కాకతీయ అనే పత్రికను నడిపి.. జయ అనే పేరుతో వివిధ రచనలు చేశారు. బుర్గుల రామకృష్ణ రావు సహకారంతో రాజకీయాల్లోకి వచ్చి, మర్రి చెన్నారెడ్డి, శంకరరావు చవాన్, వీరేంద్ర పాటిల్ లతో కలిసి పని చేశారు. మొదటి సారి మంథని నియోజకర్గం నుంచి 1957 నుంచి వరసగా నాలుగు సార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యారు. 1971 సెప్టెంబరు 30న ఉమ్మడి ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. పీవీ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడే భూ గరిష్ట పరిమితి చట్టాన్ని తీసుకు రావడం, ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు చేయడం ఆయనకు చాలా పేరు తెచ్చిపెట్టాయి. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముల్కీ నిబంధన కోర్టు తీర్పుతో తెలంగాణ ఉద్యమం తీవ్రమైంది. జై ఆంధ్ర ఉద్యమం కూడా పీవీ కాలంలోనే జరిగింది. ఆంధ్ర, తెలంగాణ రాజకీయ సంక్షోభం కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశ పెట్టారు. 1973 జనవరి 18న ఇంధిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రపతి పాలన విధించారు. హన్మకొండ నుంచి లోక్‌సభలో అడుగుపెట్టారు. 1980 నుంచి 1989 మధ్య కాలంలో కేంద్రంలో హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖలను వివిధ సమయాల్లో నిర్వహించారు. 1991 పార్లమెంట్‌ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన.. రాజకీయ సన్యాసం తీసుకున్నారు. రాజీవ్ గాంధీ హత్యగావించ బడ్డ తర్వాత పీవిని ప్రధాని అధిష్ఠానం నిర్ణయించింది. పార్లమెంట్ లో లేని పీవీని అప్పటికప్పుడు ఆంధప్రదేశ్ లోని నంధ్యాల లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. రూపాయి విలువ పడిపోతుంది, దేశంలో పెట్టుబడులు లేవు. కరువు కాలం మిగిల్చిన కష్టకాలంలో దేశం ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. అందరూ చేతులెత్తేశారు. అలాంటి టైంలో ప్రధాని బాధ్యతలు స్వీకరించిన పీపీ ఒకడుగు ముందేసి ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ అనే అంశాలను భారత ఆర్థిక వ్యవస్థకు పరిచయం చేశారు. అనేక విదేశీ పెట్టబడులకు స్వాగతం పలికారు. పీవీ నరసింహా రావుని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా చెప్పుకుంటారు. మంచి ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్‌ని ఆర్థిక శాఖ మంత్రిని చేసి ఆర్థిక వ్యవస్థను గ్టటెక్కించారు.

## కుల గణన విదేశి శక్తుల ఏజెండా కాదు
# ఈ దేశ మూల వాసుల ఏజెండా..!

ఈ మధ్య కాలంలో ఓ ప్రముఖ మాజీ ఉన్నత ఐపియస్ అధికారి, మాజీ డిజిపి ఒక ప్రముఖ పత్రికలో వ్యాసం రాస్తు కుల గణన పై తన అభిప్రాయం తెలుపుతూ,కుల గణన విదేశి శక్తుల ఏజెండ అన్నారు.

వాస్తవానికి కుల గణన విదేశి శక్తుల ఏజెండ ఏ మాత్రం కాదు ఇది సంపూర్ణంగా ఈ దేశ మూల వాసుల ఏజెండ బీ కుల గణన అనేది ఈ దేశ బడుగు వర్గాల విద్య ఆర్థికబీ ఉద్యోగబీ రాజకీయ వివక్షతకు సంభవించిన పీఠముడి అంశం.

అనేక సమ్మేలిత అంశాలు కుల గణన అంశంతో ముడిపడి ఉన్నవి. ఈ దేశంలో పులులకుబీ సింహాలకు, చెట్టు పుట్టలకు గుట్టలకు లెక్కలు ఉన్నవి,

ఈ దేశ సంపదకు, నాగరిక నిర్మాణంలో క్రీయశీలక గా దేశ అభివృద్ధికి పాటుపడిన బడుగు బలహీన వర్గాల జనభా ఎంతో తెలుసుకొని వారి యొక్క సామాజిక స్థితి గతులను తెలుసుకొనే అవకాశం కేవలం కుల గణన తోనే సాధ్యం అవుతుంది.

దాని ద్వార ఆయా సామాజిక వర్గాల ఆర్థిక స్తోమతబీ వారి పేదరికంబీ వెనుకుబాటుతనంబీ విద్యబీ ఉద్యోగబీ సామజికబీ సాంస్కృతిక ఆరోగ్య స్థితిగతులు తెలుసుకునే అవకాశం దొరుకు తుంది. వర్ణ వ్యవస్థలో సైతం నాలుగు పాధలుగా ఈ దేశ వర్ణ విభజన జరిగినది విషయం వాస్తవ సత్యమే కదా:

శూద్రులుగా చెప్పబడే మెజారిటి ప్రజలు స్వాతంత్ర్య అనంతర కాలంలోప్రజాస్వామ్యంలో పరిపూర్ణమైన సామాజిక ఆర్థిక స్థితి సాదించారా ,

ముఖ్యంగా మెజారిటి బిసి బడుగు వర్గాల ఆర్థికబీ విద్యబీ రాజకీయబీ సాంస్కృతిక పురోగతికి స్వాతంత్ర్య అనంతరం అడ్డుకట్ట పడిన విషయం వాస్తవమే కదా లోపం ఎక్కడ ఉందో తెలుసుకోవాలంటే శాస్త్రియ పరిశీలన తప్పక జరగాలి.

మీరు చెప్పిన బ్రాహ్మణబీ వైశ్యబీ క్షత్రియ వర్గాల వారు అనాదిగా వర్ణ వ్యవస్థ వల్ల అన్నీ రంగాల్లో అబివృద్ది సాదించి ఉన్నారు.

స్వాతంత్ర్య అనంతరం అంబేద్కర్ అందించిన రాజ్యాంగ రచన కమిటితో అనాదిగా వెనుక బడిన రాజ్యాంగ రక్షణ కమిటితో ఎస్ సి, ఎస్ టీ లకు వారికి దక్కవలసిన సామాజిక ఆర్థిక పలితాలు అందినవి. వారికి రిజర్వేషన్ల వల్ల వారి జీవితాలు మెరుగైనవి.

ఇక్కడ బిసి బడుగు వర్గాల ఆర్థికబీ విద్యబీ ఉద్యోగబీ రాజకీయ రంగాల్లో వెనుకు బాటు ఏ మాత్రం తగ్గలేదు. బిసిలు మొదటి నుండి వర్ణ వ్యవస్థకు కట్టుబడి ఉన్నావారేబీ పూజారి వ్యవస్థ కు వీరు మొదటి నుండి వీర విదేయులు.

ఈ దేశ సాంస్కృతిక పునాది కి ఇరుసు లాంటివారు బిసిలే అన్న సత్యం మరువరాదు.



కుల గణన అనేది విదేశి శక్తుల కుట్ర అనేది అసందర్భమైన , అశాస్త్రీయమైన అంశం.

మాజీ ప్రదాని విపి సింగ్ గారు ఉన్నత సామజిక వర్గంలో పుట్టిన ఆనాటి మండల్ కమీషన్ కమిటి సిఫార్సు చేసిన విద్యబీ ఉద్యోగాల్లో బిసి లకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేసారు.

దీనితో కేంద్రబీ రాష్ట ప్రభుత్వాలలో బిసిలకు ఉద్యోగ అవకాశాలు కాస్త దొరికినవి.

కుల గణన అనేది ఈ దేశ ప్రజల మధ్య విభజనకు ఏ మాత్రం దారితీయదు

పరిపుష్టమైన దేశం కానిబీ వ్యక్తి ఆరోగ్య నిర్మాణం జరగాలంటే అసామానతల నిర్మూలన జరగాలి.

లేకుంటే పరుగెత్తే వయస్సులో దేశ అభివృద్ధికి పోలీయో బారిన పడిన శిశువుగా దేశం కుంటుపడుతుంది.

కుల గణనపైన మీలాంటి పెద్దలు సానుకూల అంశంగా చూడవలసిన చారిత్రక సందర్బం ఇది.

- అంబాల నారాయణ గౌడ్
గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు
9949652024



## గౌడ్ అంటే కులమే కాదు

- మోకు శ్రీ

గౌడ్ అంటే కులమే కాదు
బహుజన సముహం

గౌడ్ అంటే గీత వృత్తేకాదు
సబ్బండ వృత్తుల స్వాలంభనం

గౌడ్ పేరు మాత్రమే కాదు
ధైర్యనికి పర్యాయ పధం

గౌడ్ గీత వృత్తే కాదు
జ్ఞాన జ్యోతై వెలిగే తాళపత్రం

గౌడ్ తాటి కమ్మల్లోలే కాదు
ఇంటికి నీడ నిచ్చె గుడిసే పైకప్పు

గౌడ్ కల్లు కుండే కాదు
నది దాటే వంతెన రహదారి

గౌడ్ మోకుముస్తాదే కాదు
సమత మమతల సమానత్వం

గౌడ్ కాళ్ల గుజి బందమే కాదు
అసమానతలను తొక్కే మోకుబంధం

గౌడ్ కల్లు గీత కత్తే కాదు
రాజ్యాధికార రణానికి దారి చూపే
సర్వాయి పాపన్న చూపుడు కత్తి

# పీవీకు భారతరత్న రావడం తెలుగు వారందరికీ గర్వకారణం

**- బోసుపల్లి ప్రతాప్**



**ఇబ్రహీంపట్నం, వెలుతురు:**
కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం ప్రపంచ నలుమూలల తెలుగు వారందరూ గర్వించాల్సిన విషయమని రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు.
పీవీ నరసింహారావు చేసిన ఆర్థిక సంస్కరణలు ద్వారా దేశం క్రిష్ణ పరిస్థితిలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టి భారతం సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని ముందుకు నడిపించిన ఘనత పివికి దక్కుతుందని వారు అన్నారు. ఆలస్యమైన భారత్ రత్న ప్రకటించిన భారత ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేసిన విద్యాకల్పన ఏకాంత్ గౌడ్..

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన విద్యా కల్పన ఏకాంత్ గౌడ్..

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సూచన మేరకు నియోజకవర్గం నాయకులు విద్యా కల్పన గౌడ్, ఏకాంత్ గౌడ్ లు, వివేకానంద నగర్ డివిజన్ లోని బాగ్ అమీర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని సమస్యలను తెలుసుకోవడంతో పాటు, విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఏకాంత్ గౌడ్ మాట్లాడుతు గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన నిర్వహణ లోపం వల్ల ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయి అన్నారు. బాగ్ అమీర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న బాత్రూంలు జామ్ అయిపోయాయని, స్వీవేంజర్ లేకపోవడం వట్టి సమస్యలను గుర్తించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గణేష్ గౌడ్, దయాకర్ రెడ్డి, మార్లశ్రీను, బొట్టుశ్రీను, శృతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు



# గ్రాండ్‌గా అన్యువల్ డే

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 09 :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ జూకల్ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ అండ్ కాలేజీలో బుధవారం సాయంత్రం అన్యువల్ డే కార్యక్రమాన్ని గ్రాండ్ గా నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపల్ లక్ష్మణ్





గౌడ్ మాట్లాడుతూ గురుకులాలు ప్రతి స్టూడెంట్ ఆల్ రౌండర్ గా ఎడగడానికి చక్కగా ఉపయోగపడతాయని, చదువు, ఆటలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో తమ ప్రతిభను పెంచుకోవడానికి తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్ చేసిన డ్యాన్సులు, స్కిట్లు,పాటలు ఆదరించారు. అనంతరం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ తో పాటు వివిధ విభాగాల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏటిపి శివ శంకర్, టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# ఖేడ్‌లో వృద్ధా పోతున్న తాగునీరు

**వెలుతురునారాయణఖేడ్ ఫిబ్రవరి 09 :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన మిషన్ భగీరథ పైప్లైన్ కు ఏర్పాటు చేసిన నల్లా (కుళాయి) నీరు నిరంతరంగా వృధా పోతోంది. పక్కనే ఉన్న వెంకటాపూర్ గ్రామానికి, కిషన్ నాయక్ తండ తదితర తండాలకు మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నారు. అయితే మార్గమధ్యలో ఎంపీడీవో ఆఫీస్ పక్కన ఏర్పాటుచేసిన నల్లాకు ఆన్ ఆఫ్ బిగింపు లేకపోవడంతో 24 గంటల పాటు నీరు వృధా పోతోందని స్థానికులు తెలిపారు. అసలే ఎండాకాలం ప్రారంభం అవుతున్నందున నీరు వృధాగా పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# అక్రమాలకు అధికారులే అండ..!

## అక్రమాలకు అండా దండా అన్ని ఆయనే..?
## పీర్జాదిగూడలో ఆయనదే పెత్తనం.
## చక్రం తిప్పుతున్న మేయర్ పిఏ నర్సిరెడ్డి..?
## తెర ముందు ప్రజా ప్రతినిధుల పేర్లు.. తెర వెనక దోపిడా..?
## ప్రశ్నిస్తే త్రాసు పాము బుస్సలు..!

**మేడిపల్లి, వెలుతురు:**
పటేల్ పట్వారి నా దిక్కుంటె ఎట్టెట్ట కొడుతావో కొట్టు రా మొగడా అన్నట్టే చేస్తుంటారు కొంత మంత మంది పెద్దల అండతోని అక్రమాలు చేసేటి దళారిలు.. పెద్దల అండతో ఏం అయినా చేయొచ్చు.. ఏం చేసినా అడిగే వాడు లేదు అన్నట్టే చేస్తుంటారు.. కమ్ సే కమ్ ఇప్పుడు మేడ్చల్ జిల్లా ఫీర్జాదిగూడ కార్పొరేషన్ లో కూడా అలాంటి అక్రమాలే జరుగుతున్నాయి అనే గుసగుసలు వినిపిస్తున్నాయి.. సీటి టౌన్ ప్లానర్ (ఏసీపీ) అండతో అక్రమ నిర్మాణాలకు కొండంత అండగా నిలుస్తూ కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండీ కొడుతున్నాడు అనే విమర్శలు స్థానికంగా చక్కర్లు కొడుతున్నాయి.. దానిపై ప్రశ్నించిన జర్నలిస్టులపై కూడా కస్సుమంటూ సమాధానం చెప్పడమే కాకుండా ఆయన స్టైల్ లో వార్నింగ్ లు కూడా ఇస్తున్నారనే విమర్శలు లేకపోలేదు..

### అండా దండా అన్ని ఆయనే..?

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లలో పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్





శ్రీనివాస్ కొండంత అండగా నిలుస్తూ కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండీ కొడుతున్నాడని తెలుస్తోంది.. కానీ ఆయనకు భయపడి ఎవ్వరు ముందుకు రాకపోవడం దురదృష్టకరం.. అక్రమ కట్టడాలతో కోట్ల రూపాయల ఆస్తులకు గండి పెడ్తున్నా పట్టించుకునే నాధుడు లేడు..
ప్రశ్నించే వారు లేకపోరు.. ఇంత జరుగుతున్నా దీనిపై ఎవ్వరు నోరు మెదపకపోవడం వెనక ఉన్న అంతర్యమేమై ఉంటుంది అనేది లక్షల డాలర్ల ప్రశ్న..

### తెర ముందు ప్రజా ప్రతినిధుల పేర్లు.. తెర వెనక దోపిడా..?

కార్పొరేషన్ లో ఎక్కడ చూసినా అనుమతులు లేని నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి.. వాటి పై ఎవరు వివరణ అడిగిన స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల పేరు చెప్పి కాలం గడపడం ఆయనకు ఆనవాయితీగా వస్తున్న అలవాటుగా మరింది.. ప్రజా ప్రతినిధుల పేర్లు చెప్పి తప్పించుకోవడం వెన్నతో పెట్టిన విద్యగా మారింది అనేటి విమర్శలు గుప్పుమంటున్నాయి.. అయితే అక్రమ నిర్మాణాల విషయంలో నిజంగానే ప్రజాప్రతినిధులకు వాటా ఉందా..? లేకుంటె సిటీ ప్లానింగ్ అధికారి కావాలనే వారికి తెలియకుండా వారి పేరును వాడుకుంటున్నారా..? అనేది తెరవెనక నానుతున్న ప్రశ్నగా మిగిలిపోయింది..

### ప్రశ్నిస్తే త్రాసు పాము బుస్సలు..!

కార్పొరేషన్ పరిధిలో జరిగే అక్రమ నిర్మాణాలపై మీడియా ప్రతినిధులు ఎవరు ప్రశ్నించిన మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు అంటూ మీడియా ప్రతినిధులపై కస్సు బుస్సు మంటూ సమాధానం ఇవ్వడం ఆయనకు పరిపాటిగా మారింది.. ప్రశ్నించిన వారిపై త్రాసు పాము బుస్సలు కొట్టినట్టు కస్సు బుస్సులాడుతారనే విమర్శలు వినిపించకపోలేదు.. మరి ఇంత అవుతున్నా సంబంధిత అధికారులెవ్వరు నోరు మెదపకపోవడం వెనకున్న రహస్యం ఏమిటా అంటూ స్థానికంగా చెవ్వులు కొరుక్కుంటున్నారు..

# ముస్తాబైన అద్భుత బాలయేసు పుణ్యక్షేత్రం

**తుర్కయంజాల్, వెలుతురు:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలో గల కమ్మగూడలో ఉన్న అద్భుత బాలయేసు పుణ్యక్షేత్రం వార్షిక మహోత్సవాలను ఈనెల 11వ తేదీ నుండి ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు .ఈ వేడుకలను చూడటానికి ఇరు తెలుగు రాష్ట్రల నుండే కాకుండా కేరళ, తమిళనాడు మొదలయినా ఇతర రాష్ట్రల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అద్భుత బాల యేసును దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారని నిర్వాహకులు చర్చ్ ఫాథర్ చిన్నప్ప రెడ్డి తెలిపారు.
ఆదివారం ఉదయం 4 గంటలకు దివ్య బలిపూజా కార్యక్రమాన్ని పాస్టర్ ఆరోగ్యాస్వామి ప్రారంభిస్తారని,5 గంటలకు విల్సన్ -దివ్య బలిపూజా, ఉదయం 6 గంటలకు బోయిగూడ నుండి బాలయేసు తేరు ప్రదక్షిణ కార్యక్రమం



ప్రారంభమవుతుందని తెలిపారు. ఉదయం 9:30 గంటలకు బాల యేసు మహోత్సవ దివ్య బలి పూజ (ఇంగ్లీష్) లో ఫాదర్ ఆనంద్ ఆంద్రు ప్రారంభిస్తారని, ఉదయం 11:30 గంటలకు బాల యేసు మహోత్సవ దివ్య బలి పూజ (తెలుగు) లో కార్డినల్ పూల ఆంటోని ప్రారంభిస్తారని చర్చి నిర్వాహకులు తెలిపారు. అద్భుత బాలయేసు పుణ్యక్షేత్రం (ఊరు పండుగ)ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలయేసు పుణ్యక్షేత్రం (ఊరు పండుగ) ను పురస్కరించుకొని నిర్వాహకులు చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చి చుట్టుపక్కల పరిశు భ్రత చర్యలు చేపట్టారు. చర్చి ప్రాంగణంలో చిరు వ్యాపారాలు దుకాణాలను ఏర్పాటు చేశారు. అద్భుత బాలయేసు పుణ్య క్షేత్రానికి క్రైస్తవులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఆహాజరై ప్రార్థనలు నిర్వహిస్తారు.





# విద్యార్థులే దేశానికి : దిక్సూచి బోసుపల్లి ప్రతాప్

**ఇబ్రహీంపట్నం, వెలుతురు:**
రాబోయే కాలంలో భారతదేశానికి విద్యార్థులే దిక్సూచి అవుతారని బిజెపి క్రమశిక్షణ సంఘ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న "గావ్ చలో అభియాన్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ఎలిమినేడు గ్రామంలో అంగన్వాడీ టీచర్స్, పారిశుధ్య కార్మికులను, పాఠశాలలోని విద్యార్థులను కలవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల లో పరీక్షలకు అవసరమయ్యే మెటీరియల్ 10వ తరగతి విద్యార్థులకు బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ తన స్వంత ఖర్చులతో ప్యాడ్స్, బుక్స్, పెన్సిల్, బ్యాగ్స్ మొదలైనవి విద్యార్థులకు పంపిణీ చెయ్యడం జరిగింది. వచ్చే పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు శ్రీకాంత్ రెడ్డి రూ.5116 ఇవ్వడం జరుగుతుంది అని ప్రకటించిరు, రెండవ ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బోసుపల్లి ప్రతాప్ పారితోషికం ఇవ్వడం జరుగుతుంది అని తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, శ్రీనివాస్ రెడ్డి కంబాల పల్లి, శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి బుస్సు, అంజన్ రెడ్డి మంకాల, రవి,శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పండరీపురంకు పాదయాత్రగా బయలుదేరిన భక్తులను ఘనస్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర నాయకులు యం.జైపాల్ రెడ్డి వారి బృందం

**జహీరాబాద్, 09 ఫిబ్రవరి, వెలుతురు :**
జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి జుక్కల్, కామారెడ్డి అసెంబ్లీ తాలూకాల నుండి పండరీపురంకు పాదయాత్రగా బయలుదేరిన భక్తులందరినీ బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యం.జైపాల్ రెడ్డి మరియు వారి అనుచర బృందం ఘన స్వాగతం పలికారు. అనంతరం కరణ్ గజేంద్ర భారతి మహారాజ్, అవధూత్ మహారాజ్ వారి ఆధ్వర్యంలో పాదయాత్రగా బయలుదేరినటువంటి అశేష జనవాహినితో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండరీపురంలో నిర్మిస్తున్నటువంటి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆశ్రమానికి



బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యం.జైపాల్ రెడ్డి 5 లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పాదయాత్ర భక్తులు జైపాల్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పాదయాత్ర చేసే భక్తులు,మల్చమ సొసైటీ చైర్మన్ న్యాయవాది బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి శివాజీ పాటిల్, మాజీ సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఎంపిటిసి పురుషోత్తం రెడ్డి, జహీరాబాద్ జంగమ సమాజ్ తాలూకా అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి, వేణుగోపాల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సతీష్ రెడ్డి, గోవింద్ రావ్, జైపాల్ రెడ్డి, శంకర్, మోహన్, అఫ్సర్ దిల్దార్, సాకేత్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 09 :**
మెదక్ జిల్లా శంకరంపేట్. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.. తెలుగు బిడ్డ అయిన పీవీ నరసింహారావును కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం గుర్తించలేకపోయిందని.. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడిన వ్యక్తి పీవీ నరసింహారావు అని ఆయన పేర్కొన్నారు... అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేక పోయిందని.. తెలంగాణ ప్రాంతానికి చెందిన దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు అత్యున్నత భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు..
భారతీయ జనతా పార్టీలోని కేంద్ర ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం ఇచ్చి అరుదైన గౌరవం లభించేలా చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ బొగడాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.





# సంగమేశ్వర దేవస్థానంలో మాఘ అమావాస్య నది పుణ్యస్నానాలు



## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 09:**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగ్రామం బోరంచ గ్రామ ఒడ్డున మంజీరా నది తీరంలో గల అతి పురాణ సంగమేశ్వర దేవాలయంలో మగ అమావాస్య పుణ్యస్నానం కార్యక్రమం పాల్గొని సంగమేశ్వరుని ఆశీస్సులు పొంది వేద పండితుల ఆశీర్వాదాలు పొందినరు. ఈ కార్యక్రమంలో బోజి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు.మల్లయ్య. నర్సిములు. వెంకట్. నర్సింహా గౌడ్. అశోక రెడ్డి పిఎసిఎస్ చైర్మన్. రాజు సెట్. పాండురంగారెడ్డి గ్రామ యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

**జహీరాబాద్, 09 ఫిబ్రవరి, వెలుతురు :**
తెలంగాణ ముద్దు బిడ్డ, బహుభాషా కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, ఆర్థిక సంస్కరణ ప్రదాత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భారత మాజీ ప్రధాని పివీ నర్సింహారావుకి భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు విశ్వనాథ్ యాదవ్, జహీరాబాద్



పట్టణ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ ఖడ్గే, నాయకులు సతీష్ కుమార్ గుప్తా, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఉప్పాల శ్రీకాంత్ శ్రీనివాస్, విజయ్ కుమార్, ఉప్పిని చందర్, అనిల్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్టు దాత

**వెలుతురు న్యూస్ యాదాద్రి భువనగిరి:**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి గ్రామ యువకులను ప్రోత్సహిస్తూ 30 మంది క్రీడల్లో రాణించడానికి ప్రోత్సాహంగా క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్స్, టీ షర్ట్స్, ట్రాక్ ప్యాడ్ ,మరియు షూ, ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక




దృఢత్వానికి ఉపయోగపడతాయని తెలియజేశారు, అలాగే యువతి యువకుల్లో ప్రతి ఒక్కరిలో ఏదో టాలెంట్ ఉంటుంది. దానిని సద్వినియోగం చేసుకోవాలి. క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలను అందుకోవాలని ఆకాంక్షించారు, పదవిలో ఉన్నా లేకున్నా యువకులను యువకులను ప్రోత్సహిస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎడ్ల మహేందర్ రెడ్డి, గంట కర్ణాకర్ రెడ్డి , వరికుప్పల భాస్కర్ మరియు కాశిరాం పాల్గొన్నారు.

# పర్యావరణం

అనగనగా అంతగిరి అనే ఊరిలో కాంతయ్య, సావిత్రి అనే ఇద్దరు దంపతులు ఉండేవారు. వారికి రవి, రోజా అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. దంపతులిద్దరూ పొలం పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. బిడ్డలను బడికి పంపించి బాగా చదివిపించేవారు. కాంతయ్య పొలం పనులు కష్టించి సొంతంగా చేసేవాడు. కానీ గ్రామస్తులు ట్రాక్టర్లు, మిషన్లు తెచ్చి వాడుతూ డబ్బులు వృధాగా ఖర్చు చేసేవారు. అలాగే ప్లాస్టిక్ కూడా వాడేవారు. గ్రామంలో రకరకాల ఫ్యాక్టరీలు కూడా ఏర్పడసాగాయి.




ప్లాస్టిక్ మరియు ఫ్యాక్టరీల మూలంగా కాలుష్యం ఎక్కువగా ఏర్పడి చెరువు నీటి కలుషితమైనాయి. అందువల్ల జంతువులు కూడా చనిపోసాగాయి. కాంతయ్య బాగా ఆలోచించి గ్రామస్తులందరిని పిలిపించి ఫ్యాక్టరీల మూలంగా ఏర్పడే కాలుష్యం గురించి చెప్పి ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని అన్నాడు. కానీ కాంతయ్య మాటలను పెడచెవిన పెట్టిన గ్రామస్తులు వారు మాత్రం అలానే ప్లాస్టిక్ వాడుతూ ఫ్యాక్టరీల తయారీ యంత్రాలతో వ్యవసాయం చేయసాగారు.

కొంతకాలానికి చుట్టూ పచ్చని పంటలు, చెట్లు కూడా చనిపోసాగాయి. అప్పుడు గ్రామస్తులు తమ తప్పును తెలుసుకొని, కాంతయ్య వద్దకు వెళ్లి కాంతయ్య సలహాతో ప్లాస్టిక్ నిషేధించి ఫ్యాక్టరీలు మూసివేయించారు. మళ్లీ కొద్ది రోజుల్లోనే గ్రామం పచ్చగా మారి, కష్టపడుతూ వ్యవసాయం చేయడం మూలంగా పంటలు బాగా పండాయి. కాంతయ్య చాలా సంతోషించాడు.

**నీతి: సులభం కొరకని యంత్రాలను వాడకుండా శ్రమించి కష్టపడితే సుఖంగా ఉంటాము**



- యం. అక్షయ
ఎనిమిదవ తరగతి
ZPHS హవేలీ ఘనపూర్
మెదక్ జిల్లా, 9959730286





# మాఘ అమావాస్య సందర్బంగా ఘనంగా పాలమాకుల బండ మీది జాతర

**- ఏడాది లో ఒక్క రోజే స్వామి దర్శనం ఉదయం తెరిచి సాయంత్రం మూస్తారు**

**- హరినామ ఆకారంలో గుబ్బడి గుట్ట పవిత్ర గుండం**

**- నేడు స్వామి వారిని దర్శించుకునేందుకు పోటెత్తుతున్న భక్తులు**

**నంగునూరు మండలం వెలుతురు ఫిబ్రవరి09:**
మాఘ అమావాస్యను పురస్కరించుకుని ప్రతీ ఏటా జిల్లాలో నిర్వహించే జాతరలకు పలు ఆలయాలు సిద్ధమయ్యాయి. నంగునూరు మండలం పాలమాకులలోని వెలసిన దత్తాత్రేయ స్వామి ఆలయం అంగ రంగ వైభవంగా పూజలతో పోటెత్తిన భక్తులు నాలుగు గ్రామాల శివారులో ఉన్న ఈ ఆలయాన్ని సంవత్సరానికి ఒక్కరోజు మాత్రమే తెరచి అదే రోజు సాయంత్రం మూసివేయడం ఆలయ ప్రత్యేకత ఆలయ ఆవరణలో హరినామం ఆకారంలో ఉన్న పవిత్రగుండం ఎత్తయిన గుబ్బడి గుట్ట ప్రత్యేకత ఆకర్షణగా నిలుస్తుంది. దత్తాత్రేయుని ఆలయం అరుదుగా ఉండటం ఒక్కరోజే ఉత్సవాలు జరగడంతో ప్రతి ఏటా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. శుక్రవారం జరిగే ఒక్కరోజు ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ దర్మకర్తలు చీకోటి వంశస్థులు గ్రామస్తులు

**దత్తాత్రేయ ఆలయ ప్రత్యేకతలివే..**

నాలుగు గ్రామాల సరిహద్దుల్లో ఉన్న ఈ కోవెలకు తూర్పు దిశలో పాలమాకుల ఉత్తరా న రాజగోపాలపేట దక్షిణం వైపు వెంకటాపూర్ పడమర దిక్కున ముంద్రాయి గ్రామాలున్నాయి. ఆలయం పక్కనే బండరాళ్ల మధ్యన స్వామి వారి నయం ఆకారంలో ఉన్న విష్ణుబ్రహ్మ, శివ గుండం సరస్వతి పార్వతి గుండముగా పిలువబడే కోనేరు ఉంది. అనారోగ్యంగా ఉన్న వారు గుండంలో స్నానం చేసి ఆలయం వద్ద 21 రోజులు నిద్ర చేస్తే వ్యాధులు పోతాయి. సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని ప్రచారంలో ఉంది. ఆలయం వెనుక భాగంలో రాజగోపాలపేట గ్రామ సరి హద్దుల్లో ఎత్తైన గుబ్బడి గుట్ట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. దీనిపై ఎక్కి చూస్తే చిన్నకోడూరు మండలంలోని శనిగరం చెరువు స్పష్టంగా కనిపించడం కాకుండా ప్రకృతి అందాలతో సుందరాలు దృశ్యాలు కనువిందు చేస్తాయి.

**మహిమగల అష్టలక్ష్మి అమ్మవారు...**

దత్తాత్రేయ ఆలయానికి సమయంలో 36 సం వత్సరాల కిందట రాజగోపాలపేట గ్రామానికి చెందిన మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. ప్రతి ఏటా జాతర జరిగే సమయంలో దత్తాత్రేయుని దర్శన అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటే సకల శు భాలు కలుగుతాయని మహిళల నమ్మకం ఆలయంలో అష్టలక్ష్మి, సాయిబాబా, వినాయకుడుపోతురాజు, పులి విగ్రహాన్ని ప్రతిష్టించారు. జాతర రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసేలా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్మాణకర్త ఊశయ్య తెలిపారు.

# ఏరోస్పేస్ తయారీకి కొత్త హబ్‌గా ఎదుగుతున్న భారత్

**ఎయిర్‌బస్ ఏ 220 డోర్‌లను బెంగళూరు సంస్థ తయారు చేయనుంది**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 9,2024:**
మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రభుత్వ ప్రోత్సాహం ఇవ్వడంతో భారతదేశంలోని ఏరోస్పేస్ తయారీ వేగంగా ఊపందుకుంది. భారతదేశాన్ని ఏరో నిర్మాణాలు, భాగాలు, ఉప-అసెంబ్లీలు, సంక్లిష్ట వ్యవస్థల రూపకల్పనకు ఇష్టపడే గమ్యస్థానంగా అభివృద్ధి చేయడంలో అనేక ప్రైవేట్ కంపెనీలు వేగంగా పురోగతి సాధించాయి. ప్రముఖ గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు భారతదేశంలో అనేక వాణిజ్య, రక్షణ విమానాలు, హెలికాప్టర్‌లలోకి ప్రవేశించే ఏరోస్పేస్ సంబంధిత భాగాలు, అసెంబ్లీల తయారీ కోసం జాయింట్ వెంచర్‌లను స్థాపించారు.

భారతదేశంలోని సింగిల్ నడవ ఏ220 ఫ్యామిలీ ఎయిర్‌క్రాఫ్ట్ కోసం అన్ని డోర్‌లను తయారు చేసేందుకు బెంగళూరు ఆధారిత డైనమాటిక్ టెక్నాలజీస్‌తో ప్రముఖ విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్ చేతులు కలపడం ఒక సరికొత్త జోడింపు. ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించడమే కాకుండా, మేక్ ఇన్ ఇండియా చొరవ విజయాన్ని సూచిస్తుంది. ఒప్పందం ప్రకారం, ఏ220 ఫ్యామిలీ ఎయిర్‌క్రాఫ్ట్ కోసం ఓవర్-వింగ్ ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌లతో పాటు కార్గో, ప్యాసింజర్, సర్వీస్ డోర్‌లను డైనమాటిక్ టెక్నాలజీస్ తయారు చేస్తుంది. అసెంబుల్ చేస్తుంది (ఒక విమానానికి ఎనిమిది డోర్లు). ఎయిర్‌క్రాఫ్ట్ డోర్లు క్లిష్టమైన నిర్మాణాలు, భద్రత, మొత్తం సామర్థ్యం కోసం కఠినమైన అవసరాలను తీర్చడానికి అధునాతన సాంకేతికతలను కలిగి ఉంటాయి. ఎయిర్‌బస్ ఒక భారతీయ సరఫరాదారుకు డోర్స్ అందించడం ఇది రెండవ కాంట్రాక్ట్. అంతకుముందు 2023లో, ఎయిర్‌బస్ ఏ320 ఫ్యామిలీకి చెందిన బల్క్, కార్గో డోర్‌ల తయారీ కాంట్రాక్టును టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు ఇచ్చింది. నేడు, ప్రతి




ఎయిర్‌బస్ వాణిజ్య విమానం, ప్రతి ఎయిర్‌బస్ హెలికాప్టర్ భారతదేశంలో రూపొందించబడిన, తయారు చేయబడిన మరియు నిర్వహించబడే క్లిష్టమైన సాంకేతికతలు, వ్యవస్థలను కలిగి ఉన్నాయి. స్థానిక తయారీదారుల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ భారతదేశంలో దాదాపు 10,000 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఇస్తుంది. 2025 నాటికి, ఈ సంఖ్య దాదాపు 15,000కి పెరిగే అవకాశం ఉంది. కంపెనీ భారతదేశం నుండి దాని సేకరణను 750 మిలియన్ల అమెరికన్ డాలర్ల నుండి 1.5 బిలియన్ల డాలర్లకు రెండింతలు చేస్తుంది. 3,600 నాటికల్ మైళ్ల (6,700 కిలోమీటర్లు) పరిధితో మరియు 100 నుండి 160 మంది ప్రయాణీకుల వరకు సీటింగ్ సామర్థ్యంతో, ఏ220 భారతదేశం ఉడాన్ పథకానికి అనువైనది. ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగు పరచడం, అంతటా ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం దీని లక్ష్యం. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు, "భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఏరోస్పేస్ తయారీకి గమ్యస్థానంగా మారుతోంది. డైనమాటిక్ టెక్నాలజీస్‌కు ఎయిర్‌క్రాఫ్ట్ డోర్‌ల కోసం అతిపెద్ద ఆర్డర్ ప్రధానమంత్రి మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ అనే గొప్ప సంకల్పం సాకారమయ్యే క్షణాలివి. ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యాపార అనుకూల విధానాలు భారతదేశం మరింత ప్రముఖ అంతరిక్ష తయారీ దేశంగా మారడానికి సహాయపడుతున్నాయని మంత్రి అన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీల గడువు గాయబ్..

## గ్యారంటీలకు కండిషన్ అప్లై...!?

**కాంగ్రెస్ఎన్నికల హామీలు, మేనిఫెస్టోలో నిబంధనల ఊసే లేదు.?**

**రేషన్ కార్డు, ఇతర నిబంధనల పేరిట గ్యారంటీలను దాటవేసే ధోరణిలో కాంగ్రెస్ సర్కార్..**

**పథకాల అమలుకు రేషన్ కార్డులు ప్రామాణికం అయినప్పుడు కొత్తరేషన్ కార్డులు ఎందుకు ఈవ్వడం లేదు..? ఎప్పుడు ఇస్తారో స్పష్టం చేయాలి..?**

**ఉచిత బస్సు ప్రయాణానికి ఓ నిబంధన.. గృహ జ్యోతికి ఓ నిబంధన ఎందుకు.. ?**

**గత టిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్...**

**మాజీ ప్రధాని పివి నరసింహారావు భారతరత్న ఇవ్వడం తెలుగు వారందరికీ గర్వకారణం..**

**ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర విజయవంతం చేయండి...**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బోంతల కళ్యాణ్ చంద్ర...**

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 09:**
కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏయే తేదీల్లో ఏమేమి అమలు చేస్తామని తేదీలతో సహా పత్రికల్లో , బహిరంగ సభల్లో ప్రకటన చేసింది తప్ప, ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని మాటలు చెప్పిన రేవంత్ సర్కార్ గ్యారంటీల అమలు గడువు గాయబ్ అయ్యే దిశలో నడుస్తుందని, గ్యారంటీ పథకాలకు నియమ నిబంధనల పేరిట , రేషన్ కార్డుని కంపల్సరి చేస్తూ పథకాల అమలు ను దాటవేసే దోరణి లో ఉందని, గత బి ఆర్ ఎస్ బాటలో నే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బోంతల



కళ్యాణ్ చంద్ర విమర్శించారు. శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకి నేడు అవలంబిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులు గడిచిందని, ఈనెల 1వ తేదీన గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తామని నేడు దాని ఊసే ఉత్తడం లేదని, ఆరు గ్యారంటీల కోసం ప్రజా పాలన పేరిట హడావిడి చేసి అప్లికేషన్లు తీసుకొని చేతులు దులుపుకుందన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులో మహిళల ఉచిత ప్రయాణం కోసం ఆధార్ కార్డు ప్రామాణికం చేసి ప్రతి మహిళకు ఏ స్థాయిలో ఉన్నవారికైనా, ప్రభుత్వ ఉద్యోగులైన ఆ స్కీం ఉచితంగా అందించినప్పుడు, గృహజ్యోతి , 500 గ్యాస్ సిలిండర్ కు నియమ నిబంధనలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలు, మేనిఫెస్టోలో , ఇంటింటి ప్రచార సందర్భంలో ఆరోగ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పిందే తప్ప, నియమ నిబంధనలు ఉంటాయి, తెల్ల రేషన్ కార్డు కంపల్సరీ అనే విషయాలు చెప్పకుండా అన్ని వర్గాల ప్రజల ఓట్లు దండుకొని నేడు మోసం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఆరుగ్యారెంటీల అమలు విషయంలో అనేక నియమ నిబంధనలు విధించి , కొర్రీలు పెట్టి దాటవేసే ధోరణిలో కాంగ్రెస్ రేవంత్ సర్కార్ ఉందని ఆయన ఆరోపించారు. ప్రధానంగా ఏ పథకాన్ని అయినా అమలు చేయడానికి రేషన్ కార్డు ప్రామాణికం అవుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజల్ని మోసం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందని , కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా పథకాల ను ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందో లేదో స్పష్టం చేయాలని , ఇస్తే ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టం చేయాలని, ఎలాంటి తిరకాసు పెట్టకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో ఆరుగ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కరీంనగర్ ఉమ్మడి జిల్లా కు చెందిన కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు భారతరత్న ఇవ్వడం జిల్లా ప్రజలకు, తెలుగు ప్రజానీకానికి గర్వకారణమన్నారు. అనేక దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు సేవలను గుర్తించిన పాపాన పోలేదని, నేడు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పీవీ సేవలను గుర్తించి ఆయనకు భారతరత్న ప్రకటించడం హర్షనీయమన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజాహిత యాత్ర చేపడుతున్నారని, తొలివిడతగా వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో యాత్ర జరుగుతుందని, శనివారం ఉదయం 11 గంటలకు వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లిలో సభ అనంతరం యాత్ర ప్రజాహిత యాత్ర కొనసాగుతుందని, ఇట్టి యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.






# "నులి పురుగుల" నివారణ చేపట్టండి!

## – కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 09:** ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి ఈ నెల 20న తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ శశాంక సూచించారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ శశాంక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 20 వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఫిబ్రవరి 27వ తేదీన అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 9 వేల 357 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి 40 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 1774 మంది ఆరోగ్య సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బందితో టీచర్లను సమన్వయం చేసి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కలిగించాలని, గ్రామాలలో టామ్ టామ్ ద్వారా తెలియ చెప్పాలని, ప్రజాప్రతి నిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, ఆరోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగష్టు మాసాలలో నివారణ దినోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, అన్నం తిన్న తరువాత ఒకటి నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడి చేసి, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడి చేసి 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగే విధంగా వేయాలని సూచించారు. పిల్లలకు మాత్ర వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

విటమిన్ – ఏ విటమిన్ – ఏ పై కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 18 వరకు 6 రోజుల క్యాంపెయిన్ ఉంటుందని 9 నెలల వయస్సు గల పిల్లల నుండి ఒక సంవత్సరం వయస్సు గల పిల్లలకు విటమిన్ – ఏ మందు ఒక ML Dose, ఒక సంవత్సరం వయస్సు నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు రెండు ML Dose, తప్పక వేయించాలని అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో డీఈఓ, పిడి మెప్మా, పిడి డీఆర్డీఏ, మహిళా శిశు సంక్షేమ అధికారి, డీపీఓ, జెడ్పీ సీఈఓల సమన్వయంతో సమావేశాలు నిర్వహించి 9 నెలల వయస్సు గల పిల్లల నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు విటమిన్ – ఏ వేయించాలని ఆదేశించారు.

### పల్స్ పోలియో:

పల్స్ పోలియో పై కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీన పల్స్ పోలీయో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 0–5 సం?ల వయస్సు గల చిన్నారులందరికి పోలియో చుక్కలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్చి 4 నుండి 6వ తేదీ వరకు ఇంటింటికి తిరుగుతూ పిల్లలకు పోలియో చుక్కలు అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మురికి వాడలు, ఇటుక బట్టీల వద్ద నివసించే పిల్లలను గుర్తించి పోలియో చుక్కాలు వేయాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లాను పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, జెడ్పి సీఈఓ దిలీప్ కుమార్, డీఆర్డీఓ పిడి ప్రభాకర్, ఇంచార్జ్ డీపీఓ సంధ్యారాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మజ రమణ, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, జిల్లా ఇమ్యూనైజెషన్ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి, సంబంధిత జిల్లా అధికారులు, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## హార్టికల్చర్ డిపార్ట్మెంట్
# సేవలు ప్రశంసనీయం

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:** టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్. ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నూతనంగా నియమితులైన గౌరవ పెద్దలు శ్రీ.కె.అశోక్ రెడ్డి, డైరెక్టర్, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ మరియు డిప్యూటీ డైరెక్టర్ (టెక్నికల్), గవర్నమెంట్ గార్డెన్స్ శ్రీ.బి.విజయ ప్రసాద్ గారిని సాదరంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సేవలు ప్రశంసనీయమని మరియు శ్రీ అశోక్ రెడ్డి గారి అధ్యక్షతన హార్టికల్చర్ డిపార్ట్మెంట్ రానున్న రోజుల్లో మెరుగైన సేవలు అందిస్తున్న ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్ మరియు సంయుక్త కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్, కేంద్ర సంఘ నాయకులు పర్వతాలు హార్టికల్చర్ యూనిట్ సభ్యులు యూసుఫ్ బిన్ అలీ దయాని, మొహమ్మద్ మోయిన్, అహమ్మద్ ఖాన్, మరియు సందీప్ పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన నాయకులు

**కథలాపూర్, వెలుతురు ఫిబ్రవరి 09:** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించగా వారికి ప్రథమ, ద్వితీయ మరియు ప్రోత్సాహక బహుమతులకు పలువురు నాయకులు సహాయ సహకారాలు అందజేయడం జరిగింది. వీరిలో మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, వాకిటి రాజారెడ్డి, మాజీ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు కొండా నవీన్,ఫాతిమా,బ్యాంకు మేనేజరు శ్రవణ్ కుమార్, గడ్డం చిన్నారెడ్డి,



ప్రేమ్ సాగర్, బెజ్జారపు శివరాం తదితరులు వాలీబాల్ టోర్నమెంట్ కు దాతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ఆంజనేయులు, వర్ధినేని నాగేశ్వర్ రావు,డా. కృష్ణ,వాలీబాల్ టీమ్ సభ్యులు అర్షద్,రాజేందర్,మహేందర్, వివేక్, సుబు, రాహుల్,శ్యామ్, రాజన్,శ్రీకాంత్, శ్రీను,శ్యామ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# మరొకసారి మోడీ సర్కార్‌ను గెలిపించండి...

## గావ్ చలో, బస్తీ చలో ప్రచారంలో బిజెపి నాయకులు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** గావ్ చలో, బస్తి చలో. (పల్లెకు పోదాం-వార్డుకు పోదాం) కార్యక్రమంలో భాగంగా, మునుగోడు నియోజకవర్గం పరిధిలోని, సంస్థాన్ నారాయణపురం మండలంలో జరిగినది. పరిధిలోని గ్రామ ప్రజలను, వ్యాపారులను కలిసి మరొకసారి మోడీ సర్కారును గెలిపించాలని, వాల్ రైటింగ్ రాసి, ఇంటింటికి ప్రచారం, కరపత్రములు పంచడం జరిగింది, ఈ కార్యక్రమంలో, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీ దోనూరి వీర రెడ్డి , మాజీ సర్పంచ్, బచ్చనగోని దేవేందర్ యాదవ్, జిల్లా కార్యదర్శి, సూరపల్లి శివాజీ, మండల ఇన్చార్జి, వంగరి రఘు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి, సుర్విరాజు గౌడ్, మండల ఉపాధ్యక్షులు, గొల్లూరి యాదగిరి, సీనియర్ నాయకులు, వీరమల్ల జంగయ్య, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సురపల్లి జోహార్, బూతు అధ్యక్షులు, ఏలే అశోక్, చిలువేరు జంగయ్య, అచ్చిని ప్రవీణ్, గూడూరు మంజునాథరెడ్డి, మారసాని సాయి తదితరులు పాల్గొన్నారు.





# బీరంగూడ వెలుతురు ఫిబ్రవరి 09:

**అమీన్‌పూర్ మున్సిపాలిటీ బీరంగూడ లోని బీఆర్ఎస్ పార్టీ కి చెందిన సాయి వారి బృందంతో కలిసి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాములు గారి ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీ లో చేరారు.**

# అర్బన్ మొబిలిటీ కొత్త శకానికి నాంది పలుకుతోన్న"సరే చలో"

**హైదరాబాద్ ఫిబ్రవరి 9 (వెలుతురు):** మొబిలిటీ ఆన్ డిమాండ్ ప్లాట్‌ఫారమ్, ఇది అర్బన్ మొబిలిటీ యొక్క కొత్త శకానికి నాంది పలుకుతోంది.

"సరే చలో," అగ్రిగేటర్ పాత్రకు బదులుగా మ్యాచ్ మేకర్ పాత్రను పోషించడం ద్వారా, డ్రైవర్-రైడర్ మొత్తం నిశ్చితార్థాన్ని సులభతరం చేయడంతో పాటు వినియోగదారు-స్నేహపూర్వకత, సౌలభ్యం, స్థోమత మరియు వినియోగదారు-సంతృప్తికి ప్రాధాన్యతనిస్తుంది. మరియు రైడ్ హెయిలింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో కనిపించే భారీ కమీషన్లకు బదులుగా మ్యాచ్ మేకింగ్ ఫీజుగా రూ.5/- మాత్రమే వసూలు చేస్తుంది.




"ఓకే చలో" గూగుల్ ప్లే స్టోర్ మరియు ఐఎస్ఓ యాప్ స్టోర్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. ఇప్పటికే 3 దాటింది.పోస్టిలియన్ మొబిలిటీ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ ఉదయ భాస్కర్ వొరుగంటి "ఓకే చలో" ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, "ఓకే చలో 2 సంవత్సరాల కృషికి పరాకాష్ట. మేము ప్రపంచవ్యాప్తంగా ఉన్న అర్బన్ మొబిలిటీ ప్లాట్‌ఫారమ్‌లను అధ్యయనం చేయడానికి మంచి సమయాన్ని వెచ్చించాము మరియు వివిధ డ్రైవర్ యూనియన్ ప్రతినిధులతో వారి దృష్టికోణం నుండి సమస్యలు మరియు సవాళ్లను అర్థం చేసుకోవడానికి క్రమానుగతంగా విస్తృతమైన చర్చలు జరుపుతున్నాము. "సరే చలో"లో మేము డ్రైవర్ మరియు రైడర్ ఇద్దరినీ దగ్గర ఉంచేలా చూసుకున్నామని తెలిపారు.



**బీరంగూడ వెలుతురు ఫిబ్రవరి 09:** బీరంగూడ బాలాజీ గార్డెన్స్‌లో ISTA సంస్థ – కృష్ణవేణి క్యాంపస్ వారు ఘనంగా నిర్వహించిన ఫేర్వెల్ సెలెబ్రేషన్స్ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్

# హరీశ్‌రావు .. అగ్గిపెట్టె ముచ్చట...

**హైదరాబాద్ ఫిబ్రవరి 9 (వెలుతురు):** శాసనసభలో పదేపదే బీఆర్ఎస్ నాయకత్వాన్ని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు. అది సరికాదని హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.ఏదన్నా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు సీఎం. నాడు అమరవీరులకు కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించలేదు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించలేదు. కాంగ్రెసోళ్లు అమరవీరుల పాడే మోసినోళ్లు కాదు. తుపాకులతో ఉద్యమకారులను బెదిరించిన మీకు తెలంగాణ పోరాటం, అమరవీరులకు గురించి తెలుస్తదని అనుకోను. ఇక అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాగా ఈ అగ్గిపెట్టె ముచ్చట మాట్లాడటం బంద్ చేయండి. తమను కించపరిచి, రాజకీయంగా విమర్శిస్తాం అనుకుంటే.. అది మీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని హరీశ్‌రావు అన్నారు.ఎస్-ఎల్‌బీసీ విషయంలో సభను తప్పుదోవ పట్టించారు సీఎం రేవంత్ రెడ్డి. పదేండ్లలో కిలోమీటర్ తవ్వారు అని మొన్న ప్రెస్‌మీట్‌లో రేవంత్ చెప్పారు. ఈ పదేండ్లలో కిలోమీటరున్నర తవ్వారు అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కిలోమీటర్లు తవ్వినట్లు హరీశ్‌రావు గుర్తు చేశారు. దీన్ని సీఎం కరెక్షన్ చేసుకోవాలి. ఇంకోసారి మాట్లాడేప్పుడు అవగాహనతో మాట్లాడాలని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు.నాగార్జున సాగర్ విషయంలో కూడా సీఎం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. శ్రీశైలం ఏపీ ప్రభుత్వం కంట్రోల్‌లో, నాగార్జున సాగర్‌ను తెలంగాణ ప్రభుత్వం కంట్రోల్‌లో ఇచ్చారు. ఎన్నికలు జరిగే సమయంలో సాగర్‌ను ఏపీ కంట్రోల్‌లోకి తీసుకుంది. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సీఆర్పీఎఫ్ భద్రతలో సాగర్ ఉంది. శ్రీశైలం కూడా ఏపీ హయాంలో ఉంది. సాగర్‌ను తెలంగాణ ఆధీనంలోకి తీసుకునేందుకు కృషి చేయాలి. దీనికోసం సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.



# లోక్‌సభ ఎన్నికల్లో రిజిస్టర్డ్ ఓటర్ల సంఖ్య 96.88 కోట్లు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 9(వెలుతురు):** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఏదో సమయంలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడవచ్చని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అర్హులైన ఓటర్ల సంఖ్యను ఎన్నికల కమిషన్ శుక్రవారంనాడు ప్రకటించింది. ఓటింగ్‌కు సుమారు 97 కోట్ల (96.88 కోట్లు) మంది అర్హులని తెలిపింది. 18 నుంచి 29 ఏళ్ల లోపు వయసున్న 2 కోట్ల మందికి పైగా యువ ఓటర్లను జాబితాలో చేర్చినట్టు వెల్లడించింది. 2019 లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ఈసారి రిజిస్టర్ అయిన ఓటర్ల సంఖ్య 6 శాతం పెరిగిందని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధికంగా 96.88 కోట్ల మంది ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. కాగా, ఏప్రిల్-మే నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.



# థర్డ్ ఫ్రంట్ ప్రణాళికలో విప్లవాత్మకమైన ప్రగతిశీల అభివృద్ధికర 10 చట్టాలు

**విజయవాడ ఫిబ్రవరి 9(వెలుతురు):** దేశ సమగ్రత సమభావం సత్వర సుస్థిర అభివృద్ధి నిర్మాణం కోసం, థర్డ్ ఫ్రంట్ ప్రణాళికలో విప్లవాత్మకమైన ప్రగతిశీల అభివృద్ధికర పదిచట్టాలను చేరుస్తున్నట్టు థర్డ్ ఫ్రంట్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు దేవరపల్లి మహేష్ తెలిపారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీయేఫ్రంట్ ని వ్యతిరేకించడానికో లేక ఇండియా ఫ్రంట్ ని విమర్శించడానికో థర్డ్ ఫ్రంట్ నిర్మాణం చేయలేదని ఆయన స్పష్టంచేశారు. ప్రజా ప్రయోజనాలు నెరవేర్చలేని ఎన్ని ఫ్రంట్లు ఉన్నా అవి నిరుపయోగ మేనని ఆయన అన్నారు.

మా థర్డ్ ఫ్రంట్ లో, ప్రజాప్రయోజనాల్ని నెరవేర్చడంతో పాటు ఇటు ప్రభుత్వ రంగాన్ని అటు ప్రైవేటు రంగాన్ని కూడా నూతన రాజకీయ ఆర్థిక విధానాలతోసమానంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్రాల అభివృద్ధి రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి ఎజెండా అని, నూతన రాజకీయ ఆర్థికవిధానాలు మా విధానాలని అన్నారు.

అన్నీ పార్టీలు ఫ్రంట్‌లు, ఉచితాలు పథకాలతో ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ ప్రజలసమగ్రత సుస్థిర అభివృద్ధి కోసం సమాజానికి ఎంతో ఆరోగ్యకరమైన పది చట్టాలను తీసుకొస్తున్నామని వాటిని ఆయన వివరించారు.వ్యవసాయ రంగ పెట్టుబడులు, వ్యవసాయ రంగం, కామన్ మార్కెట్, అసంఘటిత రంగానికి ప్రోత్సాహాలు సంఘటిత రంగానికి సేవలు ప్రభుత్వ ఉద్యోగులకు నిర్ణీత తేదీకి ఒకసారి జీతాలు పెంపు, క్యాస్ట్ ఫీలింగ్, విలేజ్ టు మండల్ స్థాయి విద్యా విధానం, వృద్ధులువికలాంగులు వితంతులు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు ఫ్యామిలీ డాక్టర్ సిస్టం, మద్యపాన ఉపశమన చట్టం, లోకల్ బాడీ ఎలక్షన్ల




ప్రణాళిక, ఆర్థిక సుస్థిరత సామాజిక అభివృద్ధి లాంటి మరికొన్న చట్టాలు పెరిగే అవకాశం ఉందని వాటిని కూడా ఇందులో చేర్చుతామనిఆయన తెలిపారు. ప్రజల్లోకి వెళ్లే ముందు ఈ 10 చట్టాలను, అనుభవజ్ఞులైన మేధావులతో బహిరంగంగా చర్చించి, అప్పుడు కలిసివచ్చే పార్టీలను కలుపుకొని ప్రజాక్షేత్రం లోకి వెళతామని ఆయన తెలిపారు.

అప్పటివరకు ఈ థర్డ్ ఫ్రంట్ లోకి ఏ పార్టీల్నితీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టాలను విశ్లేషించడానికి సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో అనుభవజ్ఞులైనటువంటి,డాక్టర్ జయప్రకాష్ నారాయణ, ప్రొఫెసర్ నాగేశ్వర్, కత్తి పద్మారావు, జేడీ లక్ష్మీ నారాయణ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,తెలకపల్లి రవి లాంటి సామాజిక విశ్లేషకులు మరి కొంతమందిని ఒకే వేదిక మీదకి ఆహ్వానించి ఈ చట్టాలపై చర్చిస్తామనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో, లాల్ భీమ్ నేత కొప్పుల విజయబాబు, ఐపిసి నందమూరి ప్రసాద్, ఐపిసి కే.రమేష్,తోట సంఘమేశ్వరరావు కమ్యూనిస్ట్, కోండా సంజయ్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ త్రైమాసికంలో 43% పెరిగిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లాభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (వెలుతురు):** అత్యధిక అమ్మకాలు మరియు నూతన భాగస్వామ్యాలతో, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అక్టోబర్ నుండి డిసెంబర్ 2023 మూడవ త్రైమాసికంలో పన్ను తర్వాత (పిఏటి) 50 కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించినట్లు ప్రకటించింది, ఇది ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంతో పోలిస్తే 43% పెరిగింది. గ్రూప్ బిజినెస్ కంపెనీ ప్రీమియం గత ఏడాది ఇదే కాలానికి 324 కోట్ల రూపాయలు ఉండగా, ఈ ఏడాది Q3FY24 వరకు రెట్టింపు పెరిగి 693 కోట్ల రూపాయలకు చేరుకుంది. శ్రీరామ్ లైఫ్ Q3FY23 PAT 31 కోట్లు గా ఉంది.బీమా సంస్థ తన మూడవ త్రైమాసికంలో వ్యక్తిగత కొత్త వ్యాపార ప్రీమియం ఆదాయాన్ని 237 కోట్ల రూపాయలుగా నివేదించింది,ఇ3ఖీ24 లో మొత్తం ప్రీమియం ఆదాయాన్ని 842 కోట్ల రూపాయలకు పెంచింది. అమ్మకాలలో వైవిధ్యం మరియు కొత్త కార్పొరేట్ భాగస్వామ్యాలతో ఉత్సాహంగా, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉత్తర, పశ్చిమ మరియు ఈశాన్య భారతదేశంలోని కొత్త మార్కెట్లలోకి ప్రవేశించింది.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి %ఢ% సిఇఒ కాస్పారస్ జె క్రోమ్హౌట్ మాట్లాడుతూ, "మా త్రైమాసిక ఫలితాలు, గ్రామీణ కుటుంబాలకు సమగ్ర జీవిత రక్షణ కల్పించడం ద్వారా వారి పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయి. శ్రీరామ్ లైఫ్ గ్రామీణ విభాగంలో, ఏ కుటుంబం కూడా వెనుకబడకుండా ఉండటానికి వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మా ఆర్థిక ఉత్పత్తులను పంపిణీ చేయడంపై మేము దృష్టి పెడతాము. మా పాలసీదారులు ఎక్కడ నివసించినా, సర్వీస్ డెలివరీకి ఎలాంటి అంతరాయం లేని విధంగా మార్చడానికి మేము ముందుకు నడుస్తాము. క్లెయిమ్ సెటిల్మెంట్ దిశగా మా ప్రయత్నాలు కూడా అదే నిబద్ధతను ప్రతిధ్వనిస్తాయి. స్థానిక భాషలలో మరియు ప్లాట్ఫారమ్లలో కస్టమర్ కేర్ సేవలను బలోపేతం చేయడానికి మేము అంకితభావంతో ఉన్నాము, తద్వారా మేము పరిశ్రమలో ఉత్తమ పద్ధతుల్లో అగ్రస్థానంలో ఉన్నామని" అన్నారు.శ్రీరామ్ గ్రూప్ మరియు ఆఫ్రికాకు చెందిన సన్లం గ్రూప్ ప్రోత్సహించిన శ్రీరామ్ లైఫ్ గ్రామీణ మరియు మధ్య-ఆదాయ విభాగానికి సేవలు అందిస్తుంది, ఇక్కడ దాని వినియోగదారులు ఎక్కువగా మొదటిసారి బీమా కొనుగోలుదారులు. Q3FY24 లో మాత్రమే, కంపెనీ 1,27,115 పాలసీలను అందజేసింది, ఇది గత త్రైమాసికంతో పోలిస్తే 45% పెరుగుదల మరియు వ్యక్తిగత మరియు సమూహ పాలసీలలో 12,330 క్లెయిమ్లను పరిష్కరించింది. కంపెనీ సాల్వెన్సీ రేషియో 1.95 గా ఉంది.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క వ్యక్తిగత మరియు సమూహ పాలసీల పునరుద్ధరణ ప్రీమియంలు గత త్రైమాసికంలో 374 కోట్ల రూపాయలతో పోలిస్తే 427 కోట్ల రూపాయలుగా ఉంది. ఇది తన వ్యాపారంలో 44% గ్రామీణ విభాగం నుండి సగటు టికెట్ పరిమాణం సుమారు రూ 20,000. కంపెనీ తన విస్తృతమైన అమ్మకాల నెట్వర్క్ ద్వారా వేగంగా వృద్ధి చెందాలని చూస్తోంది. అదనంగా, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ను తెలంగాణకు ప్రధాన జీవిత బీమా సంస్థగా ఐఆర్డిఎఐ నియమించింది. జీవిత బీమా అవగాహనను వ్యాప్తి చేయడం మరియు కుటుంబాలను బీమా యొక్క భద్రతా వలయంలోకి తీసుకురావడం యొక్క ప్రాముఖ్యతపై భాగస్వామ్య కంపెనీలతో కలిసి కంపెనీ తెలంగాణలో అనేక ప్రచారాలను ప్రారంభించింది. FY23 లో, కంపెనీ 156 కోట్ల రూపాయల విలువైన లాభాలను నివేదించింది, ఇది FY22 లో 3 కోట్ల రూపాయల నుండి బాగా పెరిగింది. FY23 కోసం దాని క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 97.4% వద్ద ఉంది, పూర్తి డాక్యుమెంట్ సమర్పణ సమయం నుండి 12 గంటలలోపు దర్యాప్తు చేయని క్లెయిమ్లు పరిష్కరించబడ్డాయి.

# ప్రధానిగా ఒక్కసారి కూడా పార్లమెంట్‌కు వెళ్లని చరణ్ సింగ్..

**న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 9(వెలుతురు):** రైతు దూత.. దేశ ఐదవ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌ను భారతరత్నతో భారత ప్రభుత్వం గౌరవించింది. ప్రధాని మోదీ స్వయంగా ఈ విషయాన్ని ప్రకటించారు. జూలై 28, 1979 నుంచి జనవరి 14, 1980 మధ్యకాలంలో దేశ ప్రధానమంత్రిగా సేవలు అందించిన ఆయన జీవిత విశేషాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ఆయన రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలో కూడా పాల్గొన్నారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించారు. 'భారతీయ రైతుల ఛాంపియన్'గా ఆయన విశిష్ట గౌరవం పొందారు. ఒక్కసారి కూడా పార్లమెంట్‌కు హాజరుకాని ఏకైక ప్రధానమంత్రిగా చౌదరి చరణ్ సింగ్ రికార్డులకు ఎక్కారు.చౌదరి చరణ్ సింగ్ 1902లో ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో జన్మించారు. 1937లో చప్రౌలీ నుంచి తొలిసారి ఉత్తరప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1946, 1952, 1962, 1967లలోనూ విజయాలు సాధించారు. ఉత్తరప్రదేశ్ సీఎంగా రెండుసార్లు బాధ్యతలు నిర్వర్తించారు.



1967లో తొలిసారి, 1970లో రెండవసారి ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. 1980లో ఆయన 'లోక్‌దల్ పార్టీ' స్థాపించారు. స్వాతంత్ర్య సమరయోధుడైన చౌదరి చరణ్ సింగ్ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. మహాత్మా గాంధీ సూచించిన అహింసాయుత మార్గాన్ని ఎంచుకొని చురుగ్గా స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. కాగా చౌదరి చరణ్ సింగ్ తండ్రి, తాతయ్యలు కూడా దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు.మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యయిక పరిస్థితికి వ్యతిరేకంగా ఉద్యమించిన నాయకులు 'జనతా పార్టీ'గా ఏర్పడి పోటీ చేసి అధికారంలోకి వచ్చారు. అయితే వ్యక్తిగత ప్రతిష్ఠ, అహంభావాల కారణంగా కలిసి ఉండలేకపోయారు. ఆ పరిస్థితుల్లో చౌదరి చరణ్ సింగ్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని రాష్ట్రపతికి ఇందిరా గాంధీ లేఖ రాశారు. దీంతో రాష్ట్రపతి ఆహ్వానంతో చౌదరి చరణ్ సింగ్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అయితే తన డిమాండ్‌కు అంగీకరించకపోవడంతో ఇందిరా గాంధీ కాంగ్రెస్ మద్దతును ఉపసంహరించుకున్నారు. దీంతో ఒక్కసారి కూడా పార్లమెంట్‌కు వెళ్లని ప్రధానమంత్రిగా చౌదరి చరణ్ సింగ్ చరిత్ర సృష్టించారు.

# వారి కృషి జాతి మరవలేనిది..

**భారతరత్న ప్రకటన సందర్భంగా ప్రధాని మోదీ ట్వీట్..**



**న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 9(వెలుతురు):**
భారతదేశ మాజీ ప్రధానులు పీవీ.నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్‌లతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అవార్డును ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. భారతదేశ ఐదో ప్రధానిగా పనిచేసిన దివంగత చౌదరి చరణ్ సింగ్ రైతుల సంక్షేమం కోసం చేసిన అచంచలమైన అంకితభావానికి మరణానంతరం భారతరత్నతో సత్కరించుకున్నామన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత హోం మంత్రిగా పని చేసిన చరణ్ సింగ్ రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా చేసిన ప్రతిఘటన, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత దేశానికి స్ఫూర్తినిచ్చేవిగా నిలిచాయి. దేశానికి ఆయన చేసిన సాటిలేని సేవలను గౌరవించడం ప్రభుత్వానికి దక్కిన అదృష్టం అని ప్రధాని మోదీ కొనియాడారు.



**పీవీ నరసింహారావు..**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్నతో సత్కరించడం ఆనందంగా ఉంది. ప్రముఖ పండితుడు, రాజకీయవేత్త అయిన నరసింహారావు వివిధ హోదాలలో విస్తృత సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంటు, అసెంబ్లీ సభ్యునిగా ఎన్నో ఏళ్లుగా ఆయన విశేష కృషి చేశారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో, దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేయడంలో దూరదృష్టి గల నాయకత్వం కీలక పాత్ర పోషించింది. నరసింహారావు ప్రధానిగా పనిచేసిన కాలం ఆర్థికాభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

**ఎంఎస్ స్వామినాథన్..**

హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇస్తున్నట్లు ప్రకటించారు.

దేశానికి చేసిన విశేష కృషికి గానూ భారతరత్న ఇవ్వడం సంతోషకరమైన విషయమని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సంక్షేమానికి వ్యవసాయం, రైతులు మూలస్తంభాలు. దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు వ్యవసాయంలో తీసుకువచ్చిన మార్పులు పెనుమార్పులు తీసుకువచ్చాయి.

భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించే దిశగా చాలా ప్రయత్నాలు చేశారు. ఒక ఆవిష్కర్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించారు. ఆయన ముందుచూపు వ్యవసాయ రూపరేఖలు మార్చడమే కాకుండా ఆహార భద్రతకు హామీ ఇచ్చిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

---

TS LAWCET

**టీఎస్ లాసెట్ -2024 షెడ్యూల్ విడుదల..**

# జూన్ 3న రాతపరీక్ష

**హైదరాబాద్ ఫిబ్రవరి 9 (వెలుతురు):** ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ లాసెట్, పీజీలాసెట్ నోటిఫికేషన్‌కు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 28న నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బీ విజయలక్ష్మీ వెల్లడించారు.మార్చి 1 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఏప్రిల్ 15. ఆలస్య రుసుంతో మే 25 వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. ఇక జూన్ 3వ తేదీన కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్ష నిర్వహించనున్నారు. మూడేండ్ల ఎల్ఎల్‌బీ కోర్సుకు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఐదేండ్ల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాత పరీక్ష నిర్వహించనున్నారు.

# 10న పార్లమెంటులో కీలక అంశాలపై చర్చ

**పార్టీ సభ్యులకు విప్ జారీ చేసిన బీజేపీ**

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (వెలుతురు):** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు శనివారంతో ముగియనున్న నేపథ్యంలో తమ పార్టీ సభ్యులకు బీజేపీ శుక్రవారంనాడు విప్ జారీ చేసింది. పార్లమెంటులో కీలక అంశాలపై చర్చ ఉన్నందున 10వ తేదీన ఎంపీలంతా తప్పనిసరిగా ఉభయ సభలకు హాజరుకావాలంటూ మూడు లైన్ల విప్‌లో కోరింది."ఫిబ్రవరి 10వ తేదీన



లోక్‌సభ, రాజ్యసభలో కొన్ని కీలక అంశాలను చర్చకు తెచ్చి, వాటిని ఆమోదించడం జరుగుతుంది. ఈ విషయాన్ని పార్టీ ఎంపీలందరికీ తెలియజేస్తున్నాం. ఉభయసభల సభ్యులు తప్పని సరిగా హాజరై ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరుతున్నాం" అని లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు వేర్వేరుగా జారీ చేసిన విప్‌లో ఆ పార్టీ పేర్కొంది.కాగా, ఇప్పటికే సుమారు 60 పేజీల శ్వేతపత్రాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టారు. 2004 నుంచి యూపీఏ ప్రభుత్వం సంస్కరణలు గాలికి వదిలేసిందని, దేశ పటిష్ఠత కోసం గత బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వేసిన కృషిని కొనసాగించడంలో విఫలమైందని ఆ శ్వేతపత్రంలో తప్పుపట్టింది. రక్షణరంగంలో కుంభకోణాలు చోటుచేసుకున్నాయని, రక్షణ సన్నద్ధతపై రాజీపడ్డారని, ఆయుధాల సేకరణలో జాప్యం జరిగిందని యూపీఏ పాలనను ఎండగట్టింది. బొగ్గు కుంభకోణాన్ని ప్రస్తావిస్తూ పక్షపాతవైఖరితో కోల్ బ్లాక్ కేటాయింపులు జరిగాయని శ్వేతపత్రం ఆరోపించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 9వ తేదీతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగియాల్సి ఉండగా, ఒకరోజు అదనంగా (10వ తేదీ వరకూ) సమావేశాలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ పొడిగించింది.

# రానున్న పార్లమెంటు ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ శశాంక**

**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు):**
శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్.ఎస్.ఆర్ - 2024 తుది ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ శశాంక గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్ - 2024 కార్యక్రమంలో భాగంగా జనవరి 22 వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తుది ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎనిమిది జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 35 లక్షల 91 వెయ్యి 987 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. తుది ఓటరు జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని బూత్ లెవెల్ అధికారుల వద్ద, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించే తహశీల్దార్



కార్యాలయాలలో, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్ జాబితా లిస్ట్‌ను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకోవచ్చని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటర్ జాబితా లిస్ట్ ను అందజేస్తామని అన్నారు. గుర్తింపు లేని రాజకీయ పార్టీల వారు ఓటర్ జాబితా లిస్ట్ కొరకు ఖర్చు భరించవలసి వస్తుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో check your vote campaign ఉంటుందని తెలియ జేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించుకోవాలన్నారు.

ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సీఐడీ ఛార్జిషీట్‌ను తిరస్కరించిన ఏసీబీ కోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 9(వెలుతురు):** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సీఐడీ వేసిన ఛార్జిషీట్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. సీఐడీ అధికారులు గురువారం ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఈ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేష్, రాజశేఖర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహా మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అయితే శుక్రవారం ఈ కేసుపై జరిగిన విచారణలో సీఐడీ చార్జ్‌షీట్‌ను కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. చార్జిషీట్ వేయాలంటే సెక్షన్ 19 ప్రకారం అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.

## బీఆర్ఎస్, బీజేపీ స్నేహంపై అసెంబ్లీలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

### కేటీఆర్‌ను సీఎం చేసేందుకే కేసీఆర్.. ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు వెళ్లారు

**హైదరాబాద్ ఫిబ్రవరి 9 (వెలుతురు):** కేటీఆర్‌ను సీఎం చేసేందుకే కేసీఆర్.. ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు వెళ్లారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ స్నేహంపై అసెంబ్లీలో శుక్రవారం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సొంత పార్టీ నేతలకు కూడా ముఖ్యమైన విషయాలు చెప్పరన్నారు. బీఆర్ఎస్ నేతలకు అనుమానం ఉంటే.. తన దగ్గరకు వచ్చి కలిస్తే అన్ని వివరిస్తానని తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉండగా కొంతమంది మంత్రులు అవిశ్వాసం ప్రకటించి.. కేటీఆర్‌ను సీఎం



చేయాలని చూశారన్నారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక కేసీఆర్ మోదీ దగ్గరకు వెళ్లి కేటీఆర్‌ను సీఎం చేస్తానని, అందుకు అనుమతి ఇవ్వాలని ప్రధానిని కోరారని తెలిపారు. ఈ విషయాన్ని మోదీనే స్వయంగా వెల్లడించారని గుర్తు చేశారు. మోదీ తీసుకువచ్చిన చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ శాసనమండలిలో తీవ్ర గందరగోళం నెలకొంది. శాసనమండలి సభ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని.. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. సభా మర్యాదలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి.. సభ్యుల గురించి అగౌరవంగా మాట్లాడటం సరికాదన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు పోడియంలోకి దూసుకెళ్లి ఆందోళన చేశారు. దీంతో సభను శాసనమండలి చైర్మన్ పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను పరిశీలించిన రాష్ట్ర అదనపు ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్ గౌతమ్.

**మేడ్చల్ మల్కాజ్గిరి, వెలుతురు):**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను పరిశీలించిన రాష్ట్ర అదనపు ఎలక్ట్రోరల్





ఆఫీసర్ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్ గౌతమ్.

త్వరలో రాబోతున్న పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ లో రాష్ట్ర అదనపు ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి కలెక్టరేట్ లో జరుగుతున్నా ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు.

అనంతరం ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా ఢిల్లీ నుండి వచ్చినఎన్నికల పరిశీలకులు నవీన్ దుద్ది, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లో జరుగుతున్నా ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈవీఎం, వివి ఫ్యాట్, బ్యాలెట్ బాక్స్ ల పనితీరు ను ECIL ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా పలు రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎన్నికల పరిశీలకులు కలిశారు.

ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ. హరిప్రియ, తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి...

### కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో దైవ దర్శనం కల్పించడంలో సామాన్య ప్రజలకు పెద్దపీట - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్.

### ఆన్లైన్లో టిక్కెట్ల ద్వారా రామలింగేశ్వరస్వామి దర్శన సౌకర్యం

**కీసర (వెలుతురు):**
మహాశివరాత్రి సందర్భంగా మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి) శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్అన్నారు.
శుక్రవారం శామీర్పేటలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్, మల్కాజ్గిరి డి సి పి పద్మజతో కలిసి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు.
కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు %హీూ=జు౧% 6వ తేదీ నుంచి %హీూ=జు౧% 11వ తేదీ వరకు జరిగే జాతర జరుగుతుందని, %హీూ=జు౧% 8న మహాశివరాత్రి పండగ ఉంటుందని తెలిపారు
దైవ దర్శనానికి ఏర్పాటు చేసే 6 క్యూ లైన్ లలో మూడు క్యూ లైన్ లను సామాన్య భక్తులకుఏర్పాటు చేసి వారికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ ఆలయ అధికారులను ఆదేశించారు. శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్లైన్ లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు, నిత్యావసరాలు కావలసిన నీటి ని సరఫరా చేయాలనీ మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు.
24 గంటలు పరిశుద్ధ కార్మికులతో దేవాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతమంతా పరిశుభ్రాంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా తగిన రీతిలో బారికేడింగ్ ఏర్పాటు



చేయాలనీ ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు. స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి అవసరమైన చోట మరుగుదొడ్ల మరమత్తులు, లేని చోట తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయంగా విద్యుత సరఫరా చేసి రహదారి వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. కొలను దగ్గర గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు.
24 గంటల పాటు అంబులెన్సులతో కూడిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎం అండ్తీ హెచ్ ఓ ను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ప్రాంతాల నుండి బస్సులను ఏర్పాటు చేయాలనీ ఆర్టీసీ అధికారులను సూచించారు. వయోవృద్ధులు, దివ్యంగులకు ఇబ్బంది కలుగకుండా వై జంక్షన్ నుండి దేవాలయం వరకు ఆటోలను, షెటిల్ బస్సులను ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడే సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పొలిసు శాఖ వారు తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయం తో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో అగ్ని మాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.
ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ, ఆర్డీఓ రాజేష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ తాటకం నాగలింగం, ఆలయ ఈ ఓ నరేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు నోటు కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలి

### సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి పిటిషన్ దాఖలు

### తెలంగాణ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి ధర్మాసనం నోటీసులు

**హైదరాబాద్ ఫిబ్రవరి 9(వెలుతురు):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్ నుంచి కేసు విచారణ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు మార్చాలని ట్రాన్ఫర్ పిటిషన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది. కేసు విచారణను భోపాల్‌కు బదిలీ చేయాలన్న వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి, ఇతర ప్రతివాదులకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది.



సీఎం, హోం మంత్రిగా ఒకరే బాధ్యతలు నిర్వహిస్తున్నారని వెంటనే ట్రయల్ కూడా మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు ట్రయల్ మొదలైతే విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పిటిషనర్ జగదీష్ రెడ్డి తరపు న్యాయవాది మోహిత్ రావు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఒకవేళ ట్రయల్‌పై అలాంటి ప్రభావం ఉందనుకుంటే తాము ఎలా చూస్తూ ఉంటామని జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో ట్రయల్‌ని నిలుపుదల చేస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా పిటీషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిపై 88 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు.

### స్పందన ఎలా ఉంటుందో..?

కాంగ్రెస్ అధికారం చేపట్టిన 100 రోజుల్లో గత ప్రభుత్వం చెప్పినట్లు విన్న పోలీసు అధికారులందరిని నగ్నంగా పరేడ్ చేస్తా అని గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలను కూడా ధర్మాసనంకు పిటిషనర్ అందజేశారు. పిటిషనర్ వాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యక్తిగతంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు నాలుగు వారాల్లో స్పందించాలని అందులో పేర్కొంది. అయితే.. రేవంత్, తెలంగాణ ప్రభుత్వం ఈ నోటీసులను ఎలా తీసుకుంటుంది..? స్పందన తర్వాత ఏం జరగబోతోంది..? అనే దానిపై కాంగ్రెస్ శ్రేణుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## బీసీలకు బడ్జెట్లో 20 వేలకోట్లు కేటాయించాలి

### బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్

**హైదరాబాద్ ఫిబ్రవరి 9 (వెలుతురు):**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే 2024 బడ్జెట్లో బీసీల బడ్జెట్ను 20 వేల కోట్లకు పెంచాలని బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి వేదికగా రాబోయే 5 ఏళ్లలో బీసీలకు లక్ష కోట్లను కేటాయిస్తామన్న కాంగ్రెస్ తమ హామీ మేరకు ఈ బడ్జెట్లో బీసీ సంక్షేమానికి 20వేల కోట్లను కేటాయించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు కేటాయించిన 5600 కోట్ల బడ్జెట్ను అధిగమించి చరిత్రలో నిలిచిపోయేలా బడ్జెట్ను ప్రవేశపెట్టాలని ఆకాంక్షించారు. అల్పాదాయ వర్గాలు , బలహీన వర్గాలను ఆర్థికంగా పరిపుష్టి గావించడానికి నిచ్చెనగా ఉపయోగపడే విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరారు .. 2014 నుండి బడ్జెట్లో విద్యకు కేటాయిస్తున్న నిధులు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయని ఆరోపించారు.. 2014-15 బడ్జెట్లో విద్యకు



10.89 శాతం నిధులను కేటాయించగా ఈ నిధుల శాతము 2022- 23 వచ్చేసరికి 6.24 శాతానికి చేరిన విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. ఉన్నత విద్యకు నిధుల కేటాయింపు జరగకపోవడంతోబాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు గత ప్రభుత్వం తెరలేపిందని తద్వారా బీసీలు ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో తమ రిజర్వేషన్లను కోల్పోయారని ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సమీకృత బీసీ గిరిజన మైనారిటీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలకు భవనాలను ఏర్పాటు చేస్తామన్న దృష్ట్యా వాటికి అవసరమైన వ్యయాన్ని ఈ బడ్జెట్ లోనే కేటాయించాలన్నారు.. పేద మధ్య తరగతులకు అవసరమైన పారిశ్రామిక రంగం,యువతకు అవసరమైన స్వయం ఉపాధి, మహిళలకు ఉపయోగపడేలా సహకార రంగ గృహవసతుల కల్పన, సామాన్య ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్య రంగాలకు, బడ్జెట్లో అధిక నిధులను కేటాయించి పేదవారికి ప్రభుత్వం అండగా నిలవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి దాసు సురేశ్ నివేదించారు.

## మోదీ ప్రభుత్వం ఏపీకి తరతరాలుగా తీరని అన్యాయం చేసింది

### కాంగ్రెస్ సీనియర్ నేత, కేవీపీ రామచంద్ర రావు

**విజయవాడ ఫిబ్రవరి 9(వెలుతురు):** మోదీ ప్రభుత్వం ఏపీకు తరతరాలుగా తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ, కేవీపీ రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ.. ఏపీకు పదేళ్ల ప్రత్యేక హోదా ఇస్తామన్నారని.. ఆ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి తాను పోరాడానని తెలిపారు. మోదీ అమరావతికి పవిత్ర జలాలకు బదులు కలుషిత జలాలు తీసుకొచ్చినట్లుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎవరూ ఏపీకి రాజధాని లేదని మోదీని



ప్రశ్నించింది లేదని కేవీపీ రామచంద్ర రావు చెప్పారు.బీజేపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. అన్ని రాష్ట్రాలల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారని.. కానీ ఈడీ, ఇన్ కం టాక్స్, మోదీ దృష్టిలో ఏపీ క్లీన్‌గా ఉందని అన్నారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలకు మోదీ అంగీకరించరని దెప్పిపొడిచారు. మోదీ సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయగలదా..? అని కేవీపీ రామచంద్ర రావు ప్రశ్నించారు.



## ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత రెవెన్యూ అధికారులదే..!

**- జిల్లా కలెక్టర్ శశాంక**

**రంగారెడ్డి జిల్లా,(వెలుతురు):**
శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత రెవెన్యూ అధికారుల పైన ఉందని అన్నారు. ఆర్డీఓ, మండల కార్యాలయాల్లో ప్రభుత్వ భూములను రికార్డులను పరిశీలించి భూకబ్జాలకు గురికాకుండా చూడాలని అన్నారు. విద్య సంస్థలకు, పరిశ్రమలకు, హెచ్ఎమ్ డిఏ కు, ఇతర అవసరాలకు కేటాయించబడిన ప్రభుత్వ భూముల రికార్డులను సమర్పించాలని సూచించారు. జిల్లాలోని చెరువులు కబ్జాలకు గురికాకుండా ఎఫ్.టి.ఐలను గుర్తించాలని తెలిపారు. అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలు జరగకుండా గట్టి నివారణ చర్యలు చేపట్టాలని తహశీల్దారులను ఆదేశించారు. ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మండల అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను నమోదు చేయుటకు ప్రజావాణి రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్ లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు, తహశీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ క్యాంటీన్‌లో ఎంపీలు ప్రధాని మోడీతో కలిసి లంచ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి9,(వెలుతురు):**
పార్లమెంట్ క్యాంటీన్‌లో ఎంపీలతో కలిసి ప్రధాని నరేంద్రమోడీ లంచ్ చేశారు. సడెన్‌గా ప్రధాని తమతో లంచ్ చేయడంతో సదరు ఎంపీలు షాకయ్యారు. శుక్రవారం తన తోటి పార్లమెంట్ సభ్యులతో కలిసి ప్రధాని భోజనం చేశారు. పలు పార్టీలకు చెందిన మొత్తం 8 మంది ఎంపీలను



ప్రధాని లంచ్‌కి ఆహ్వానించారు. పార్లమెంట్ క్యాంటీన్‌లో తనతో కలిసి భోజనానికి రావాల్సిందిగా ప్రధాని వారిని అడిగారు. "మిమ్మల్ని నేను అస్సలు శిక్షించను, నాతో రండి" అని ఎంపీలతో ప్రధాని చమత్కరించినట్లు సమాచారం. శాఖాహార భోజనంలో రైస్, దాల్, ఖిచ్డీ, టిల్ కా లడ్డూ వంటివి ఉన్నాయి. ప్రధానితో లంచ్ చేసిన వారిలో టీడీపీ నుంచి రామ్మోహన్ నాయుడు, బీఎస్పీ నుంచి రితేష్ పాండే, బీజేపీ పార్టీ నుంచి లడఖ్ ఎంపీ జమ్యాంగ్ నమ్గ్యాల్, హీనా గవిత్ కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, బీజేడీ నుంచి సస్మిత్ పాత్ర ఉన్నారు. 45 నిమిషాల పాటు ప్రధాని మోడీ ఎంపీలతో ముచ్చటించారు. ప్రధాని జీవనశైలి, షెడ్యూల్ గురించి ఎంపీలు అడిగారు. ఇది పూర్తిగా అసాధారణమని, ఎంపీల క్యాంటీలో ప్రధానిని కలవడం మంచి విషయమని లంచ్‌లో పాల్గొన్న ఒక ఎంపీ చెప్పారు. లంచ్ భేటీలో నవాజ్ షరీఫ్‌ని కలిసేందుకు పాకిస్తాన్ వెల్లడం, విదేశీ పర్యటనలు, స్టాచ్యు ఆఫ్ యూనిటీ మొదలైన వాటి గురించి ప్రధాని మాట్లాడారు. అబుదాబిలో నిర్మితమవుతున్న అతిపెద్ద హిందూ ఆలయం గురించి ఎంపీలకు వివరించారు. సమాచారం ప్రకారం.. ప్రధానితో లంచ్ గురించి ఎంపీలకు మధ్యాహ్నం సమాచారం వచ్చినట్లు తెలిసింది.

## అయోధ్య రాముడిని దర్శించుకున్న తొలి విదేశీ నేతగా ఫిజీ డిప్యూటీ పీఎం

**ఉత్తర్‌ప్రదేశ్,ఫిబ్రవరి9,(వెలుతురు):**
అయోధ్య రామ మందిరాన్ని ఫిజీ దేశ ఉప ప్రధాని బిమన్ ప్రసాద్ గురువారం సందర్శించారు. అయోధ్య రాముడిని దర్శించుకున్న తొలి విదేశీ నేతగా ఫిజీ ప్రధాని నిలిచారు. గత నెల 22న అయోధ్యలో భవ్య రామ మందిరాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ఫిజీలో భారతీయ ప్రవాసులకు ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధి బృందానికి బియన్ ప్రసాద్ నాయకత్వం వహించారు. భారత్, ఫిజీ బంధం గురించి ఆయన మీడియా ముందు హైలెట్ చేశారు. బ్రిటీష్ వలస పాలనలో ఇండియా నుంచి ప్రజలు ఫిజీకి వెళ్లారని, భగవద్గీత-రామాయణం బోధనలను తీసుకెళ్లామని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన ప్రాణప్రతిష్ట వేడుకలు ఫిజీ దేశంలో కూడా అట్టహాసంగా జరిగాయని ఆయన వెల్లడించారు. విభిన్న మతపరమైన నేపథ్యాలు ఉన్నప్పటికీ ఫిజీలో దీపావళిని ఘనంగా జరుపుకుంటారు. ఆ రోజు దేశం మొత్తం ప్రభుత్వ సెలవుదినం. అయోధ్యను దర్శించుకోవడం ఉప ప్రధాని ప్రసాద్ ఒక విశేషంగా భావించారు. ఈ పర్యటన ద్వారా భారత్, ఫిజీ మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకున్నారు. భారత సంతతికి చెందిన ఫిజీ ప్రజల్లో ఎక్కువ మంది ఉత్తర్ ప్రదేశ్, బీహార్ నుంచే వలస వెళ్లారు. దీంతో తమకు అయోధ్యతో ప్రత్యేక సంబంధం ఉందని ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 10 వరకు ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. ఫిజీతో పాటు భారత సంతతి పౌరులు, హిందువులు ఎక్కువగా ఉన్న మారిషస్ కూడా అయోధ్య ప్రాణప్రతిష్ట రోజు సెలవు ప్రకటించింది.

## ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

**మళ్లీ బీజేపీతో ఆర్ఎల్డీ దోస్తీ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి9,(వెలుతురు):**
ప్రతిపక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీని అధికారం నుంచి దించేందుకు కాంగ్రెస్, ఆప్, టీఎంసీ, ఆర్జేడీ పలు పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడింది. అయితే, ప్రస్తుతం ఆ పార్టీ నుంచి ఒక్కొక్కరుగా బయటకు వెళ్తున్నారు. ఇప్పటికే, ఇండియా కూటమి రూపశిల్పిగా పేరున్న సీఎం నితీష్ కుమార్, ఆర్జేడీతో పొత్తును కాదని, ఇండియా కూటమికి గుడ్‌బై చెప్పి మళ్లీ బీజేపీతో దోస్తీ కట్టారు. ఇక టీఎంసీ చీఫ్, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కాంగ్రెస్‌తో పొత్తులేదని, చివరకు ఆ పార్టీ 40 స్థానాలైనా గెలుస్తుందా.? అంటూ విరుచుకుపడుతున్నారు. ఇక మమతా దారిలోనే ఆప్ కూడా నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమికి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తాకింది. జయంత్ చౌదరి ఆర్ఎల్‌డీ పార్టీ ఉత్తర్ ప్రదేశ్‌లో బీజేపీతో పొత్తుపెట్టుకుంది. సీట్ల ఒప్పందంలో భాగంగా.. ఆర్ఎల్‌డీ రెండు లోక్‌సభ స్థానాలైన బాగ్‌పత్, బిజ్నోర్‌లో పోటీ చేస్తుంది. రాజ్యసభ సీటు హామీ ఇచ్చింది. విలేకరులతో మాట్లాడిని జయంత్ చౌదరి.. దేశ ప్రజల నాడిని ప్రధాని నరేంద్రమోడీ అర్థం చేసుకున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ చేయలేనిది మోడీ దార్శనికత సాధించిందని కొనియాడారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో జయంత్ చౌదరి ఆర్ఎల్‌డీ ప్రభావం ఉంది. జాట్ కమ్యూనిటీలో ఈ పార్టీకి మంచి గుర్తింపు ఉంది. దీంతో ఆ ప్రాంతంలో పొత్తుతో బీజేపీ బలపడాలని భావిస్తోంది. మరోవైపు ఇండియా కూటమిలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ మధ్య సీట్ల పంపకాల విషయంలో లుకలుకలు సమసిపోవడం లేదు. జనవరి నెలలో ఆర్ఎల్‌డీకి అఖిలేష్ యాదవ్ ఏడు సీట్లు కేటాయిస్తామని చెప్పినప్పటికీ.. ఏయే సీట్లనే విషయంపై స్పష్టత ఇవ్వకపోవడంతో, బీజేపీతో పొత్తు కుదిరింది.

# మార్పు.. మార్పు అంటున్నారు

**కంచెలు తీసి 3వేల మంది పోలీసులను పెట్టారు**

**ఇదేనా మార్పంటే..?: ఎమ్మెల్యే పల్లా**

**హైదరాబాద్,ఫిబ్రవరి9,(వెలుతురు):**
మార్పుమార్పు అంటున్నారు.. వంద ఎకరాల అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములపై విద్యార్థులు ఆందోళన చేస్తే పోలీసులు కొట్టారుఇదేనా మార్పు అంటే అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రగతి భవన్ కంచెలు తీసి అసెంబ్లీ ముందు మాత్రం మూడు వేల మంది పోలీసులను పెట్టారు.ఇదేనా మార్పు ? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో రైతు ఆత్మ హత్యలు లేకుండే అని అన్నారు. రైతు భరోసా వెస్తం అన్నారురెండు లక్షల ఋణ మాఫీ ఒకే సారి చేస్తాం అన్నారు.. ఏమైంది ? అని ప్రశ్నించారు. కౌలు రైతుల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదన్నారు. రైతు భరోసా ఎందుకు ఇస్థలేరు? అని ప్రశ్నించారు. బెదిరిస్తున్నరు.. సీఎంను ప్రసన్నం చేసుకునేందుకు మంత్రుల తాపత్రయం పడుతున్నారని అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచండి.. అధాని నీ వద్దు అనుకుంటేసిఎం ఒప్పందాలు చేసుకుని వచ్చారని ఆరోపించారు. రాహుల్ గాంధీ అన్నట్టే అధని పెట్టుబడులు వద్దన్నారు. అదాని వస్తె తెలంగాణ ప్రగతి ఆగిపోతుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం ను నిలదీయాలినిధుల కోసం డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో లోపయికారి ఒప్పందం చేసుకుంటే తెలంగాణ సమాజం



సహించదన్నారు. కేసీఆర్ పోరాటం చేసిన తర్వాత తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదని స్పష్టం చేశారు. మేము తిట్టడం లేదు.. తెలంగాణ ఎలా వచ్చింది చెబుతున్నామన్నారు. ఆర్టీసి ఉద్యోగులు ధర్నా చేస్తా బీఆర్ఎస్ సర్కార్ అప్పుడు పట్టించుకోలేదని రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. గుర్తు చేశారు. 21 మంది ఆటో డ్రైవర్ లు ఆత్మ హత్యలు చేసుకున్నారు అని సభను తప్పు దారి పట్టిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఉచిత బస్సు ప్రయాణం వ్యతిరేకిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఫ్యూడల్స్ ఇవాళ ఆటోలలో వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో కార్మికులను అవమానిస్తున్నారని తెలిపారు. ఇంకా వాళ్ల అధికారంలో ఉన్నాం అనుకుంటున్నారని, మైండ్ సెట్ మార్చుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం ప్రాణం ఇచ్చిన వాళ్ళను పట్టించుకోలేదు వాళ్ళు అని మండిపడ్డారు. ఆటో వాళ్ళ గురించి మట్లాడుతున్నారు చాలన్ పేరుతో ఆటో వాళ్ళను వేధించింది మీరు అని గుర్తు చేశారు. బస్సు దగ్గరికి ఆటో లోనే వచ్చేదని, మహిళలకు ఉచిత బస్సు వద్దా చెప్పండి? అని ప్రశ్నించారు. బెంజ్ కార్లో తిరిగే మీరు ఇప్పుడు ఆటో ఎక్కారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యూడల్స్ మీరు.. ఇప్పుడు ఆటో ఎక్కారు అంటూ మండిపడ్డారు. ఆటో కార్మికులను రెచ్చగొట్టొద్దు.. ఆత్మహత్యలకు ప్రోత్సహించెట్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ సొమ్ము అంతా వరంగల్ లో ఒకరు.. కరీంనగర్ లో ఒకరు.. ఆర్మూర్ లో ఒకరు అనుభవిస్తున్నారని, ఇప్పుడు మట్లాడుతున్నారు బీఆర్ఎస్ వాళ్ళు మాట్లాడుతున్నా రని తెలిపారు.

# ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకోవద్దు

**అమెరికా జోక్యం చేసుకోకపోతే శాంతియుత పరిష్కారం**

**ఉక్రెయిన్ యుద్ధంపై రష్యా అధ్యక్షుడు పుతిన్**

**డాన్‌బాస్,ఫిబ్రవరి9,(వెలుతురు):**
ఉక్రెయిన్‌పై రష్యా జరిగించిన యుద్ధం ఇంకా ప్రపంచం కళ్ల ముందు మెదిలాడుతూనే ఉంది. కొన్ని నెలల పాటు ఉక్రెయిన్‌పై జరిగించిన మారణహోమానికి శిథిలాలు సజీవ సాక్ష్యాలుగా మిగిలాయి. ఇప్పటికీ అక్కడ ఏం జరుగుతుందోనన్న భయాందోళన ఉక్రెయిన్లను వెంటాడుతూనే ఉంటుంది. అయితే తాజాగా అమెరికాకు చెందిన ఓ మీడియా సంస్థతో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ యుద్ధానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఉక్రెయిన్



విషయంలో అమెరికా జోక్యం చేసుకోకపోతే యుద్ధానికి ఎప్పుడో శాంతియుత పరిష్కారం లభించేదని పుతిన్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో అమెరికాను జోక్యం చేసుకోవద్దని కోరామని తెలిపారు. ఆయుధ సరఫరాను నిలిపివేయాలని సూచించామని చెప్పారు. కానీ అలా జరగలేదని చెప్పుకొచ్చారు. తమ దేశం నాటోలో చేరాలనుకున్నా అది సాధ్యం కాలేదని పుతిన్ వివరించారు. ఉక్రెయిన్‌లో యుద్ధానికి తిరుగుబాటే కారణమని చెప్పుకొచ్చారు. 2008లో నాటో కూటమి ఉక్రెయిన్‌కు ద్వారాలు తెరిచిందన్నారు. డాన్‌బాస్‌లో ఉక్రెయిన్ పాలకులు యుద్ధం మొదలుపెట్టారని ప్రజలపై శతఘ్ని గుండ్లు ప్రయోగించారని గుర్తుచేశారు. ఈ చర్యలతోనే సైనిక చర్య మొదలైందని పుతిన్ పేర్కొన్నారు.

# జ్ఞానవాపి వివాదంలో 'జైల్ భరో'కి పిలుపు

**బరేలీలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు**

**బరేలీ,ఫిబ్రవరి9,(వెలుతురు):**
ఉత్తర్ ప్రదేశ్ బరేలీలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇత్తేహాద్-ఎ-మిల్లత్ కౌన్సిల్ చీఫ్ మౌలానా తౌకీర్ రజాఖాన్ జ్ఞానవాపి వివాదంలో 'జైల్ భరో'కి పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. జ్ఞానవాపి కేసులో కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన మద్దతుదారులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. వీరిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినా, బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లారు. మరోవైపు, ఉత్తరాఖండ్ హల్ద్వానీలో మదర్సా కూల్చివేతపై కూడా తౌకీర్ రజా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "మా ఇంటిపై బుల్డోజర్లు నడిపితే మేం ఊరు కుంటామా..? ఇప్పుడు ఏ బుల్డోజర్ చర్యలను సహించేది లేదు. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లకపోతే మమ్మల్ని మేం రక్షించుకుంటాం..చట్టం మాకు హక్కు కల్పించింది, ఎవరైనా మనపై దాడి చేస్తే అతన్ని అంతమొందించాలి" అంటూ విద్వేష వ్యాఖ్యలు చేశారు. దీంతో పాటు ప్రధాని మోడీ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామిపై కూడా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.జ్ఞానవాపిని వదులుకోవాలని ఇటీవల యూపీ సీఎం యోగి పిలుపునివ్వడాన్ని వ్యతిరేకిస్తూ రజా ఖాన్ నిరసనలకు పిలుపునిచ్చారు. పోలీసులు అడుగడుగున భద్రతను ఏర్పాటు చేశారు. ఎవరైనా నేరస్తులైతే, అతని ఇల్లు, మదర్సా, మసీదును ఎందుకు బుల్డోజర్‌తో ధ్వంసం చేస్తున్నారని తౌకీర్ రజా ప్రశ్నించారు. దేశంలో విద్వేషపూరిత వాతావరణం ఏర్పడిందని, దీనికి వ్యతిరేకంగా బరేలీ నుంచే దేశవ్యాప్త ప్రచారం ప్రారంభిస్తామని అన్నారు. దీనికి ముందు ఓ వీడియో సందేశంలో నమాజ్ తర్వాత శాంతియుత పద్ధతిలో, రాజ్యాంగ పరిమితుల్లో ఆందోళన, నిరసన నిర్వహించాలని తన అనుచరులకు ఆయన పిలుపునిచ్చారు. రజా నిరసనల నేపత్యంలో బరేలీలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇస్లామియా మైదాన్ వద్ద వేల మంది పోలీసులను మోహరించారు. అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ని రంగంలోకి దించారు. హల్ద్వానీ ఘటన నేపథ్యంలో యూపీలో కూడా హై అలర్ట్ కొనసాగుతోంది.

# బీఆర్ఎస్ కార్యకర్తలు మోడీ నాయకత్వాన్ని బలపరచాలి

**కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి9,(వెలుతురు):**
బీఆర్ఎస్ కార్యకర్తలు రాష్ట్రం, దేశ ప్రయోజనాల దృష్ట్యా మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో అసందర్భంగా మారిందన్నారు. మహారాష్ట్రలో, ఇతర రాష్ట్రాల్లో పార్టీ కార్యాలయాలకు తాళం వేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ రేపు అదే పరిస్థితి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారం ఎలా ఉండాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎలాంటి ఎత్తుగడలతో ముందుకెళ్లాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక ఎలా ఉండాలనేదానిపై ఎన్నికల మీటింగ్ లో చర్చ జరిగిందన్నారు. కార్యకర్తల నుంచి ఎంపీ అభ్యర్థులకు సంబంధించి వివరాలు సేకరించామన్నారు. ప్రాబబుల్స్ లిస్ట్ రెడీ అయ్యాదని, త్వరలోనే అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. బీజేపీ పార్టీ ప్రకటించే మొదటి జాబితాలో తెలంగాణ సీట్లు కూడా ఉంటాయి. తెలంగాణలో 17 సీట్లలో



పోటీ చేస్తాం.. మెజార్టీ సీట్లు గెలుస్తామన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి వాతావరణం ఉందన్నారు. ప్రజలనుంచి సానుకూల స్పందన కనబడుతోందన్నారు. మా ప్రతిపక్షాలు నైరాశ్యంగా ఉన్నాయన్నారు. వారికి తమ భవిష్యత్తు అంధకారంలో కనబడుతుందన్నారు. గ్రామస్థాయిలో చేరికల పై దృష్టి పెట్టామన్నారు.ఎంపి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పీఎం మోడీ పార్లమెంట్ ఉభయ సభల్లో కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకం అనే విషయాన్ని వివరించారన్నారు. రిజర్వేషన్లను నెహ్రూ అడ్డుకున్న విషయాన్ని బట్టబయలు చేశారని తెలిపారు. ఎస్టీ, ఎస్సీ, బిసి రిజర్వేషన్లకు నెహ్రూ వ్యతిరేకించారని..కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోయిందని మండిపడ్డారు. మోడీ కులం పై ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ కులంపై రాహుల్ తప్పుడు వాఖ్యలు, అసంబద్ధ వాఖ్యలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మోడీ ముఖ్యమంత్రి అయ్యాక ఓబీసీ లో ఆయన కులం చేరింది అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీతో పాటూ ఓబీసీ సమాజానికి రాహుల్ క్షమాపణ చెప్పాలన్నారు. బీజేపీ కులగణనను ఎక్కడా అడ్డుకోలేదు.. అడ్డు పడలేదన్నారు.

# ఇండో-పసిఫిక్‌లో మాల్దీవులు భాగస్వామి దేశం

**అమెరికా విదేశాంగ శాఖ వెల్లడి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి9,(వెలుతురు):**
ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మాల్దీవులు తమకు కీలక భాగస్వామి అని అమెరికా పేర్కొంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ ఆంగ్ల వార్తా సంస్థ పీటీఐకు వెల్లడించింది. మాల్దీవులతో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అమెరికా కట్టుబడి ఉందని పేర్కొంది. స్వేచ్ఛాయుత, సురక్షితమైన ఇండో-పసిఫిక్‌లో మాల్దీవులు కీలక భాగస్వామి అని తెలిపింది. జనవరి 29-31 తేదీల మధ్య అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి డొనాల్డ్ లూ మాల్దీవుల్లో పర్యటించారు. ఈ పర్యటన వివరాలను కోరగా అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఈ అంశాన్ని వెల్లడించారు. తన పర్యటనలో భాగంగా లూ మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జుతో భేటీ అయ్యారని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొన్నది. రక్షణ సహకారం, ఆర్థిక వృద్ధి, ప్రజాస్వామ్య పాలన వంటి అంశాలు చర్చకు వచ్చాయని తెలిపింది. మాల్దీవుల్లో అమెరికా దౌత్య కార్యాలయం ఏర్పాటుపై చర్చించినట్లు వెల్లడించింది. అది ఇరు దేశాల భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడానికేనని తెలిజేసింది. ఈ ఆలోచన ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నది. ఆ తర్వాత డొనాల్డ్ లూ అక్కడి పౌరసమాజ ప్రతినిధులు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో భేటీ అయ్యారని తెలిపింది. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పాలన, పారదర్శకతపై చర్చలు జరిపినట్లు వెల్లడించింది.భారత్-మాల్దీవుల మధ్య దౌత్య ఘర్షణ చోటు చేసుకున్న సమయంలో అమెరికా నుంచి ఈ స్పందన రావడం గమనార్హం. తాజాగా భారత్ మాల్దీవుల్లోని సైనిక సిబ్బందిని వెనక్కి పిలిపించి. ఆ స్థానంలో సాంకేతిక సిబ్బందిని భర్తీ చేయాలని భారత్ నిర్ణయించింది. మరోవైపు భారత్‌తో వివాదం కారణంగా ముయిజ్జుపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని అక్కడి సుప్రీం కోర్టు నిలిపివేసింది. అధ్యక్ష, ఉపాధ్యక్షుల అభిశంసనకు పార్లమెంటు సభ్యుల్లో రెండింట మూడొంతుల(2/3) మెజారిటీ అవసరమని రాజ్యాంగం నిర్దేశించింది.

# కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించాలి

**బీఎస్పీ అధినేత మాయావతి డిమాండ్**

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి9,(వెలుతురు):**
ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించాలని బీఎస్పీ అధినేత మాయావతి డిమాండ్ చేశారు. ఇటీవల బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించింది. అనంతరం బీజేపీ అగ్రనేత, కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి కూడా ప్రకటించింది. ఇక తాజాగా శుక్రవారం మరో ముగ్గురికి కూడా కేంద్రం భారతరత్న ప్రకటించింది. మాజీ ప్రధానులు పీవీ.నరసింహారావు, చరణ్ సింగ్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ను అత్యున్నత పౌర పురస్కారంతో కేంద్రం గౌరవించింది. ఈ నేపథ్యంలో దళిత నేత అయిన కాన్షీరామ్‌కు కూడా భారతరత్న ప్రకటించాలని మాయావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్'లో ట్వీట్ చేస్తూ కేంద్రాన్ని కోరారు. నిర్లక్ష్యానికి గురైన దళితుల ప్రయోజనాల కోసం కాన్షీరామ్ చేసిన పోరాటం తక్కువేమీ కాదని.. ఆయనను కూడా భారతరత్నతో సత్కరించాలని మాయావతి విజ్ఞప్తి చేశారు. ఎల్‌కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్ సింగ్, ఎంఎస్ స్వామినాథన్‌లకు



భారతరత్న ప్రదానం చేసే సమయంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళిత నేతలను నిర్లక్ష్యం చేసిందని మాయావతి ఆరోపించారు. కేంద్రం ప్రకటించిన భారత రత్నాలను స్వాగతిస్తున్నట్లు ఆమె తెలిపారు. కానీ దళితులను తృణీకరించడం సరైంది కాదని హితవు పలికారు. దళితులపై కూడా కేంద్రం దృష్టి పెట్టాలని ఆమె కోరారు.

# బిజెపి ఖాతాలో భారత రత్నాలు

### పివికి భారతరత్నతో కాంగ్రెస్ అహంపై దెబ్బ

### కాంగ్రెస్‌ను దెబ్బకొట్టిన మోడీ వ్యూహం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి9(వెలుతురు):** రాజకీయాల్లో మోడీ వేస్తున్న అడుగులు కాంగ్రెస్‌ను దెబ్బకొట్టేలా చేస్తున్నాయి. కాంగ్రెస్ రత్నాలను ప్రధాని మోడీ అంటే బిజెపి తనవారిగా చేసుకొంటోంది. దీంతో కాంగ్రెస్ పట్ల ఏహ్యాభావం ఏర్పడే ప్రమాదం వస్తోంది. ఈ విషయంలో ప్రధాని మోడీ ఎత్తుగడలు కాంగ్రెస్‌కు అంతుచిక్కకుండా ఉన్నాయి. వ్యూహాలు.. ప్రతివ్యూహాలకు తోడు.. నాయకుల ఎత్తుగడలు రాజకీయాలను మరింత రసవత్తరంగా మారుస్తాయి. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ఇలాంటి పరిణామాలే ఎదురవుతున్నాయి. తమ వారిగా.. తమ పార్టీ నాయకులుగా.. తమ నేతలుగా ఈ దేశానికి సేవ చేసిన వారికి ప్రత్యర్థి పార్టీ బీజేపీ ప్రాధాన్యం ఇవ్వడం.. వారికి ఎనలేని గుర్తింపు తీసుకురావడం.. కాంగ్రెస్ పార్టీ అచేతన వ్యవహార శైలికి నిదర్శనమని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ వదులుకున్న 'రత్నా'లను వడిసిపట్టుకున్నారని.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టేలా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ పరిణామాలు.. మింగుడు పడేలా లేవు. . కీలకమైన ఎన్నికల సమయంలో ఆ పార్టీని ఎంతగా ఇరుకున పెట్టాలో అంతగానూ ప్రధాని మోదీ ఇరుకున పెట్టేస్తున్నారనే చెప్పాలి. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది నాయకులు ఉన్నారు. నెహ్రూ నుంచి ఇందిరమ్మ దాకా.. తర్వాత రాజీవ్ వరకు ఎంతో మంది ఆ పార్టీకి వీరవిధేయులుగా సేవలందించారు. వారిలో ఎందరు గుర్తింపు పొందారంటే.. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ.. 'ఆ పార్టీకి కేవలం తమ కుటుంబమే కనిపించింది' అన్నట్టుగానే చెప్పాల్సి ఉంటుంది. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి పెను ప్రమాదంగా మారింది. ఈ దేశానికి అనర్ఘ రత్నాలుగా సేవలందించిన అనేక మందిని ఆ పార్టీ దూరం చేసుకోగా.. బీజేపీ తెలివిగా.. ఒడిసి పట్టుకుంది. ఎన్నికల్లో ఓట్లు దూసుకుంటోంది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణలు.. ఒకరు.. ఉక్కుమనిషి.. సర్దార్ వల్లభాయ్ పటేల్ కాగా, రెండో వారు.. తాజాగా భారతరత్న కు ఎంపికైన ధీశాలి.. సంస్కరణల పితామహుడు.. తెలుగువారు.. స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు. ఇదే వ్యూహానికి మోదీ ప్రభుత్వం 2015లో తీసిన తెరవెనుకు నిలువెత్తు శిల్పంగా కనిపించిన మనిషి.. భారత పూర్వ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్. ఈయనను ఓన్ చేసుకోవడంలో మోదీని మించిన నాయకుడు కానీ.. బీజేపీని మించిన పార్టీ కానీ.. కనిపించలేదు. దేశంలో తొలిసారి.. పటేల్ నిలువెత్తు విగ్రహాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అతి పెద్ద కట్టడంగా ఇది పేరు తెచ్చుకుంది. అయితే.. వాస్తవానికి.. ఈయన పనిచేసింది.. తన జీవిత కాలం తపించింది.. పదవులు పొందింది కూడా.. కాంగ్రెస్‌లోనే కావడం విశేషం. బలమైన సామాజిక వర్గంతోపాటు.. దేశం మొత్తాన్నీ పథంలో ముందుకు నడిపించారు. ఐదేళ్లు కూడా.. అనేక సమస్యలు వచ్చినా.. ఆయన వెన్ను చూపకుండా దేశానికి వెన్నుదన్నుగా నిలిచారు. అలాంటి నాయకుడిని కాంగ్రెస్ అప్పట్లోనే వదిలేసుకుంది. పీవీ మరణించినప్పుడు.. ఆయన పార్థివ దేహాన్ని న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి రాకుండా సోనియా అడ్డుకున్నారు. ఆ తర్వాత. ఎప్పుడూ.. పీవీ మాట కాంగ్రెస్ నోట



ప్రభావితం చేయగల నాయకుడిగా పేరొందిన ఉక్కు మనిషి.. పటేల్‌ను కాంగ్రెస్ వదిలేసుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే.. అలాంటినాయకుడిని ఒడిసిపట్టుకోవడంలో ప్రధాని నరేంద్ర మోదీ సక్సెస్ అయ్యారు.

గుజరాత్‌కు చెందిన పటేల్‌కు అగ్రతాంబూలం ఇస్తూ.. తొలి ఐదేళ్ల పాలనలో ఆయన పేరు తలవని రోజు.. ఆయన గురించి చెప్పని రోజు లేదంటే అతిశయోక్తి కాదు. దేశానికి సేవలందించిన అనేక మంది ప్రధానుల్లో పీవీ నరసింహారావు అగ్రగణ్యులు. సంస్కరణలకు పునాదులు వేసి.. ప్రైవేటీకరణను, ప్రపంచీకరణను తెరమీదకి తెచ్చి.. దేశాన్ని సంస్కరణల వినిపించలేదు. అలాంటి పీవీకి ఇప్పుడు భారతరత్న ఇవ్వడం ద్వారా.. పటేల్ మాదిరిగా.. పీవీని కూడా మోదీ సొంతం చేసుకున్నారనడం లో సందేహం లేదు. కాంగ్రెస్ ప్రధానిగా ఈ దేశాన్ని పాలించిన పీవీకి భారతరత్న ఇవ్వడం ద్వారా..కాంగ్రెస్‌ను దెబ్బకొట్టినట్లుగానే భావించారు. అలాగే చరణ్ సింగ్, స్వామినాథన్‌లకు భారతరత్న ఇవ్వడం ద్వారా రైతులను మచ్చిక చేసుకున్నారు. ఈ నిర్ణయాలతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను ఎండగట్టేందుకు.. పనికి వస్తుంది. కాంగ్రెస్ వదిలేసిందనే ప్రచారంలో ఉన్న నాయకులకు మోదీ పెద్దపీట వేశారంటేనే.. రాజకీయంగా మోదీ తెలివైన పనిచేశారనే అనుకోవాలి.

# లోకేశ్ యాత్రతో కేడర్‌లో ఉత్సాహం

### 11నుంచి శంఖారావం యాత్రకు శ్రీకారం

**అమరావతి,ఫిబ్రవరి9(వెలుతురు):** టిడిపి పధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 11వ తేదీ నుంచి 'శంఖారావం' పేరుతో మరో యాత్ర నిర్వహించనున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో యాత్ర సాగనుందని తెలిపారు. లోకేశ్ యాత్రతో టిడిపికి మంచి బలం రానుందన్నారు. కార్యకర్తల్లో జోష్ నింపుతుందని అన్నారు. వైఎస్ జగన్ కుట్రలు, కుతంత్రాల వల్ల చంద్రబాబు జైలుకు వెళ్లడంతో లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనుకున్న విధంగా ముందుకుసాగలేదని, కొన్ని నియోజకవర్గాల్లో కొనసాగించలేక పోయారని చెప్పారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న లోకేష్ శంఖారావం యాత్ర 11 రోజుల పాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగుతుందన్నారు. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమంలో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడతారని చెప్పారు. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్, టిడి జనార్ధన్, నిమ్మల కిట్టప్ప పాల్గొన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం చలో విజయవాడ చేపట్టిన ఆశా వర్కర్లపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం జగన్ నియంతృత్వ పాలనకు పరాకాష్ట అని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు



తెలిపారు. ఐదేళ్లుగా ఆశాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న జగన్ వారి సమస్యలను పరిష్కరించక పోవడం దుర్మార్గం కాదా అని గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నిం చారు. బాధితుల పక్షాన నిలబడాల్సిన పోలీసులు అధికార వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆశాలకు రూ.10 వేలు వేతనం ఇస్తానని ముఖ్యమంత్రిగా మొదటి సంతకం చేసిన జగన్ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు

### సిఐడి ఛార్జీషీటును తిరస్కరించిన ఎసిబి కోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి9(వెలుతురు):** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సీఐడీ వేసిన ఛార్జిషీట్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. సీఐడీ అధికారులు గురువారం ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఈ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేష్, రాజశేఖర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహా మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అయితే శుక్రవారం ఈ కేసుపై జరిగిన విచారణలో సీఐడీ చార్జ్‌షీట్‌ను కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. చార్జిషీట్ వేయాలంటే సెక్షన్ 19 ప్రకారం అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.

# బిజెపి గుప్పిట్లో ఎపి రాజకీయాలు

### ఇరు పార్టీలను కంట్రోల్ చేస్తున్న బిజెపి నేతలు

### చంద్రబాబు, జగన్‌లతో వరుస భేటీల్లో ఇదే మతలబు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి9వెలుతురు:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను తన గుప్పిట్లో పెట్టుకునేలా బిజెపి మాస్టర్ ప్లాన్ వేస్తోంది. ఎపిలో ప్రాంతీయ పార్టీలే కీలకంగా మారిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఇక్కడి రెండు ప్రాంతీయ పార్టీలో బిజెపిని ప్రసన్నం చేసుకునేందుకు తహతహలాడు తున్నాయి.ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో బీజేపీతో కలిసి అధికారిక మిత్రపక్షంగా మారాలని టీడీపీ ప్రయత్నిస్తోంది. వైఎస్ఆర్‌సీపీ కూటమిలో చేరకపోయినా టీడీపీ కంటే నమ్మకమైన మిత్రపక్షంగా ఉంటామని సంకేతాలు పంపుతోంది. ఇలాంటి సమయంలో బీజేపీ హైకమాండ్ చంద్రబాబు, జగన్‌లతో రెండు రోజుల్లో వేర్వేరుగా సమావేశం కావడం సంచలనంగా మారింది. బీజేపీతో పొత్తులపై టీడీపీ ఇప్పటి వరకూ బహిరంగంగా ఒక్క మాట మాట్లాడలేదు. ఎన్డీఏలో చేరే అంశంపైనా స్పందించలేదు. గతంలో ఓ సారి అమిత్ షా, జేపీ నడ్డాతో సమావేశం అయ్యారు. ఆ సమావేశం వివరాలు కూడా బయటకు రాలేదు. ఇప్పుడు ఎన్నికలకు ముందు మరోసారి ఢిల్లీ వెళ్లి వారిద్దరితో సమావేశం అయ్యారు. కానీ అంతర్గతంగా జరుగుతున్న చర్చల వివరాలు బయటకు రాలేదు. కేంద్రంలో వచ్చే సారి కూడా బీజేపీ గెలవడం ఖాయమని అంచనా వేస్తున్న సమయంలో బీజేపీ మద్దతు అవసరమని భావించి ఎన్డీఏ కూటమిలో చేరేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారని చెబుతున్నారు. మరో వైపు బీజేపీతో తెగదెంపులు అనే మాటను వినడానికి పవన్ కల్యాణ్ ఇష్టపడటం లేదు. కానీ ఆయన అధికారికంగా టీడీపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. బీజేపీ కూడా కూటమిలోకి రావాలని గట్టిగా కోరుతున్నారు. ఏపీలో ఓ సారి పొత్తులపై పార్టీ నేతల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశం తర్వాత పొత్తులు కావాలంటే చంద్రబాబుతో చెప్పించాలని పవన్ కు.. బీజేపీ నేత సత్యకుమార్ సలహా ఇచ్చారు. ఆ తర్వాత అంతర్గతంగా జరిగిన పరిణామాలేమిటో తెలియదు కానీ చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. పవన్ కూడా వెళ్లనున్నారు. చంద్రబాబు భేటీ ముగిసిన తర్వాతి రోజే సీఎం జగన్ కు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అపాయింట్ మెంట్ ఖరారైందని ఆయనకు సమాచారం వచ్చింది. దీంతో గురువారం సాయంత్రం ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ప్రధానితో భేటీ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. అక్కడే అసలు రాజకీయం ఉందన్న అభిప్రాయం ఏపీ రాజకీయాల్లో వినిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని.. చంద్రబాబుతో భేటీ విషయం ..ఉన్న పళంగా జగన్ కు అపాయింట్ మెంట్లు ఖరారు చేయడం ద్వారా బిజెపి గట్టిగా పట్టు బిగిస్తోంది. ఏపీలో ఇరవై ఐదు లోక్ సభ సీట్లు ఉన్నాయి. ఏ పార్టీ గెలిచినా ఆ సీట్లన్నీ బీజేపీకే మద్దతుగా ఉంటాయి. సీఎం జగన్మోహన్ రెడ్డి గత ఐదేళు ్లగా నేరుగా చెప్పకపోయినా అదే విధంగా మద్దతు ఇచ్చారు. బేషరతతు మద్దతు ఇచ్చి బీజేపీ హైకమాండ్ పెద్దల అబిమానాన్ని చూరగొన్నారు. ఈ విషయంలో జగన్ పై వ్యతిరేకత పెంచుకోవాల్సిన అవసరం బీజేపీ హైకమాండ్ కు లేదు. ఇప్పటికిప్పుడు టీడీపీతో జత కట్టడం ద్వారా వైసీపీకి వ్యతిరేక మవ్వాల్సిన అవసరం ఏముందన్న ఆలోచన కూడా బీజేపీ హైకమాండ్‌కు ఉండొచ్చని చెబుతున్నారు. ఏపీలో బలపడటం బీజేపీ టార్గెట్. దాని కోసం ఎలాంటి చిన్న అవకాశాన్ని వదిలే అవకాశం లేదు. పొత్తుల్లో భాగంగా అత్యధిక ఎంపీ సీట్లు, ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తే టీడీపీని ఎన్డీఏలోకి ఆహ్వానించే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆ పార్టీ ముఖ్య నేతలందరికీ ఎంపీ టిక్కెట్లు లభిస్తే.. మొగ్గు ఉంటుందని అంటున్నారు. మొత్తంగా ఏపీలో బీజేపీ హైకమాండ్ ఎవరూ ఊహించని పొలిటికల్ గేమ్ ఆడుతోందన్న అభిప్రాయం మాత్రం వినిపిస్తోంది.

# లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతల ఆసక్తి

### ఖమ్మంపై కన్నేసిన రేణుకాచౌదరి

### స్థానిక కార్యక్రమాల్లో బిజీగా నేతలు

**ఖమ్మం,ఫిబ్రవరి9(వెలుతురు):** లోక్‌సభ ఎన్నికలకు మరో రెండు నెలల సమయం ఉంది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు రానున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో సీట్లు ఆశిస్తున్న నేతలు మెల్లగా తమ స్థానాలను పదిలపర్చుకునే ఎత్తుల్లో ఉన్నారు. ప్రధానంగా ఖమ్మం సీటు కోసం పలువురు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరి మరోమారు పోటీకి ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మంలో పాగా వేయాలని బిఆర్ఎస్ కూడా ఉత్సాహంగా ఉంది. ఇక్కడ పోటీకి కమలం పార్టీ కూడా రంగం సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుముఖ పోటీకి అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎంపి నామా నాగేశ్వర రావు, బిజెపి నుంచి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది ఈ క్రమంలో గతంలో ఎప్పుడు లేనంతగా ఖమ్మంలో రాజకీయ వేడి పుడుతోంది. అలాగే కమ్యూనిస్టులు కూడా మళ్లీ రంగంలోకి రావడంతో పొత్తులో భగంగా వారు కూడా సీటును డిమాండ్ చేసే పరిస్థితి ఉంది. అసెంబ్లీ ఫలితాలను విశ్లేషించుకుంటే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లోక్‌సభ స్థానాలు దక్కుతాయన్న ఆశలు పెరిగాయి. అయితే ఓడిన ప్రముఖులే పోటీలో ముందుంటున్నారు. దీంతో ఇంతకాలం పోటీ చేయాలని భావిస్తున్న తదుపరి లీడర్లు



ఇప్పుడు వీరి నిర్ణయంపై మండిపడుతున్నారు. గత ఫలితాలతో కాంగ్రెస్ బలంఆ ఉందని తేలింది. బిఆర్ఎస్ నుంచి పోటీ నామమాత్రం కావడంతో కాంగ్రెస్‌లో గెలుస్తామన్న ధీమాతో పావులు కదుపుతున్నారు. ఇకపోతే ఖమ్మం లోక్‌సభ స్థానానికి బాగా పోటీ ఉంది. ఇక్కడ రేణుకాచౌదరి మళ్లీ బరిలోకి దిగాలని చూస్తున్నారు. అధిష్టానం వద్ద ఆమెకున్న పలుకుబడి, సామాజికవర్గ సమీకరణాల నేపథ్యంలో ఆమె పోటీకి సై అంటున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఈసారి గట్టి పోటీ ఉంది. కాంగ్రెస్ అత్యధిక స్థానాలు దక్కించుకున్న పూర్వపు ఖమ్మం జిల్లా టికెట్‌పై కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, మరికొందరు నేతలు దృష్టి సారించారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి కూడా ఖమ్మంపై పట్టుదలగా ఉన్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సర్వేల ద్వారా బలమైన అభ్యర్థులను గుర్తించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కూడా ఆచితూచి వ్యవహరించబోతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతలు కొందరు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే రేణుకా చౌదరి ఇటీవల కొంత క్రియాశీలకంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

బలమైన అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాలని కాంగ్రెస్ కూడా పట్టుదలతో ఉంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే లక్ష్యంతో పార్టీ కూడా మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మొత్తంగా భట్టి విక్రమార్క సతీమణి కూడా బరిలోకి వచ్చారు.

# ప్రధాని మోడీతో సిఎం జగన్ భేటీ

### ఎన్నికల ముందు గంటన్నరపాటు సుదీర్ఘ చర్చ

### పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం

### పోలవరం, నిధులు తదితర అంశాలపై చర్చించినట్లు సిఎంవో వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి9(వెలుతురు):** పోలవరం సహా నిధుల విడుదలకు సంబంధించి ఎపి సిఎం జగన్ ప్రధానిని కోరారు. ప్రధాని మోడీతో గంటన్నరపాటు భేటీ అయిన సిఎం సమస్యలతో పాటు తాజా రాజకీయాలపైనా చర్చించినట్లు సమాచారం. అనంతరం ఆయన ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిశారు. ఈ క్రమంలోనే పోలవరం నిధులు విడుదల చేయాలని సీఎం జగన్ ప్రధాని మోడీని కోరారు. పోలవరం ప్రాజెక్ట్‌లో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలివిడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈరెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదరుచూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండింగ్‌లో ఉందని వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలని కోరినట్లుగా సీఎంవో తెలిపింది. పార్లమెంట్‌లో ప్రధాని మోదీతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.



ప్రధానమంత్రితో జరిగిన సమవేశాలు రాష్ట్రానికి చెందిన కీలక అంశాలపై చర్చ జరిగినట్లుగా సీఎంవో వర్గాలు తెలిపాయి. 2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని సీఎం కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని కోరిన సీఎం. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో



తరగతులు కూడా ప్రారంభం అయ్యాయని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం... కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదిం చిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లేన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న విశాఖపట్నం–కర్నూలు హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలని, దీనిపై తగిన పరిశీలనలు పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలన్నారు. కడప– పులివెందుల– ముదిగుబ్బ– సత్యసాయి ప్రశాంతి నిలయం– హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. అలాగే విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. ప్రధానితో భేటీ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనే సీఎం జగన్ పార్లమెంట్ లో సమావేశం అయ్యారు. ఏపీకి రావాల్సిన నిధులపై చర్చించారు. పార్లమెంట్ లోకి వెళ్లేటప్పుడు.. వచ్చేటప్పుడు మీడియా ప్రతినిధులు మాట్లాడమని కోరినా సీఎం జగన్ స్పందించలేదు. పార్లమెంట్ నుంచి బయటకు వచ్చేటప్పుడు అప్పటికే పీవీకి భారతరత్న ప్రకటించారు. దీనిపై స్పందించాలని కోరినా సీఎం పట్టించుకోలేదు. విజయసాయిరెడ్డి స్పందిస్తారని చెప్పి వెళ్లిపోయారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఇవాళ తన పార్టీ ఎంపీలతో కలిసి పార్లమెంట్‌కు వెళ్లారు ముఖ్యమంత్రి జగన్. ముందుగా పార్లమెంట్ భవనంలో ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. ఎన్నికల ముందు వీరిద్దరి భేటీ కీలకంగా మారింది. పెండింగ్ బిల్లులు, విభజన హామీలతోపాటు.. తాజా రాజకీయ అంశాలపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ ఏపీ అంశాల్ని ప్రస్తావిస్తూనే వచ్చారు సీఎం జగన్. ప్రధానికి కొన్ని వినతిపత్రాలు కూడా ఇస్తూ వచ్చారు. ఐతే.. ఈసారి మీటింగ్ చాలా సుదీర్ఘంగా జరగడం బట్టి చూస్తే.. రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఉదయం 11 గంటల 10 నిమిషాలకు సీఎం జగన్ ప్రధాని ఛాంబర్‌కి వెళ్లారు. ఆ సమయంలో ఏపీ బీజేపీ ఇన్‌ఛార్జ్ మురళీధరన్ కూడా అక్కడే ఉన్నారు. జగన్ వెళ్లిన కాసేపటికి మురళీధరన్ బయటకు వచ్చేశారు. హోంమంత్రి అమిత్‌షా కూడా ఆ సమయంలో ప్రధాని ఛాంబర్‌లోనే ఉన్నారు. ప్రధాని మోదీ తర్వాత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో జగన్ భేటీ అయ్యారు.

## చంద్రబాబు ఢిల్లీ పర్యటన అట్టర్ ప్లాప్

### మంత్రి కొట్టు సత్యనారాయణ

**అమరావతి,ఫిబ్రవరి9,(వెలుతురు):**
చంద్రబాబు ఢిల్లీ పర్యటన అట్టర్ ప్లాప్ అని విమర్శించారు మంత్రి కొట్టు సత్యనారాయణ.. తన




అవసరం బీజేపీకి ఉన్నట్టు చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నారు..బీజేపీ పెద్దలు బతిమాలి బాబాను పిలిచినట్టు చెప్పుకొచ్చారు.. కానీ, బీజేపీని శాసించే పరిస్థితిలో చంద్రబాబు లేరని వ్యాఖ్యానించారు. ఇక, ఢిల్లీ వెళ్లి వచ్చాక చంద్రబాబు మొహం వాడిపోయిందన్నారు.. పవన్ కల్యాణ్ దిగజారిపోయారు అంటే కోపం తెచ్చుకునే జనసైకులు ఇప్పుడు ఏమంటారో వారి విజ్ఞతకే వదిలేయాలన్నారు. చంద్రబాబు మోసం చేస్తాడు అని జనసేన పార్టీలో అంతర్మథనం మొదలయ్యిందన్నారు.. అధికార పంపిణీ, 50కి పైగా సీట్లు జనసేనకు ఇస్తేనే ఓట్లు ట్రాన్స్ఫర్ అవుతాయని మాజీ మంత్రి హరిరామ జోగయ్య సైతం చెబుతున్నారని గుర్తు చేశారు. ఇక, పవన్ కల్యాణ్ నమ్ముకుంటే మనకి మిగిలేది ఎంటి అని కాపులు ఆలోచిస్తున్నారన్నారు. కానీ, ఫైనాన్సియల్ బెనిఫిట్స్ కోసమే పవన్ చూస్తున్నారని ఆరోపించారు. మరోవైపు వైఎస్ జగన్ని ఓడించడం ఎవరివల్లకాదు అని బీజేపీ సైతం భావిస్తుందన్నారు మంత్రి కొట్టు సత్యనారాయణ.

## ఆడుతాం యువత భవిష్యత్‌కు నిదర్శనం

### రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి రోజా

**అమరావతి,ఫిబ్రవరి9వెలుతురు:**
రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి రోజా శుక్రవారం విశాఖ రైల్వే గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్రరాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మీకోసం, మీలో క్రీడా స్పూర్తి పెంచడం కోసం మన అందరి జగన్ అన్నా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను ప్రారంభించారన్నారు మంత్రి రోజా. ఆడుతాం ఆంధ్ర మీ భవిష్యత్ కు నిదర్శనమని ఆమె వ్యాఖ్యానించారు. మండల స్థాయి, జిల్లా స్థాయి దాటి రాష్ట్ర స్థాయికి వచ్చారంటే మీ అందరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు రోజా. సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వచ్చిన ప్లేయర్స్ అందరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఎవరు కూడా తగ్గేది లే అన్నట్టుగా ప్రతిభని కనబరిచారన్నారు. మహిళలు అందరూ కూడా పురుషలకు తీసుపోకుండా క్రీడల్లో



రానిస్తున్నారన్నారు.రాష్ట్రానికి వన్నె తెచ్చిన క్రీడాకారులు పీవీ సింధు, శ్రీకాంత్ వంటి ప్లేయర్స్ ఈ స్థాయి నుండి వచ్చిన వాళ్లే అని ఆమె వ్యాఖ్యానించారు. మీరు కూడా భవిష్యత్ లో జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారని, పచ్చ ఛానెల్స్, పసుపు పార్టీ లు చేస్తున్న విమర్శలు తిప్పికొట్టాలన్నారు మంత్రి రోజా. ఆడుదాం ఆంధ్రా ప్రారంభం నుండి కొన్ని పచ్చ ఛానెల్స్ నెగిటివ్ గా ప్రచారం చేస్తున్నారని, క్రీడా కిట్స్ మీద సీఎం జగన్ ఫొటోస్ కాకపోతే చంద్రబాబు ఫొటోస్ వేయాలా? మీ ప్రభుత్వం లో ప్రభుత్వ పథకాలపై చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఫొటోస్ వేసారా? అని ఆయన ప్రశ్నించారు. స్పోర్ట్స్ లో రాణించిన వారికి 4 గురుకి గ్రూప్ 1 ఉద్యోగాలు ఇచ్చామని, క్రీడల్లో రానిస్తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ కోటా లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు మంత్రి రోజా.

## అఖిల పక్షం నేతలు ఎవరూ మాట్లాడటం లేదు

### మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

**అమరావతి,ఫిబ్రవరి9వెలుతురు:** కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ ను కొనసాగించేందుకు అన్ని విధాలా కృషి జరుగుతోందన్నారు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. ఇవాళ ఆయన నెల్లూరు జిల్లాలో మాట్లాడుతూ.. ఈ విషయంపై రాష్ట్ర.. కేంద్ర ప్రభుత్వా లతో చర్చిస్తున్నామన్నారు. అఖిల పక్షం నేతలు ఎవరూ మాట్లాడటం లేదన్నారు. కానీ టీడీపీ నేత సోమిరెడ్డి మాత్రం నన్ను టార్గెట్ చేసి మాట్లాడుతున్నారన్నారు. ఆయన నాపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారన్నారు. గతంలో సెంబ్ కార్ప్ విషయంలో కూడా ఇదే తరహాలో ఉద్యమం చేసి, అఖిల పక్షాన్ని మోసం చేశారన్నారు. కంటైనర్ టెర్మినల్ కొనసాగుతుందని, ఇటీవల కాలంలో కంటైనర్ వ్యాపారం తగ్గిందన్నారు కాకాణి గోవర్ధన్. టెర్మినల్ లో కార్యకలాపాలు కొనసాగించేలా చూడాలని కేంద్ర మంత్రి కి కూడా లేఖ రాశామని, రాజకీయ ప్రయోజనాల కోసమే సోమిరెడ్డి నాపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.సర్వేపల్లి నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపింది నేనే అని అప్పట్లో ప్రచారం చేసుకున్నారని, కృష్ణపట్నం పోర్టు లో కంటైనర్ టెర్మినల్ కొనసాగుతుందన్నారు మంత్రి కాకాణి. త్వరలోనే వెజల్ కూడా వస్తుందని, ఇది కూడా నా పోరాటం వల్లే వచ్చిందని సోమిరెడ్డి ప్రచారం చేసుకుంటారన్నారు. చంద్రబాబు తనపై ఉన్న కేసుల్లో ఓ ఒక్కదానికైనా సీబీఐ విచారణకు సిద్ధపడాలని మంత్రి కాకాణి పేర్కొన్నారు. 24 గంటల్లో దీనికి స్పందించాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు. తన పైన వచ్చిన ఆరోపణల పై సీబీఐ విచారణకు అభ్యంతరం లేదని చెప్పిన అంశాన్ని కాకాణి గుర్తు చేసారు. ఇప్పుడు సీబీఐ క్లీన్ చిట్ ఇస్తే సీబీఐ సరిగ్గా విచారించలేదని చెబుతున్నారని మండిపడ్డారు.

## ఈ పాలనలో బడ్జెట్ కేటాయింపులకు విలువలేదు..!

### ఆర్థిక శాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

**అమరావతి,ఫిబ్రవరి9 వెలుతురు:**
జగన్ రెడ్డి పాలనలో బడ్జెట్ కేటాయింపులకు విలువ లేదు అని విమర్శించారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఆర్థిక శాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు.. ఆరు విధ్వంసకర ఆర్థిక విధానాలతో రాష్ట్రాన్ని సీఎం జగన్ సర్వనాశనం చేశారని ఆయన. బ్యాడ్ డెట్, హై కరెప్షన్, హై ఇన్‌ప్లేషన్, హై అన్ ఎంప్లాయ్‌మెంట్, హై డెఫిసిట్స్, సిస్టమ్స్ కొలాప్స్ అనే విధానాలే రాష్ట్రానికి పట్టిన దరిద్రం అన్నారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితిపై అసెంబ్లీ సాక్షిగా చేదు నిజాలను దాచిపెట్టి రాష్ట్ర ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయాలని వైసీపీ ప్రభుత్వం చూస్తోంది. జగన్ రెడ్డి పాలనలో బడ్జెట్ కేటాయింపులకు విలువ లేదు.



2022-23 ఏడాది రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం ఆర్బీఐ నుంచి తెచ్చిన తాత్కాలిక అప్పులతోనే నడిపిందని ఆరోపించారు.ఏడాదిలో 365 రోజుల్లో 24 రోజులు తప్ప మొత్తం ఏడాది చేబదుళ్లతోనే గడిచిందని విమర్శించారు యనమల.. ఓడీ 152 రోజులు తీసుకున్నారు. అసెంబ్లీకి చెప్పకుండా తెచ్చిన రూ.5 లక్షల కోట్ల రుణాలు, ఆర్బీఐ నుంచి తీసుకున్న తాత్కాలిక అప్పులు రూ.1,18,039 కోట్లు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2021-22 లో 11,22,837 కోట్లు ఉండగా 2022-23 లో 13,17,728 కోట్లకు పెరిగిందని తప్పుడు లెక్కలు చెబుతున్నారని దుయ్యబట్టారు.. ఖర్చు చేయకుండా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (ఎస్.జీఎస్టీ) ఎలా పెరుగుతుంది? అని నిలదీశారు. జగన్ రెడ్డి పాలనలో పేదలు మరింత పేదలయ్యారన్న ఆయన.. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో మన రాష్ట్రం స్థానం ఎక్కడో చెప్పకుండా పేదరికం తగ్గిందని చెప్పడం అవివేకం అవుతుందన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో మన రాష్ట్రంది 13 వ స్థానం. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో మనది 20 వ స్థానం.. మన కంటే వనరులు తక్కువైన పొరుగు రాష్ట్రం తెలంగాణ.. ఏపీ కంటే మెరుగ్గా 21 స్థానంలో నిలిచిందని తెలిపారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు.

## బీజేపీతో చంద్రబాబు అర్ధరాత్రి చర్చల కారణమేంటి..?

### రాష్ట్రానికి బీజేపీ ఏ న్యాయం చేసిందో చంద్రబాబు చెప్పాలి
### ఒక్కరిగా జగన్ పై గెలవలేక పవన్, బీజేపీని తెచ్చుకుంటున్నారు
### బీజేపీ, టీడీపీ చేసిన పాపాలకు ప్రజలకు క్షమాపణ చెబుతారా?
### బీజేపీతో చంద్రబాబు చర్చలపై పేర్ని నాని ఫైర్

**అమరావతి,ఫిబ్రవరి9,(వెలుతురు):**
బీజేపీతో చంద్రబాబు చర్చలపై పేర్ని నాని ఫైర్ అయ్యారు. ఆయన కృష్ణా జిల్లాలో మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీతో చంద్రబాబు అర్ధరాత్రి చర్చల కారణమేంటి ? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వంతో చర్చలు జరిపితే మంచిదేనని, 2014లో బీజేపీ రాష్ట్రానికి అవసరం అన్నారు చంద్రబాబు అని ఆయన అన్నారు. 2019 వరకు కలిసి ఉండి చివర్లో మోసం చేసిందని బీజేపీని తిట్టారని, మోడీకి భార్యాపిల్లలు



కుటుంబం లేని వ్యక్తి నాతో పోటీనా అని చంద్రబాబు విమర్శించారని ఆయన వ్యాఖ్యానించారు. మళ్ళీ కలిసి పోటీ చేయటంపై చర్చలు ఎందుకు ప్రజలకు సమాధానం చెప్పాలని పేర్ని నాని అన్నారు. రాష్ట్రానికి బీజేపీ ఏ న్యాయం చేసిందో చంద్రబాబు చెప్పాలని, ఒక్కరిగా జగన్ పై గెలవలేక పవన్, బీజేపీని తెచ్చుకుంటున్నారన్నారు. బీజేపీ, టీడీపీ చేసిన పాపాలకు ప్రజలకు క్షమాపణ చెబుతారా అని పేర్ని నాని మండిపడ్డారు. మాకు సిగ్గు లేదు రాజకీయాలు కావాలి అని ఓట్ల కోసం ప్రజల దగ్గరకు వస్తారా అని ఆయన అన్నారు. .బీజేపీ కొత్తగా ఏపీకి రాష్ట్రానికి ఏం న్యాయం చేసింది. ప్రత్యేక హోదా ఇచ్చిందా? రైల్వే జోన్ ఇచ్చిందా? పోర్టు నిర్మాణం పూర్తిచేసిందా? కడప స్టీల్ ప్లాంట్ కట్టిందా? పోలవరం పూర్తి చేయించి ఇచ్చిందా? నిర్వాసితులకు ఈరోజుకీ నయాపైసా ఇవ్వలేదు. ఏపీలో ఒక్కపోర్టు నిర్మాణంలోనైనా సాయం చేశారా? దోసెడు పట్టి.. చెంబుడు నీరు ఇచ్చారని చంద్రబాబే చెప్పాడు. అధికారం కోసం చంద్రబాబు ఏ గడ్డైనా కరుస్తాడు. ఒంటరిగా జగన్‌ను గెలవలేక పవన్, బీజేపీని తెచ్చుకోవాలని చూస్తున్నాడు. బీజేపీ, చంద్రబాబు చేసిన పాపాలకు క్షమాపణ చెబుతారా? సిగ్గు.. ఎగ్గులేకుండా జనం మధ్యకు వస్తారా? సమాధానం చెప్పాలి' అని ఎమ్మెల్యే పేర్ని నాని మండిపడ్డారు.



## ఉత్తరాఖండ్ చెలరేగిన హింస

### హల్ద్వానీలో మదర్సా కూల్చివేతతో ఉద్రిక్తత
### 5గురు మృతి, 250 మందికి పైగా గాయాలు

**హల్ద్వానీ,ఫిబ్రవరి9,(వెలుతురు):**
ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో మదర్సా కూల్చివేతతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ దారుణ ఘటనలో ఐదుగురు చనిపోగా.. మరో 250 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మదర్సాను కూల్చివేసేందుకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు, పోలీసులు యత్నించినప్పుడు.. మూక దాడి జరిగింది. దీంతో అక్కడ భారీగా హింస చెలరేగింది. ఈ ఘర్షణలో 50 మందికి పైగా పోలీసులు, మున్సిపల్ అధికారులు సహా సిబ్బంది గాయపడ్డారు. జర్నలిస్టులకు కూడా గాయాలయ్యాయని సమాచారం. రాళ్లు విసిరిన వారిపైకి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీస్ స్టేషన్ బయట ఉన్న వాహనాలకు నిప్పంటించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి వెంటనే స్పందించారు.

కోర్టు ఆదేశాలతోనే కూల్చివేతకు అధికారులు వెళ్లారని స్పష్టంచేశారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ మాత్రమే పోలీసులతో ఘర్షణపడ్డారని.. హింసకు అదే కారణమని ఆయన అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు, కేంద్ర బలగాలను మోహరిస్తున్నారని.. శాంతిభద్రతలు కాపాడాలని ప్రజలను కోరారు. మదర్సా, నమాజ్ సైట్‌లను ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించారని మునిసిపల్ కమిషనర్ పంకజ్ ఉపాధ్యాయ్ పేర్కొన్నారు. గతంలో మదర్సా సమీపంలో ఉన్న మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఉన్నత అధికారులతో సీఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష నిర్వహించారు. హింసను నియంత్రించేందుకు జిల్లా మేజిస్ట్రేట్ కర్ఫ్యూ ఆదేశాలు జారీ చేశారు. కర్ఫ్యూ విధించడంతో నగరంలోని దుకాణాలు, పాఠశాలలు మూసివేశారు. మదర్సా పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోయాయి. మరోవైపు గాయపడినవారికి సోబన్ సింగ్ జీనా హాస్పిటల్‌లో వైద్యం అందిస్తున్నారు. చాలా మందికి తల, ముఖానికే గాయాలైనట్లు డాక్టర్లు తెలిపారు. మదర్సా కూల్చివేతను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉత్తరాఖండ్ హైకోర్టు విచారణ జరిపింది. కానీ, కోర్టు స్టే విధించడానికి నిరాకరించడంతో కూల్చివేత కొనసాగింది. ఈ కేసుపై ఫిబ్రవరి 14న మరోసారి హైకోర్టులో విచారణ జరగనుందని తెలిపారు.

## షర్మిల ఇప్పుడు ఏ పార్టీలో ఉందో ఒకసారి గమనించాలి

### షర్మిలపై మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు

**అమరావతి,ఫిబ్రవరి9,(వెలుతురు):**
షర్మిల పై మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మంత్రి రోజా విశాఖలో మాట్లాడుతూ.. షర్మిల ఇప్పుడు ఏ పార్టీలో ఉందో ఒక సారి గమనించాలని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని జైలు పాలు చేసిన పార్టీతో చేతులు కల్పి అన్యాయం చేశారన్నారు. షర్మిల గారికి సలహా ఇస్తున్నానని, ఇప్పుడు తెలంగాణాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి నుండి మనకి రావాల్సిన 6 వేల కోట్లు అని, ఉమ్మడి ఆంధ్ర హయాంలో ఏపీకి రావాల్సిన లక్ష 80 కోట్ల ఆస్తులు రాబాట్టాలన్నారు. టూర్ లు పెట్టి ప్రచారం చేస్తున్నారని, తెలంగాణలో పోరాటం చేస్తా అని చెప్పి కాంగ్రెస్ లో విలీనం ఎందుకు చేసిందో షర్మిల చెప్పాలన్నారు మంత్రి రోజా.ఏపీలో ఏ లబ్ది పొందడానికి కాంగ్రెస్ తరుపున ప్రచారం చేస్తున్నారో షర్మిల చెప్పాలని, రాజశేఖర్ రెడ్డి గారు బతికి ఉంటే కాంగ్రెస్ మీద ఉమ్మేసి వాళ్ళు అని చెప్పి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్ లో మళ్ళీ జాయిన్ అయ్యారో చెప్పాలని మంత్రి రోజా వ్యాఖ్యానించారు. గట్స్ ఉన్న నాయకుడు జగన్. చంద్రబాబు, లోకేశ్, టీడీపీని జాకీలు పెట్టి లేపినా జాకీలు విరిగిపోతున్నాయి. వయసులో చిన్నవాడైన అమిత్ షా కాళ్లను చంద్రబాబు పట్టుకోవడం సిగ్గుచేటు. బాబు మా చిత్తూరు జిల్లాలో పుట్టడం సిగ్గుచేటు. అని మంత్రి దుయ్యబట్టారు. అధికారంలోకి రావాలన్న కాంక్షతో కాంగ్రెస్‌తో ఒకసారి, బీజేపీతో ఒకసారి పొత్తుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పొలిటికల్‌గా రోజురోజుకు దిగజారిపోతున్నారని అన్నారు.

## ప్రతిపక్షాలను కేంద్రం భయపెడుతోంది

### మోడీ పదేళ్ళలో 156లక్షల కోట్లు అప్పులు పెంచాడు
### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అమరావతి,ఫిబ్రవరి9,(వెలుతురు):**
మోడీ పదేళ్ళలో అప్పులను 156 లక్షల కోట్లు అప్పులు పెంచాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు అని అసలు ఉద్యోగాలే ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్షాలను కేంద్రంలోని బీజేపీ భయపెడుతోందని ఆయన ఆరోపించారు. స్థానిక పార్టీలు కేంద్రంలో బీజేపీతో సిగ్గు లేకుండా రాత్రి పూట కలుస్తున్నారని, ఏపీ నుంచీ పగలు ఒకరు రాత్రి ఒకరు ఢిల్లీ వెళ్ళి కలుస్తున్నారన్నారు రామకృష్ణ. ఎన్టీఆర్ కూడా ఏరోజూ కేంద్రానికి లొంగిపోలేదని, ప్రజలకు అన్యాయం చేస్తున్న వారికి వత్తాసు ఎలా పలుకుతారో తెలపాలన్నారు సీపీఐ రామకృష్ణ. ఈనెల 20న బిజెపి యేతర పార్టీలు, ప్రజాసంఘాల తో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, రైతులు, ప్రజాసంఘాల నిరసనలకు మా ఉభయ పార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు రామకృష్ణ. అనంతరం సీపీఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. టీడీపీ స్వయంగా మరణ శాసనం రాసుకుందన్నారు. ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీతో ఎలా చేరారో టీడీపీ చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఏ మత వివాదం జరిగినా టీడీపీ సమాధానం చెప్పాలని, రాష్ట్రాన్ని వల్లకాడుగా మార్చాలని అనుకుంటున్నారా అని ఆయన మండిపడ్డారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా బీజేపతో టీడీపీ చీకటి ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఏ రాష్ట్రలోనూ బిజెపితో కలిసిన స్థానిక పార్టి సజీవంగా లేదని, సీఎం కి అమిత్ షా సమన్లు ఇస్తే పరుగెత్తుకెళ్ళాడననారు. టీడీపీకి వైసీపీకి ఇక తేడా ఏముందన్నారు .



## బీఆర్ఎస్, బీజేపీ స్నేహం అందరికీ తెలుసు

### కెటిఆర్‌ను సిఎం చేయడానికి కెసిఆర్ యత్నాలు
### ఎమ్మెల్యేలు నిజాలు తెలుసుకుంటే మంచిది
### సభలో సిఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి9వెలుతురు:**
బీఆర్ఎస్, బీజేపీ స్నేహంతో ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ సొంత పార్టీ నేతలకు కూడా ముఖ్యమైన విషయాలు చెప్పరని.. బీఆర్ఎస్ నేతలకు అనుమానం ఉంటే తన దగ్గరకు వచ్చి కలిస్తే అన్ని వివరిస్తానని మాట్లాడారు. కేసీఆర్ సీఎంగా ఉండగా కొంత మంది మంత్రులు అవిశ్వాసం ప్రకటించి.. కేటీఆర్‌ను సీఎం చేయాలని చూశారని విమర్శించారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక కేసీఆర్ మోదీ దగ్గరకు వెళ్లి కేటీఆర్‌ను సీఎం చేస్తానని చెప్పారని అన్నారు. అందుకు అనుమతి కూడా కోరారని చెప్పారు. ఈ విషయాన్ని మోదీనే స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మోదీ తీసుకువచ్చిన చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిన విషయాన్ని కూడా రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.




కేటీఆర్‌ను సీఎం చేసేందుకే కేసీఆర్.. ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు వెళ్లారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ స్నేహంపై అసెంబ్లీలో శుక్రవారం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సొంత పార్టీ నేతలకు కూడా ముఖ్యమైన విషయాలు చెప్పరన్నారు. బీఆర్ఎస్ నేతలకు అనుమానం ఉంటే.. తన దగ్గరకు వచ్చి కలిస్తే అన్ని వివరిస్తానని తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉండగా కొంత మంది మంత్రులు అవిశ్వాసం ప్రకటించి.. కేటీఆర్‌ను సీఎం చేయాలని చూశారన్నారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక కేసీఆర్ మోదీ దగ్గరకు వెళ్లి కేటీఆర్‌ను సీఎం చేస్తానని, అందుకు అనుమతి ఇవ్వాలని ప్రధానిని కోరారని తెలిపారు. ఈ విషయాన్ని మోదీనే స్వయంగా వెల్లడించారని గుర్తు చేశారు. మోదీ తీసుకువచ్చిన చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ శాసనమండలి లో తీవ్ర గందరగోళం నెలకొంది. శాసనమండలి సభ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని.. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. సభా మర్యాద లను కాపాడాల్సిన ముఖ్యమంత్రి.. సభ్యుల గురించి అగౌరవంగా మాట్లాడటం సరికాదన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు పోడియంలోకి దూసుకెళ్లి ఆందోళన చేశారు. దీంతో సభను శాసనమండలి చైర్మన్ పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com